పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 42 | బుధవారం 13-5-2026 | పేజీలు 12 | వెల 5/-

# ధాన్యం కొనుగోలు ఆగొద్దు

### నిర్లక్ష్యం చేస్తే కలెక్టర్లనూ వదిలేది లేదు
### ప్రతి ఒక్క అధికారి జవాబుదారీతనంతో పని చేయాలి
### లారీలు సమకూర్చని కాంట్రాక్టర్లపై క్రిమినల్ చర్యలు
### సెంటర్‌లో ధాన్యం లోడెత్తగానే రైతులకు రశీదు ఇవ్వాలి
### కొనుగోలు కేంద్రాల్లో రైతుకు ఎలాంటి ఇబ్బందిరావొద్దు
### కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ హెచ్చరిక



**హైదరాబాద్, మే 12 మీడియా టుడే**
ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా, పర్యవేక్షణ చేయకపోయినా జిల్లా కలెక్టర్లపై చర్యలు తీసుకోవటానికి వెనకాడబోనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ప్రతి ఒక్క అధికారి జవాబుదారీతనంతో పని చేయాలని ఆదేశించారు. సమస్య తీవ్రతను గుర్తించి జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు సరైన చర్యలు తీసుకోవాలన్నారు. మంగళవారం ఆయన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీతక్క, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో సమస్యలపై కలెక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి కొనుగోళ్ల తీరును పరిశీలించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశించారు. గోనె సంచులు, హమాలీల కొరత లేకుండా చూడాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోదాములకు తరలించాలని చెప్పారు. ఒప్పందం మేరకు లారీలను అందుబాటులో ఉంచని కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులకు వెనకాడొద్దని అన్నారు. గోదాముల సమస్య ఉన్నట్లు తెలుస్తోందని, అవసరాన్నిబట్టి తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు. రైతుబజార్లు, ఫంక్షన్ హాళ్లు అద్దెకు తీసుకొని ధాన్యాన్ని తరలించాలని ఆదేశించారు. మొక్కజొన్న పంట ఎక్కువగా వచ్చే జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అవసరమైన చోట పోలీస్ సాయం తీసుకుని ధాన్యం సేకరణ సాఫీగా జరిగేలా చూడాలని చెప్పారు. కొనుగోళ్లపై కలెక్టర్లు ఎప్పటికప్పుడు సీఎస్కు నివేదిక పంపాలన్నారు. కల్లాల వద్ద ధాన్యం తడవకుండా ఉండేందుకు అవసరమైన టార్పాలిన్లను రైతులకు అందుబాటులో ఉంచాలని సీఎం ఆదేశించారు. వాతావరణ శాఖ సూచనలు ఎప్పటికప్పుడు రైతులను చేరవేసేందుకు మండల స్థాయిలో అధికారిని నియమించాలని చెప్పారు. ఐకేపీ సెంటర్‌కు ఒక అధికారిని నియమించి కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ప్రతీ రైస్ మిల్లును బాధ్యతాయుతమైన అధికారి పర్యవేక్షించాలని సూచించారు. లోడెత్తటంలో జాప్యం జరగకుండా హమాలీలను గుర్తించి పని చేయించుకోవాలని సూచించారు. లోడ్ చేసిన వెంటనే కొనుగోలు కేంద్రంలోనే రైతులకు రశీదు అందేలా చూడాలని చెప్పారు. అప్పుడే తాలు, తరుగు పేరుతో అక్రమాలు జరగకుండా చూడొచ్చని ముఖ్యమంత్రి సలహా ఇచ్చారు. దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో ట్రాక్టర్లు, ఇతర వాహనాలను కూడా ధాన్యం తరలించేందుకు వాడాలన్నారు. కొనుగోళ్ల విషయంలో కలెక్టర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పౌర సరఫరాల మంత్రి ఉత్తమ్ అన్నారు. ఎక్కడ సమస్యలున్నా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, అవసరమైన అన్ని సహాయ, సహకారాలను అందిస్తామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తోందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. పొరుగు రాష్ట్రాల రైతులు కూడా రావడం వల్లే కొన్ని ప్రాంతాల్లో సమస్యలు వస్తున్నాయని అన్నారు. సంబంధిత జిల్లా కలెక్టర్లు దీన్ని అడ్డుకోవాలని సూచించారు. నెలాఖరులోగా ధాన్యం సేకరణ పూర్తి కావాలన్నారు.

## మోదీ సూచనలపై కాంగ్రెస్ దుష్ప్రచారం: రాంచందర్‌రావు



**హైదరాబాద్, మే 12 మీడియా టుడే**
తెలంగాణ పర్యటనలో దేశ ప్రజలకు ప్రధాని మోదీ చేసిన సూచనలపై కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు మండిపడ్డారు. దేశ ప్రయోజనాలు, ఆర్థిక క్రమశిక్షణ, స్వావలంబన, దేశ భవిష్యత్తు దృష్ట్యా ప్రధాని చేసిన సూచనలను రాజకీయ కోణంలో చూడడం దురదృష్టకరమన అన్నారు. ప్రధానిని విమర్శిస్తున్న కాంగ్రెస్ నేతలు.. గత చరిత్రను గుర్తు చేసుకోవాలని సూచించారు. 'ప్రజలు బియ్యం, రొట్టెల వినియోగం తగ్గించుకోవాలని, వారానికి ఒకసారి ఉపవాసం ఉండాలని నాటి ప్రధాని నెహ్రూ పిలుపునివ్వగా.. ప్రతి సోమవారం భోజనం మానేయాలని లాల్‌బహదూర్ శాస్త్రి సూచించారు. 1967లో బంగారం కొనొద్దని నాటి ప్రధాని ఇందిర పిలుపునిచ్చారు. 1976లో బలవంతపు కుటుంబ నియంత్రణ చేపట్టారు. సబ్సిడీలను తగ్గించాలని మన్మోహన్ సూచించారు. 2013లో అప్పటి కేంద్ర మంత్రి పి.చిదంబరం కూడా బంగారం కొనొద్దని ప్రజలకు పిలుపునిచ్చారు" అని గుర్తు చేశారు. అప్పుడు కాంగ్రెస్ నేతలు ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. ప్రధాని మోదీ సూచనలు బలవంతపు ఆంక్షలు కావని, దేశ ప్రయోజనాల కోసం ప్రజలు స్వచ్ఛందంగా పాటించాల్సినవి మాత్రమేనని తెలిపారు. దేశం కోసం మంచి విషయాలు మాట్లాడినప్పుడు రాజకీయాలకతీతంగా అందరూ సహకరించాలని కోరారు. "నేషన్ ఫస్ట్" సిద్ధాంతంతో బీజేపీ పని చేస్తుండగా, "పవర్ ఫస్ట్" నినాదంతో కాంగ్రెస్ రాజకీయాలు చేస్తోందని విమర్శించారు.

## నేడే విజయ్ బలపరీక్ష

**చెన్నై, మే 12 : మీడియా టుడే** తమిళనాడులో విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వం బుధవారం అసెంబ్లీలో విశ్వాస పరీక్షను ఎదుర్కోనుంది. 30 మంది అన్నాడీఎంకే ఎమ్మెల్యేలు మద్దతు ప్రకటించిన నేపథ్యంలో తేలిగ్గా బలపరీక్షను నెగ్గనుంది. వాస్తవానికి టీవీకే 108 చోట్ల గెలిచింది. రెండు స్థానాల్లో విజయం సాధించిన విజయ్.. తిరుచ్చి ఈస్ట్ స్థానానికి రాజీనామా చేయడంతో ఆ పార్టీకి ఇప్పుడు 107 మందే ఉన్నారు. తాజాగాఒక్క ఓటు మెజారిటీతో గెలుపొందిన టీవీకే తిరుపత్తూరు ఎమ్మెల్యే శ్రీనివాస సేతుపతి అసెంబ్లీలో జరిగే ఓటింగ్‌లో పాల్గొన రాదని మద్రాస్ హైకోర్టు మంగళవారం ఆదేశించింది. దీంతో టీవీకే బలం 106కి తగ్గిపోయింది. కాంగ్రెస్ (5), ఉభయ కమ్యూనిస్టులు (4), వీసీకే (2), ఐయూఎంఎల్ (2), ఏఎంఎంకే(1) మద్దతుతో ప్రస్తుతం విజయ్ ప్రభుత్వానికి 120 మంది సభ్యుల బలముంది. 233 మంది ఎమ్మెల్యేలున్న అసెంబ్లీలో మ్యాజిక్ ఫిగర్ 117. అంటే ప్రభుత్వానికి ముగ్గురు సభ్యులు అధికంగా ఉన్నారు.

## అస్సాం సీఎంగా హిమంత ప్రమాణం

### హాజరైన ప్రధాని మోదీ, అమిత్ షా




**గువాహటి, మే 12: మీడియా టుడే**
అస్సాం ముఖ్యమంత్రిగా హిమంత బిశ్వ శర్మ మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. అస్సాంలో వరుసగా రెండుసార్లు సీఎంగా ప్రమాణం చేసిన బీజేపీ నేతగా ఆయన రికార్డు సృష్టించారు. హిమంతతో పాటు నలుగురు ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణం చేశారు. వీరిలో బీజేపీ నుంచి ఇద్దరు.. రామేశ్వర్ తెలీ, అజంతా నేగ్, అసోం గణ పరిషత్(ఏజీపీ) నుంచి అతుల్ బోరా, బోడోలాండ్ పీపుల్స్ ఫ్రంట్(బీపీఎఫ్) నుంచి చరణ్ బోరో ఉన్నారు. ఖానాపారాలోని వెటర్నరీ కాలేజీ మైదానంలో ఏర్పాటు చేసిన వేదికపై గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య వీరితో ప్రమాణం చేయించారు. హిమంత ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, గడ్కరీ, సర్బానంద సోనోవాల్, బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ హాజరయ్యారు.

## నైరుతికి అనుకూల వాతావరణం

### వారాంతంలో అండమాన్‌కు రుతుపవనాలు: ఐఎండీ



**న్యూఢిల్లీ, మే 12: మీడియా టుడే**
నైరుతి రుతుపవనాలకు వాతావరణం పూర్తి అనుకూలంగా ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ సముద్రం, అండమాన్ నికోబార్ దీవుల్లో ఈ వారాంతంలోనే రుతుపవనాలు విస్తరిస్తాయని మంగళవారం వెల్లడించింది. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ప్రాంతం మంగళవారం నాడు కూడా కొనసాగిందని, తుఫాన్ వలయం సముద్ర మట్టానికి 4.5 కి.మీ వరకు విస్తరించి ఉందని తెలిపింది. ఇది రాబోయే 48 గంటల్లో మరింత బలపడే అవకాశం ఉందని రోజువారీ వాతావరణ నివేదికలో పేర్కొంది. సాధారణంగా మే 20 నాటికి రుతుపవనాలు అండమాన్‌ను తాకి, తర్వాత భారత ప్రధాన భూ భాగంపైకి విస్తరిస్తాయి. జూన్ 1 నాటికి అవి కేరళను తాకుతాయి. కానీ ఈఏడాది కాస్త ముందుగానే రుతుపవనాలు రానున్నాయి.


# నీట్ పరీక్ష రద్దు

- పేపర్ లీకేజీ నేపథ్యంలో ఎన్‌టీఏ నిర్ణయం
- మళ్లీ కొత్తగా పరీక్ష.. వారం పది రోజుల్లో తేదీల వెల్లడి
- కొత్తగా రిజిస్ట్రేషన్ అక్కర్లేదు.. ఫీజు రిఫండ్
- రద్దు.. విద్యార్థులకు ఇబ్బంది కలిగించే నిర్ణయమే
- కానీ, పరీక్షలపై ఉన్న నమ్మకం వమ్ము కావద్దనే!
- తప్పునకు బాధ్యత వహిస్తున్నాం: ఎన్‌టీఏ చీఫ్
- సీబీఐ దర్యాప్తునకు కేంద్రం ఆదేశం



**న్యూఢిల్లీ, ముంబై, జైపూర్, మే 12: మీడియా టుడే**
ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణల నేపథ్యంలో.. ఈ నెల 3వ తేదీన నిర్వహించిన నీట్ (యూజీ)–2026 పరీక్షను 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ' (ఎన్‌టీఏ) రద్దు చేసింది. వచ్చే వారం పది రోజుల్లో కొత్త పరీక్ష తేదీలను ప్రకటిస్తామని తెలిపింది. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన జారీ చేసింది. కేంద్ర సంస్థల సమన్వయంతో తాము స్వయంగా ఈ వ్యవహారాన్ని పరిశీలించిన తర్వాత.. కేంద్ర ప్రభుత్వ ఆమోదంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. పరీక్షను మళ్లీ నిర్వహించటం అనేక మంది విద్యార్థులకు, వారి కుటుంబాలకు ఇబ్బంది కలిగించే నిర్ణయమేనని, అయితే, పరీక్షల వ్యవస్థపై ఉన్న నమ్మకం వమ్ము కాకుండా కాపాడేందుకు ఈ నిర్ణయాన్ని తీసుకోవాల్సి వచ్చిందని వివరించింది. పరీక్ష కొత్త తేదీలను, కొత్త అడ్మిట్‌కార్డుల జారీ వివరాలను తమ అధికారిక చానళ్ల ద్వారా వెల్లడిస్తామని.. తాము జారీ చేసే అధికారిక సమాచారాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని, ఇతరత్రా ఊహాగానాలు నమ్మవద్దని సూచించింది. 'కొత్తగా పరీక్షకు మళ్లీ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదు. అదనపు పరీక్ష ఫీజు కట్టాల్సిన పని లేదు. ఇప్పటికే ఫీజు చెల్లించిన వారికి రిఫండ్ చేస్తాం. కొత్తగా నిర్వహించే పరీక్షను మా అంతర్గత వనరులతోనే నిర్వహిస్తాం' అని స్పష్టం చేసింది. ఎన్‌టీఏ డైరెక్టర్ జనరల్ అభిషేక్‌సింగ్ మీడియాతో మాట్లాడుతూ.. మే 3వ తేదీన జరిగిన పరీక్షలో నాలుగు సెట్‌ల ప్రశ్నాపత్రాలున్నాయని, వాటిలో మొత్తానికి మొత్తంగా ఏదీ లీకేజీ కాలేదని చెప్పారు. అయితే, బయట పంపిణీ అయిన ఓ కాపీలోని కొన్ని ప్రశ్నలు మాత్రం ప్రశ్నాపత్రాల్లో వచ్చాయని తెలిపారు. 'ఒక్క ప్రశ్న విషయంలో అలా జరిగినా కూడా అది మేం నిర్దేశించుకున్న ప్రమాణాలకు విఘాతం కలిగినట్లే. అందుకే మళ్లీ పరీక్ష జరపాలని నిర్ణయించాం' అని వివరించారు. ప్రస్తుత పరిణామంతో దేశంలోని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, యావత్ వ్యవస్థ ప్రభావితమవుతోందన్నారు. తప్పు జరిగిందని, దానికి తాము బాధ్యత వహిస్తున్నామని చెప్పారు. మళ్లీ ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్త వహిస్తామన్నారు. విద్యార్థులను తప్పుదోవ పట్టించేవారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని అభిషేక్‌సింగ్ తెలిపారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై సీబీఐ దర్యాప్తునకు కేంద్రం ఆదేశించింది. ఈ మేరకు మంగళవారం సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసి వివిధ రాష్ట్రాలకు పలు బృందాలను పంపించింది. ఇప్పటి వరకూ ఈ అంశంపై దర్యాప్తు జరిపిన రాజస్థాన్ పోలీసుల నుంచి వివరాలు సేకరించనుంది. అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం దేశవ్యాప్తంగా 551 నగరాలు, విదేశాల్లోని 14 నగరాల్లో ఈ నెల 3వ తేదీన నీట్ (యూజీ)–2026 పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షకు 23 లక్షల మంది విద్యార్థులు నమోదు చేసుకోగా.. 96.92 శాతం మంది హాజరయ్యారు. పరీక్ష రద్దు నేపథ్యంలో లక్షలాది మంది విద్యార్థులు మళ్లీ పరీక్ష రాయాల్సిన దుస్థితి నెలకొంది. పేపర్ లీకేజీపై విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఎస్ఎ?ఫఐ, ఎన్ఎ?సయూఐ తదితర విద్యార్థి సంఘాలు దేశంలోని వివిధ ప్రాంతాల్లో నిరసన ప్రదర్శనలు నిర్వహించాయి. పరీక్షల నిర్వహణలో ఎన్‌టీఏ సామర్థ్యంపై విద్యార్థులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఎన్‌టీఏ బదులు నీట్‌ను ఎయిమ్స్–ఢిల్లీ నిర్వహించాలన్న డిమాండ్ వ్యక్తమైంది.

# లొంగుబాటలో మావోయిస్టు పార్టీ అగ్రనేత నరహరి



**హైదరాబాద్/కాజీపేట, మే 12 మీడియా టుడే**
మావోయిస్టు పార్టీకి చెందిన మరో అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు పసునూరి నరహరి అలియాస్ సంతోష్ తన భార్యతో కలిసి తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోయినట్లు సమాచారం. ప్రస్తుతం జార్కండ్‌లో పార్టీ కార్యకలాపాలు నిర్వహిస్తున్న నరహరి.. ఈస్ట్ రీజనల్ బ్యూరో టెక్నికల్ విభాగంలో కీలక బాధ్యతలు చూస్తున్నారు. నరహరి దంపతులతో పాటు మావోయిస్టు పార్టీ రాష్ట్రస్థాయి నేత వార్తా శేఖర్ అలియాస్ మంగూ సైతం లొంగిపోనున్నట్లు తెలుస్తోంది. హనుమకొండ జిల్లా కాజీపేట మండలం సోమిడికి చెందిన నరహరి మూడు దశాబ్దాల క్రితం డిగ్రీ చదువుతున్న సమయంలో రాడికల్ స్టూడెంట్స్ యూనియన్(ఆర్ఎ?సయూ) ద్వారా పీపుల్స్‌వార్ గ్రూప్‌లో చేరారు. నాటి పీపుల్స్ వార్ రాష్ట్ర కార్యదర్శి పులి అంజయ్య, మరో నేత క్రాంతి రణదేవ్‌ల సహకారంతో నరహరి పార్టీలో అంచెలంచెలుగా ఎదిగారని తెలుస్తోంది. ఆయనకు శాస్త్ర సాంకేతిక విషయాలపై పట్టుండటంతో మావోయిస్టు పార్టీ టెక్నికల్ విభాగం బాధ్యతలు అప్పగించారు. ఆపరేషన్ కగార్ ప్రారంభించిన తర్వాత మావోయిస్టు అగ్రనేతలు ఒకరి తర్వాత మరొకరు లొంగిపోయినా.. నరహరి మాత్రం లొంగుబాటుకు ససేమిరా అన్నారని పోలీసువర్గాలు పేర్కొంటున్నాయి. నరహరి భార్య ఏపీకి చెందిన మావోయిస్టు పార్టీ నాయకురాలని సమాచారం. మరో కేంద్ర కమిటీ సభ్యుడు మిసిర్ బెస్రాతో కలిసి సరండా అటవీ ప్రాంతంలో నరహరి కార్యకలాపాలు నిర్వహించారు. మిసిర్ బెస్రా వర్గం సైతం లొంగుబాటుకు ప్రయత్నిస్తున్న క్రమంలో నరహరి తనకు తెలిసిన కొంతమంది ద్వారా తెలంగాణ పోలీసులను సంప్రదించినట్లు తెలుస్తోంది. వీరి లొంగుబాటును ఒకటి రెండు రోజుల్లో ప్రకటించనున్నట్లు సమాచారం. నరహరి, వార్తా శేఖర్ లొంగుబాటు తర్వాత ఇక తెలంగాణకు చెందిన మావోయిస్టు పార్టీ అగ్రనేత గణపతి, ఆయన భార్య రత్నాభాయ్ మాత్రమే ఇంకా అజాజతంలో ఉన్నారని నిఘా వర్గా లు పేర్కొంటున్నాయి. గణపతి ఎక్కడున్నారనే విషయంలో పూర్తి స్పష్టత రావడం లేదని పోలీసు అధికారులు పేర్కొంటున్నారు.

**మావోయిస్టుల డంప్‌లో రూ.1.64కోట్ల నగదు**

ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ పూర్ జిల్లా అబూజ్‌మడ్ అడవుల్లో మంగళవారం మావోయిస్టు పార్టీకి చెందిన భారీ బంకర్‌ను కేంద్ర బలగాలు గుర్తించాయి. అందులో మావోయిస్టుల దాచిన ఆయుధాలు, డబ్బును స్వాధీనం చేసుకున్నాయి. తాజాగా గుర్తించిన భారీ బంకర్‌లో రూ.1.64కోట్ల నగదు, మూడు ఏకే 47, మూడు ఎస్ఎల్ఆర్, నాటు, బోరు, దేశీ, కట్టా తుపాకులు, తుపాకులకు చెందిన మ్యాగజైన్లు, వైర్లు, బీజీఎల్ లాంచర్లు, బ్యాటరీలు, యూనిఫాంలు, రోజూ వారి వినియోగించే పరికరాలు ఇలా మొత్తం 28రకాల వస్తువులను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. గతేడాది నుంచి ఇప్పటి వరకు నారాయణపూర్‌లో 270 తుపాకులను స్వాధీనం చేసుకున్నామని జిల్లా పోలీసులు తెలిపారు.

# మళ్లీ దాడి చేస్తే అణు యుద్ధమే!?

### అమెరికాను హెచ్చరించిన ఇరాన్




**టెహ్రాన్, మే 12: మీడియా టుడే**
అమెరికా లేదా ఇజ్రాయెల్ దళాలు తమపై మరోసారి దాడిచేస్తే.. తమ యురేనియం నిల్వలను అణ్వాయుధాల తయారీకి అవసరమైన 90% స్థాయికి శుద్ధిచేసే ప్రక్రియ చేపడతామని ఇరాన్ హెచ్చరించింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌పై సరికొత్త సైనిక చర్య చేపట్టే అంశాన్ని పరిశీలిస్తున్నారని మీడియాలో కథనాలు వెలువడుతున్న నేపథ్యంలో ఈ హెచ్చరిక చేసింది. ఇరాన్ పార్లమెంటరీ కమిషన్ ప్రతినిధి ఇబ్రహీం రెజాయి.. ఎక్స్ వేదికగా ఈ హెచ్చరిక చేశారు. ఇరాన్‌ను అణ్వాయుధాలు తయారు చేయడానికి తాము ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని ట్రంప్ ఇప్పటికే పలుమారు చెప్పారు. ఇదిలా ఉండగా. న్యూయార్క్ టైమ్స్ నివేదిక ప్రకారం... ఇరాన్ గత ఎనిమిదేళ్లలో దాదాపు 11,000 కిలోల అధిక స్థాయి యురేనియంను సమకూ ర్చుకుంది. 2006లోనే యురేనియంను సమకూర్చుకునే ప్రక్రియను ప్రారంభించిన ఇరాన్.. సంవత్సరాలు గడిచేకొద్దీ నిల్వ పెంచుకుంటూ పోతున్నట్టు తెలిపింది. అయితే ఇరాన్ దీన్ని ఎక్కడ దాచిందనేది మాత్రం ఇప్పటికీ అంతుచిక్కని రహస్యంగానే ఉంది. ఇరాన్ సమకూర్చుకున్న యురేనియంలో అధిక భాగం ఇప్పటికీ ఇస్ఫహాన్ అణు కేంద్రంలోనే ఉందని ఐక్యరాజ్య సమితికి చెందిన అణు పర్యవేక్షణ సంస్థ, అంతర్జాతీయ అణుశక్తి ఏజెన్సీ (ఐఏఈఏ) భావిస్తోంది.

# ఉద్దీపకం వర్క్‌బుక్‌తో మెరుగైన ఫలితాలు

### ఐటిడీఏ పీఓ రాహుల్ - కొత్త మార్పులతో వర్క్‌బుక్ తయారీకి ఐటిడీఏ ప్రణాళిక



**భద్రాచలం,మే 12( మీడియా టుడే):** గిరిజన సంక్షేమ శాఖ జీపీఎస్ పాఠశాలల్లో చదివే చిన్నారుల విద్యా పునాది బలోపేతానికి ప్రవేశపెట్టిన "ఉద్దీపకం" వర్క్‌బుక్ మంచి ఫలితాలు ఇస్తోందని ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. ఈ ఏడాది మరిన్ని మార్పులు, మెరుగుదలలతో వర్క్‌బుక్ రూపొందించాలని సంబంధిత ఎస్‌సీఆర్పీలు, ఉపాధ్యాయులకు సూచించారు.మంగళవారం తన చాంబర్లో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జూన్ 12న పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి కొత్త రూపంలో ఉద్దీపకం వర్క్‌బుక్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా మూడో తరగతి విద్యార్థులకు నిరంతర వర్క్‌బుక్ నిర్వహణపై దృష్టి పెట్టాలని చెప్పారు.ఇంగ్లీష్ వర్క్‌బుక్‌లో సైంటిస్టులు, మహనీయులు, సైన్స్, ప్రపంచ విషయాలకు సంబంధించిన అంశాలను సులభంగా అర్థమయ్యే విధంగా పొందుపరచాలని సూచించారు. పిల్లల్లో చదవడం, రాయడం, మేధాశక్తి పెంపొందించేలా పాఠ్యాంశాలు ఉండాలని తెలిపారు. తెలుగు వర్క్‌బుక్‌లో కూడా విస్తృత మార్పులు చేయాలని సూచించారు.ఏడో, ఎనిమిదో తరగతి విద్యార్థులకు పోటీ పరీక్షలను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకంగా లెక్కలు, ఇంగ్లీష్ వర్క్‌బుక్‌లు రూపొందించి వారానికి రెండుసార్లు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేయనున్నట్లు చెప్పారు. పాఠశాలలు ప్రారంభమైన తర్వాత జూన్ 20న అసెస్‌మెంట్ టెస్ట్ నిర్వహిస్తామని, విద్యార్థుల విద్యా స్థాయిని మెరుగుపరచడంలో ఉపాధ్యాయులు, ఎస్‌సీఆర్పీలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని పీఓ రాహుల్ సూచించారు.ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఏ సి ఎం ఓ రమేష్, ఎస్ సి ఆర్ పి లు ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


# రాజకీయాలకు అతీతంగా బొల్లారం డివిజన్ అభివృద్ధి

**ప్రతి కాలనీని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నాం**

**రూ. 19 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**ప్రజాఅవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన**

**పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**బొల్లారం / పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 12 :** రాజకీయాలకు అతీతంగా బొల్లారం డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం బొల్లారం డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్, బీసీ కాలనీ, బీరప్ప బస్తి, గాంధీ నగర్, ఐడిఎ కాలనీ, కె.బి.ఆర్ కాలనీ, లక్ష్మీ నగర్, శ్రీ రామ్ నగర్, వైఎస్ఆర్ కాలనీలలో రూ.19 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, యూజీడి నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న బొల్లారం డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్దంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నామని తెలిపారు. దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న తాగునీటి సమస్యను సైతం పరిష్కరించడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులకు రూపకల్పన చేయబోతున్నట్లు తెలిపారు. అభివృద్ధిలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, మాజీ జడ్పిటిసి బాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి, చంద్రారెడ్డి, సిఐ రవీందర్ రెడ్డి, ఈఈ సురేష్, డిఈ వెంకటరమణ, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోధనా పద్ధతులపై గీతంలో శిక్షణ

**భౌతికశాస్త్ర ఉపాధ్యాయులకు వృత్తి వికాస కార్యక్రమం**

**శిక్షణలో ఐఐటీ, ఐఐఎస్సీ, బార్క్ నిపుణులు**

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 12**
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని, భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'అధునాతన భావనలు, బోధనా పద్ధతులు, విద్యా సాధనాలు' అనే అంశంపై భౌతికశాస్త్ర ఉపాధ్యాయులకు మూడు రోజుల రెసిడెన్షియల్ వృత్తి వికాస కార్యక్రమాన్ని (ఆర్పీడీపీ) జూన్ 1 నుంచి 3వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఇండియన్ ఫిజిక్స్ అసోసియేట్ (ఐపీఏ) విశాఖ చాప్టర్ సహకారంతో, గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ భాగస్వామ్యంతో దీనిని ఏర్పాటు చేస్తున్నారు. భావనాత్మక అవగాహనను ప్రయోగాత్మక అభ్యాసం, సమకాలీన బోధనా పద్ధతులతో అనుసంధానించడం ద్వారా పాఠశాల, యూజీ స్థాయిలో భౌతికశాస్త్ర విద్యను బలోపేతం చేయడానికి దీనిని రూపొందించారు. తరగతి గదులలో శాస్త్రీయ జిజ్ఞాస, చురుకైన అభ్యాసం, భావనా స్పష్టత, ప్రత్యక్ష ప్రయోగాలను ప్రోత్సహించే వినూత్న బోధనా పద్ధతుల కోసం పెరుగుతున్న అవసరాన్ని తీర్చడమే ఈ కార్యక్రమ లక్ష్యం. ప్రముఖ సంస్థల నుంచి విశిష్ట విద్యావేత్తలు, అధ్యాపకులు, పరిశోధకులను ఒకచోట చేర్చి, ఇందులో పాల్గొనే వారికి భౌతికశాస్త్రంలోని అధునాతన భావనలు, ఆధునిక విద్యా సాధనాలు, తక్కువ ఖర్చుతో కూడిన ప్రయోగాత్మక పద్ధతులు, అనుకరణలు, ఐసీటీ ఆధారిత బోధన, విద్యార్థి మూల్యాంకన వ్యూహాలపై ఈ కార్యక్రమంలో అవగాహన కల్పిస్తారు. గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కు చెందిన అధ్యాపక బృందం బోధనా పద్ధతులు, అభ్యాసన సిద్ధాంతాలపై ప్రత్యేక సెషన్లను కూడా నిర్వహించి, ఈ కార్యక్రమాన్ని లక్ష్యాన్ని మరింత సుసంపన్నం చేయనుంది. ఈ మూడు రోజుల కార్యక్రమంలో విద్యుదయస్కాంత సిద్ధాంతం, ఫోటోనిక్స్, క్వాంటం కంప్యూటింగ్, సూపర్ కండక్టివిటీ, అయస్కాంతత్వం, అణు వికిరణం, ప్రయోగాత్మక ప్రదర్శనలు, స్వయంగా తయారు చేసుకునే భౌతిక శాస్త్ర కిట్లు, తరగతి గది బోధనా పద్ధతులు, అభ్యసన మూల్యాంకన పద్ధతులు వంటి అంశాలు ఉంటాయి. ఈ శిక్షణా కార్యక్రమంలో గీతం సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ ఎస్.అనంత రామకృష్ణ; విశిష్ట విజిటింగ్ ఆచార్యుడు ప్రొఫెసర్ బి.వి.ఆర్. టాటా; ఐఐటీ మద్రాసు ఆచార్యుడు ప్రొఫెసర్ టి.ఎస్. నటరాజన్; బెంగళూరులోని ఐఐఎస్ సీకి చెందిన ప్రొఫెసర్ విబోర్ సింగ్ వంటి నిపుణులు పాల్గొంటారు. అలాగే గీతం విశిష్ట ఆచార్యుడు ప్రొఫెసర్ జి.రవి కుమార్; బాబా అణు శక్తి సంస్థ పూర్వ శాస్త్రవేత్త ప్రొఫెసర్ జి.ఎ. రామారావు; మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం ఆచార్యులు ప్రొఫెసర్ వనజ, ముంబైలోని టాటా ప్రాథమిక పరిశోధనా సంస్థ, హోమీ భాభా విద్యా సంస్థకు చెందిన ప్రొఫెసర్ దీపాచారి తదితరులు పాల్గొని, సదస్యులకు తగిన మార్గదర్శనం చేయనున్నారు. ఈ కార్యక్రమం పాఠశాల స్థాయి భౌతిక శాస్త్రం, విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయుల కోసం ఉద్దేశించారు. భౌతికశాస్త్ర విద్యలో ఉత్తమ పద్ధతులు, వినూత్న విధానాలను పంచుకోవడానికి ఒక సహకార వేదికను సృష్టించడం దీని లక్ష్యం. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ జి.సాయిప్రీతి, డాక్టర్ టి.విశ్వం సమన్వయం చేస్తున్నారు. ఆసక్తి ఉన్నవారు తమ పేర్ల నమోదు, ఇతరత్రా వివరాల కోసం కార్యక్రమ సమ్వనకర్తలు షామాబీ (77802 74121) లేదా గోపీకృష్ణ (87120 18815) లను సంప్రదించవచ్చు.

# ఆత్మ రక్షణకు కరాటే దోహదం

**ప్రతి ఒక్కరు స్వీయ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాలి - క్రీడల పట్ల ఆసక్తి కలిగిన ఎమ్మెల్యే దొరకడం అదృష్టం**

**సినీ నటుడు సుమన్ -పటాన్ చెరులో అట్టహాసంగా ముగిసిన గూడెం విష్ణువర్ధన్ రెడ్డి స్మారక 10వ జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలు..**

**విజేతలకు సినీ నటుడు సుమన్ తో కలిసి బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 12 :**
ప్రస్తుత సమాజంలో స్వీయ రక్షణ కోసం విద్యార్థినిలు, మహిళలు తప్పకుండా కరాటే నేర్చుకోవాలని.. దీని ద్వారా మానసిక ప్రశాంతత.. శారీరక ధారుఢ్యత లభిస్తుందని సినీ నటుడు సుమన్ అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని భారతరత్న పీవీ నరసింహారావు ఆడిటోరియంలో ఎమ్మెల్యే సౌజన్యంతో.. లక్కీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన గూడెం విష్ణువర్ధన్ రెడ్డి స్మారక పదవ జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యేతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో హీరో సుమన్ మాట్లాడుతూ క్రీడల పట్ల ఆసక్తి కలిగి.. నిరంతరం క్రీడల అభివృద్ధికి నిబద్ధతతో కృషి చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దొరకడం పటాన్ చెరు నియోజకవర్గం ప్రజల అదృష్టమని అన్నారు. గత పది సంవత్సరాలుగా జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలకు సహకారం అందించడం పట్ల అభినందనలు తెలిపారు. తాను విద్యార్థి దశ నుండి మార్షల్ ఆర్ట్స్ ని నేర్చుకోవడం ప్రారంభించామని.. 50 సంవత్సరాలు గడిచిన ఇంకా ఆసక్తి తగ్గలేదని తెలిపారు. చదువుతోపాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజ కవర్గంలో క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా ఏడాది పొడవునా వివిధ అంశాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడలకు పటాన్చెరు కేంద్రంగా నిలవడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, వెంకటేష్, షకీల్, రామ్మోహన్, వినోద్ రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## బండి సాయి భగీరథ ను వెంటనే అరెస్టు చేయాలి



**మీడియా టుడే గరిడేపల్లిమే 12:**
కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు ఒక మహిళ ను లైంగిక వేధింపులకు గురి చేసినందుకు బండి సాయి భగీరథ ను అరెస్ట్ చెయ్యాలి అని గరిడేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీటీసీ కడియం స్వప్న వెంకటరెడ్డి డిమాండ్ చేశారు ఫోక్స్ కేసు నమోదై నాలుగు రోజులు అయినా ఇంకా నిందుతుడిని అరెస్ట్ చెయ్యక పోవటం కాంగ్రెస్, బీజేపీ పార్టీ బంధం ఎంత దృఢమైన్నాడో తెలంగాణ ప్రజలకు అర్థం అయినది తెలంగాణ హోం మంత్రి రేవంత్ రెడ్డి కి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న ఈ కేసు లో సాక్షాలు బలంగా ఉన్నందున నిందుతులకు శిక్ష పడేటట్లు చేయాలి ఈ కేసును నీరుగారచడం కోసం సిట్ ఏర్పాటు చేసి పరోక్షంగా బాధిత కుటుంబానికి అన్యాయం చేస్తుంనట్లు తెలిపారు ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వీరయ్య గౌడ్, సీనియర్ నాయకులు వెంకటరాములగౌడ్,ధనయ్య గౌడ్,ప్రధాని సైదులు,రాజ్ మహమ్మద్, సత్యనారాయణరెడ్డి,లక్ష్మయ్య నగేష్,రవి, శశి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నడవలేని స్థితిలో ఉన్న వృద్ధుడికి వీల్ చైర్ అందచేసిన భాస్కర్ రెడ్డి



**భైంసా మే 12 మీడియా టుడే ప్రతినిధి**
భైంసా మండలం దేగాం గ్రామానికి చెందిన షికారీ ముత్తున్న సుమారు 70 సంవత్సరాలు వృద్ధుడు ఆరోగ్యం క్షీణించడంతో నడవలేక పోయాడు, ఇంటి నుంచి బయటికి రావాలంటే కుటుంబ సభ్యులు సాయం తీసుకోవాల్సిందే,ఈ విషయం తెలుసుకున్న గడ్డిగారి భాస్కర్ రెడ్డి వెంటనే షికారి ముత్తున్న కు వీల్ చైర్ అందచేశారు.నడవలేని పరిస్థితిలో వైల్ చైర్ అందచేసిన భాస్కర్ రెడ్డి కు రుణపడి ఉంటామని కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గడ్డిగారి చందు రెడ్డి, అప్పుంగోవర్ధన్ రెడ్డి చోటు,రాట్టి కిస్టన, క్రాంతి పటేల్,సుదర్శన్ గౌడ్,నాగేష్, సాయినాథ్, బొగ్గుల మహేష్,సురేష్, ఎర్ర సాయిలు.పాల్గొన్నారు

## బండి సంజయ్ కొడుకు ఫోక్సు కేసు నమోదు చేయాలి

**- తక్షణమే అరెస్టు చేయాలి.**

**- కోదాడ కంటెస్టెడ్ ఎమ్మెల్యే సోంపాంగి అఖిల్ డిమాండ్.**



**కోదాడ, మే 12 (మీడియా టుడే)-:**
కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ పై నమోదైన కేసులు ఆయన చేసిన ఫిర్యాదు ఇప్పుడు తెలుగు రాష్ట్రాలలో హాట్ టాపిక్ గా అయింది . ఈ వ్యవహారంపై కోదాడ కంటెస్టూడి ఎమ్మెల్యే సోంపంగా అఖిల్ స్పందిస్తూ తీవ్ర విమర్శలు చేశారు. బండి సంజయ్ ను వెంటనే కేంద్ర మంత్రి పదవి నుండి తొలగించాలని, భగీరథను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. భగీరథ పై పెట్టిన కేసులు అరెస్టు చేయాలని సంపంగి అఖిల్ డిమాండ్ చేశారు. భగీరథ పై పెట్టిన కేసులు (బి.ఎన్.ఎస్.ఎస్ 74,75, పోక్స్ సెక్షన్లు 11,12 ) తక్కువ తీవ్రత కలిగినవని ఇవి స్టేషన్ బెయిల్ వచ్చే అవకాశం ఉన్న సెక్షన్లను వారు ఆరోపించారు. కేవలం 23 ఏళ్ల శిక్షపడేలా బలహీనమైన కేసులు పెట్టడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. మరోవైపు ఈ వ్యవహారంపై బండి భగీరత్ కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఎదురు ఫిర్యాదు చేశారు. కొంపల్లి కి చెందిన ఒక కుటుంబం తనను రూ 5 కోట్ల ఇవ్వాలని బ్లాక్ మెయిల్ చేస్తుందని ఆయన పేర్కొన్నారు. స్నేహితుల ద్వారా పరిచయమైన ఒక యువతి తో కలిసి ఆలయాలకు,పార్టీలకు వెళ్లానని, అయితే తమ మధ్య జరిగిన సంభాషణల లు, వీడియోలు అడ్డం పెట్టుకొని ఇప్పుడు వేధిస్తున్నారని తెలిపారు.

## శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్‌లో ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

**నర్సుల సేవలు అమూల్యమని డాక్టర్ పొట్లూరి సుమంత్ ప్రశంస**



**కోదాడ, మే 12 (మీడియా టుడే)-:**
కోదాడ పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో ఉన్న శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్‌లో మంగళవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ పొట్లూరి సుమంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ సుమంత్ మాట్లాడుతూ రోగి వ్యాధి నయం కావడానికి మందులు ఎంత ముఖ్యమో, మానసికంగా కోలుకోవడానికి నర్సుల ఆప్యాయతతో కూడిన సేవలు అంతే అవసరమని అన్నారు. రోగుల పట్ల ప్రేమ, సహనం, సేవాభావంతో వ్యవహరించే నర్సులు వైద్య రంగానికి వెన్నెముకలాంటివారని కొనియాడారు.హాస్పిటల్‌లో పనిచేస్తున్న నర్సులు లలిత, సత్య మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి ప్రత్యేకంగా నర్సుల దినోత్సవ వేడుకలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నర్సులను సన్మానించారు. హాస్పిటల్ సిబ్బంది, వైద్యులు పాల్గొని నర్సులకు శుభాకాంక్షలు తెలిపారు.

మీడియా టుడే

బుధవారం మే 13, 2026

# బస్సు సర్వీస్ ప్రారంభించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**- అశ్వారావుపేటను మినీ బస్సు డిపోగా అభివృద్ధి చేస్తాం**

**- త్వరలో ఈవీ బస్సులు అందుబాటులోకి - గ్రామీణ రవాణా బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే12(మీడియా టుడే):** అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించే దిశగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కొత్త పల్లెవెలుగు బస్సు సర్వీస్‌ను ఘనంగా ప్రారంభించారు. అశ్వారావుపేట నుంచి మారుమూల గ్రామాల మీదుగా జిల్లా కేంద్రం కొత్తగూడెంకు వెళ్లే ఈ బస్సు సర్వీస్ ప్రారంభంతో గ్రామీణ ప్రజలకు పెద్ద ఊరట లభించింది.ప్రారంభోత్సవ సందర్భంగా బస్సుకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే జెండా ఊపి సర్వీస్‌ను ప్రారంభించారు. గ్రామస్థులు, మహిళలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాల్లో సరైన రవాణా సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, మహిళలు జిల్లా కేంద్రాలకు వెళ్లేందుకు గంటల తరబడి ఎదురుచూడాల్సి వస్తోందని తెలిపారు.గ్రామీణ ప్రాంతాలకు రవాణా సౌకర్యం అందించడం కూడా అభివృద్ధిలో కీలక భాగం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.మహిళలకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణ పథకం పూర్తి స్థాయిలో అందాలంటే గ్రామాలకు బస్సు సర్వీసులు అవసరమని తెలిపారు. ప్రజల డిమాండ్ మేరకు ఈ కొత్త సర్వీస్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు.అలాగే చంద్రుగొండ, దమ్మపేట, మందలపల్లి బస్ స్టాండ్లను ఆధునీకరిం చనున్నట్లు వెల్లడించారు. ప్రయాణికుల కోసం తాగునీరు, మరుగుదొడ్లు, కూర్చునే సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు.అశ్వారావుపేట బస్టాండ్‌ను మినీ బస్సు డిపోగా అభివృద్ధి చేసి మరిన్ని బస్సులు అందుబాటులోకి తీసుకొస్తాం అని ఎమ్మెల్యే ప్రకటించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా త్వరలో 10 నుంచి 15 ఈవీ బస్సులను నియోజకవర్గానికి తీసుకురానున్నట్లు తెలిపారు. ఈవీ బస్సులతో కాలుష్యం తగ్గి ప్రజలకు ఆధునిక రవాణా సేవలు అందుతాయని చెప్పారు.ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే పరిష్కారం చూపడమే ప్రజాప్రతినిధి బాధ్యత అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకలు



**మణుగూరు,మే 12( మీడియా టుడే):**
అంతర్జాతీయ నర్సుల దినోత్స వాన్ని మణుగూరులో ఘనంగా నిర్వహించారు. ఆధునిక నర్సిం గ్‌కు పునాది వేసిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతిని పురస్కరి ంచుకుని ప్రతి సంవత్సరం మే 12న నర్సింగ్ డే నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఎం పి హెచ్ సి మణుగూరులో డాక్టర్ సునీల్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ,ఫ్లోరెన్స్ నైటింగేల్ సేవలను స్మరించుకున్నారు. క్రిమియన్ యుద్ధ సమయంలో గాయపడిన సైనికులకు ఆమె చేసిన సేవలు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. చేతిలో దీపం పట్టుకుని రాత్రిళ్లు రోగులను పరామర్శించడంతో ఆమెను "లేడీ విత్ ది ల్యాంప్"గా ప్రపంచం గుర్తించిందన్నారు .నర్సు సేవలు కేవలం మందులు ఇవ్వడం లేదా చికిత్స చేయడమే కాకుండా, రోగికి ధైర్యం చెప్పడం, ప్రేమతో ఆదుకోవడం, కుటుంబ సభ్యుడిలా సేవ చేయడం కూడా నర్సింగ్‌లో ముఖ్య భాగమని తెలిపారు. డాక్టర్ చికిత్స అందిస్తే, ఆ చికిత్సకు సేవ అనే రూపం ఇచ్చేది నర్సులేనని కొనియాడారు.కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ నర్సులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్య రక్షణ కోసం నిరంతరం సేవలందించారని గుర్తుచేశారు. నర్సింగ్ అనేది ఉద్యోగం కాదని, అది ఓ సేవా యజ్ఞమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నర్సులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి సేవలను అభినందించారు. "రోగి ముఖంలో చిరునవ్వు తీసుకురావడమే నర్సు సేవకు నిజమైన గుర్తింపు" అని అన్నారు.

## బంగారం కొనొద్దు, భోజనం మానేయండిన్న చరిత్ర కాంగ్రెస్‌ది కాదా

**మోదీ వ్యాఖ్యలను వక్రీకరించడం సరికాదు**

**ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి**



**రామచంద్రాపురం ప్రతినిధి, మీడియా టుడే, మే 12 :** బంగారం కొనొద్దని, భోజనం మానేయండిన్న చరిత్ర కాంగ్రెస్ పార్టీదని ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన సంగారెడ్డి జిల్లా రామచంద్రపురంలో మాట్లాడుతూ.. ప్రధాని మోదీ వాఖ్యలను కాంగ్రెస్ నాయకులు తప్పుగా ప్రచారం చేస్తూ వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. 'గతంలో కాంగ్రెస్ ప్రధాని గా జవహర్‌లాల్ నెహ్రూ గారు ఉన్న టైం లో దేశంలో ఆహార కొరత ఉన్నప్పుడు దక్షిణ భారతీయులు అన్నం, ఉత్తర భారతీయులు చపాతీలు తినడం తగ్గించాలని, ఫంక్షన్లకు దూరంగా ఉండాలని సూచించారు. మరో ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి గారి హయాంలో దేశ క్షేమం కోసం భారతీయులందరూ వారానికి ఒక పూట భోజనం మానేయాలని ప్రతి సోమవారం ఉపవాసం ఉండాలని పిలుపునిచ్చారు. ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్న టైం 1967లో ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా దేశ ప్రజలు బంగారం కొనవద్దని ఆంక్షలు విధించారు. మోదీ కంటే ముందున్న మన్మోహన్ సింగ్ ప్రధాని ఉన్న టైం లో కూడా ఆర్థిక క్రమశిక్షణ పేరుతో సబ్సిడీలును తగ్గించాలని చెప్పలేదా? నెహ్రూ ఆహారం తగ్గించమంటే దేశభక్తి అయినప్పుడు, మోదీ పర్యావరణం కోసం సోలార్ విద్యుత్, ఎలక్ట్రిక్ వాహనాలు వాడమనడం దేశ శ్రేయస్సు కాదా? నాడు త్యాగాల పేరుతో దేశ ప్రజలకు కష్టాలు మిగిల్చింది కాంగ్రెస్..నేడు ఆర్థిక సంస్కరణల పేరుతో సుస్థిర భవిష్యత్తును నిర్మిస్తోంది మోదీ.. కేంద్ర బీజేపీ ప్రభుత్వం. విలాసాలు తగ్గించి, మెట్రో, ఎలక్ట్రిక్ వాహనాల వంటి ప్రజా రవాణాను ప్రోత్సహించడం ఆర్థిక క్రమశిక్షణే తప్ప, ప్రజలను ఇబ్బంది పెట్టడం కాదు. రష్యా-ఉక్రెయిన్, పశ్చిమాసియా యుద్ధాల వల్ల ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరిగినా.. భారత్‌లో సామాన్యుడిపై భారం పడకుండా మోదీ ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వహిస్తోంది. వరల్డ్ వైడ్ ఆర్థిక మాంద్యం ఉన్నప్పటికీ, భారత ఆర్థిక వ్యవస్థను సుస్థిరంగా ఉందంటే అది మోదీ ప్రభుత్వం సాధించిన విజయం, గొప్ప సుస్థిర పాలనకు నిదర్శనం. ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని నేడు మోదీపై బురదజల్లడం కాంగ్రెస్ నాయకుల ద్వంద్వ నీతికి నిదర్శనం. ' అని అంజిరెడ్డి అన్నారు.

## ఫీజుల దోపిడి పై ప్రభుత్వం స్పందించాలి

**బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్**



**మిర్యాలగూడ, మే 12 (మీడియా టుడే):**
తెలంగాణ రాష్ట్రంలో విచ్చలవిడిగా ఏర్పాటు చేసిన ప్రైవేటు పాఠశాలలు, కార్పొరేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూళ్లు చేయడాన్నీ నిరసిస్తూ మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్య వ్యాపారంగా మారి సామాన్య ప్రజలు చదువుకునే పరిస్థితి లేకుండా పోయింది, తెలంగాణలో ఇంత విచ్చలవిడిగా విద్య వ్యాపారం కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని హెచ్చరించారు. పాఠశాల విద్యకి లక్షల రూపాయలు చెల్లించాలని యాజమాన్యాలు చెప్తా ఉంటే విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళనలకు గురవుతున్నారనీ, పిల్లని చదివించుకోవాలంటే భూమి లేదా బంగారం అమ్ముకున్న కూడా ఫీజులకు సరిపోని పరిస్థితి తెలంగాణలో ఏర్పడ్డదని అన్నారు. ఎంతో మంది పేద విద్యార్థులకు తోడుగా ఉండాల్సినటువంటి ప్రభుత్వం, ప్రైవేటు కార్పొరేట్ పాఠశాల ఫీజులను దోపిడి అరికట్టడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. పేద విద్యార్థులు చదువుకోవడం ప్రభుత్వానికి ఇష్టం లేదా అని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఫీజు వసూళ్లు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోకపోతే పాఠశాలలపై దాడులు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్క నాగేశ్వరరావు, బీసీ యువజన సంఘం జిల్లా నాయకులు కొత్రపిడత సురేష్, బీసీ విద్యార్థి సంఘం పట్టణ నాయకులు ఉపేందర్, బీసీ యువజన సంఘం నాయకులు రమేష్, బిసి విద్యార్థి సంఘం పట్టణ నాయకులు ఉదయ్, రమేష్, కిరణ్, రామ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ వేగవంతంగా చేయాలి

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 12**
ధాన్యం సేకరణ ప్రక్రియ మరింత వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవోలు, సివిల్ సప్లై, వ్యవసాయ, మార్కెటింగ్, ట్రాన్స్పోర్ట్ , పోలీస్ , గ్రామీణాభివృద్ధి, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు,ఇతర శాఖల అధికారులతో గూగుల్ మీట్ సమావేశం నిర్వహించారు.మండలాల వారీగా ధాన్యం సేకరణ ప్రక్రియ ఎలా కొనసాగుతుందో అడిగి తెలుసుకున్నారు. రైస్ మిల్లులలో ఎంతమంది హమాలిలు ఉన్నారని , ఎన్ని లారీలు ఉన్నాయని తాసిల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ మరింత వేగంగా జరగాలని, అన్లోడింగ్ ప్రక్రియలో హమాలీల సంఖ్య పెంచుకోవాలని, లారీల సంఖ్యను పెంచాలని, లారీలు అందుబాటులో లేకుంటే డీసీఎంలు, ట్రాక్టర్లను కూడా అనుమతించాలని , అధికారులందరూ క్షేత్రస్థాయిలో ఉండాలని ,అకాల వర్షాలతో ధాన్యాన్ని కాపాడడానికి టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచు కోవాలనీ అధికారులను ఆదేశించారు. మిల్లర్లు అన్లోడింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి లారీలను అందుబాటులో ఉంచలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ అంబాదాస్ రాజేశ్వర్,ఆర్డీఓ రమాదేవి జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, సివిల్ సప్లై అధికారి నిత్యానంద్ , ట్రాన్స్ పోర్ట్ అధికారి వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ పంటను ప్రోత్సహించాలి

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**




**మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 12**
మెదక్ జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగును మరింత విస్తరిం చేందుకు అధికా రులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖ అధికా రులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్ లో ఆయిల్ ఫామ్ సాగు ప్రగతి పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..ఆయిల్ ఫామ్ సాగు రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఆదాయం పెంచే లక్ష్యంతో ఆయిల్ ఫామ్ సాగుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తక్కువ వ్యయంతో అధిక లాభాలు అందించే పంటగా ఆయిల్ ఫామ్ రైతులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. రైతులకు నాణ్యమైన మొక్కలు, ఎరువులు, సాంకేతిక సూచనలు అందించేలా వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.జిల్లాలో ఇప్పటివరకు సాగులోకి వచ్చిన ఆయిల్ ఫామ్ విస్తీర్ణం, కొత్తగా నమోదు చేసుకున్న రైతుల వివరాలు, నీటి వనరుల లభ్యత, డ్రిప్ సౌకర్యాల ఏర్పాటు వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.అలాగే ఆయిల్ ఫామ్ పంటపై రైతుల్లో మరింత అవగాహన పెంచేందుకు ప్రత్యేక శిబిరాలు, క్షేత్ర స్థాయి పర్యటనలు నిర్వహించాలని అధికారులకు తెలిపారు. సాగు ప్రారంభించిన రైతులకు సకాలంలో సబ్సిడీలు, సాంకేతిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రైతులు సంప్రదాయ పంటలతో పాటు వాణిజ్య పంటల వైపు దృష్టి సారిస్తే ఆర్థికంగా మరింత లాభపడతారని పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ సాగు ద్వారా దీర్ఘకాలిక ఆదాయం లభిస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దేవ్ కుమార్, ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్ వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యాన శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బండి భగీరథ్‌ను వెంటనే అరెస్టు చేయాలి

**బాధిత బాలికకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి డిమాండ్**

**కేసును నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి.**



**మెదక్ జిల్లా (మీడియాటుడ ప్రతినిధి: మే 12**
మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, బిఆర్ఎస్ పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడు బండి భగీరథ్‌ను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, బిఆర్ఎస్ పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు డిమాండ్ చేశారు.మంగళవారం మెదక్ పట్టణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. మైనర్ బాలికపై లైంగిక దాడి ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి భగీరథ్‌పై ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. కేసు దర్యాప్తులో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపించారు.చట్టం అధికార పార్టీకోలా, సామాన్య ప్రజలకోలా వేర్వేరుగా అమలవుతోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కలిసి కేసును నీరుగార్చే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆరోపించారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన బిఆర్ఎస్ కార్యకర్తలను వెంటనే అరెస్టు చేసే పోలీసులు, ఈ ఘటనలో మాత్రం స్పందించకపోవడం ఎందుకని ప్రశ్నించారు.దేశంలో మహిళల రక్షణ, బాలికల భద్రత గురించి పెద్ద ఎత్తున మాట్లాడే నాయకుల కుటుంబ సభ్యులే ఇలాంటి ఆరోపణలు ఎదు ర్కోవ డం దురదృష్టక రమని అన్నారు. చట్టం ముందు అందరూ సమానమేనని, సామాన్యుడైనా -- కేంద్ర మంత్రిపుత్రుడైనా ఒకే విధమైన న్యాయం జరగాలని స్పష్టం చేశారు.కేసులో ఆరోపణలు ఎదు ర్కొంటున్న వ్యక్తిని కాపాడేందుకు రాజకీయ ప్రభావం ఉపయోగిం చకూడదని హెచ్చరించారు. బండి సంజయ్ కుమార్ తన కుమారుడిని రక్షించేందుకు అధి కార ప్రభావాన్ని వినియో గిస్తున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కుమ్మక్కై కేసు దర్యాప్తును బలహీనపరిచే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.మహిళల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో పట్టణ పార్టీ కో కన్వీనర్లు గడ్డమీద కృష్ణగౌడ్, లింగారెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్ దీపక్ కుమార్, మాజీ కౌన్సిలర్ ఆర్కే. శ్రీనివాస్, నాయకులు ప్రభు రెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా సర్పంచ్‌లకు ప్రత్యేక వర్క్‌షాప్

**వికారాబాద్ మీడియా టుడే మే 12:-**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారోత్సవాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా మూడవ రోజు అయిన తేదీ 13-05-2026న నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి తెలిపారు.పూడూరు మండలానికి సంబంధించిన ఈ వర్క్‌షాప్ పరిగి నియోజకవర్గంలోని తుంకలుగడ్డ గ్రామంలో ఉన్న ఓగా బిఈడి కాలేజ్‌లో ఉదయం 9:30 గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి, విద్యా పురోగతి, ప్రజా భాగస్వామ్యం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు వంటి అంశాలపై ఈ వర్క్‌షాప్‌లో సమగ్ర




అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశానికి మండలంలోని గౌరవ సర్పంచ్‌లందరూ తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గ్రామస్థాయిలో ప్రజా పాలన కార్యక్రమాల సమర్థవంతమైన అమలు కోసం ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాల్లో విద్యా ప్రమాణాల మెరుగుదల, ప్రభుత్వ పథకాల విస్తరణలో సర్పంచ్‌ల పాత్ర ఎంతో కీలకమని అధికారులు తెలిపారు. ఈ వర్క్‌షాప్ ద్వారా గ్రామాల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చలు జరగనున్నాయని వెల్లడించారు.అందువల్ల మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు తేదీ 13-05-2026న ఉదయం 9:30 గంటలకు సూచించిన కార్యస్థలానికి సకాలంలో విచ్చేసి కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా మండల విద్యాధికారి విజ్ఞప్తి చేశారు

# కొనుగోళ్ల పై నిర్లక్ష్యం వహిస్తే
# అధికారులపై వెంటనే చర్యలు తీసుకుంటాం

**సీఎం రేవంత్ రెడ్డి- అవసరమైతే అన్ని ప్రైవేట్ గోదాములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలి**

**కొనుగోలు కేంద్రాల్లోనే నాణ్యత పరిశీలన పూర్తి చేసి వెంటనే రశీదులు ఇవ్వాలి**

**స్థానిక హమాలీలను 100 శాతం వినియోగించి ఎక్కడా కొరత రాకుండా చూడాలి**

**ఖాళీగా ఉన్న ట్రాక్టర్లు, డీసీఎంలు సహా అన్ని వాహనాలను రవాణాకు వినియోగించాలి**

**ధాన్యం కొనుగోళ్లపై వచ్చే ప్రతికూల వార్తలకు వెంటనే స్పందించాలి**

**జిల్లా కలెక్టర్లు కార్యాలయాలకు పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించాలి**

**మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి**




**మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 12**

ధాన్యం, మొక్కజొన్న పంట కొనుగోళ్లపై నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై వెంటనే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను హెచ్చరించారు.మంగళవారం మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్ల పై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి, దానసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మెదక్ ఐడీఓసీ నుండి పాల్గొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాలో ఉన్న ప్రతి ప్రైవేట్ గోదామును అవసరమైతే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని, అవసరమైన అన్ని చట్టాలను వినియోగించి నిల్వ సదుపాయాలను పెంచాలని సూచించారు. కమ్యూనిటీ హాళ్లు, రైతు బజార్లను తాత్కాలిక షెడ్లుగా వినియోగించాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీలు, ఉన్నత స్థాయి పోలీసు అధికారులు కొనుగోలు ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని, అవసరమైన వాహనాల ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని సూచించారు.జిల్లాలో స్థానిక హమాలీలను 100 శాతం వినియోగించుకునేలా కార్యాచరణ రూపొందించాలని, ఎక్కడా హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హమాలీలు అధిక మొత్తంలో డబ్బు డిమాండ్ చేస్తే వారి లైసెన్సులను రద్దు చేయాలని, అవసరమైన పోలీసు సహకారం తీసుకోవాలని స్పష్టం చేశారు. కొన్ని చోట్ల ధాన్యం రైస్ మిల్లులకు చేరిన తర్వాత రైతులకు రశీదులు ఇస్తుండటం వల్ల కోతలు జరుగుతున్నాయని, ఇది ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకూడదని సీఎం స్పష్టం చేశారు.కొనుగోలు కేంద్రాల్లోనే నాణ్యత పరిశీలన అనంతరం రైతులకు వెంటనే రశీదులు ఇవ్వాలని, రైస్ మిల్లుల వద్ద ఎలాంటి కోతలు ఉండకూడదని ఆదేశించారు. పంట రవాణా కోసం ఖాళీగా ఉన్న అన్ని వాహనాలు, ట్రాక్టర్లు, డీసీఎంలను పూర్తిస్థాయిలో వినియోగించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. తడిసిన ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ప్రతి రైస్ మిల్లుకు కొనుగోళ్ల పర్యవేక్షణ కోసం సమర్థవంతమైన అధికారిని నియమించాలని, ఆయా అధికారులు ప్రతి రోజూ నివేదికలు పంపించాలని సీఎం ఆదేశించారు. కొనుగోళ్ల వ్యవహారంపై జిల్లా కలెక్టర్లు పూర్తి బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు సాధారణ విధానాన్ని విడిచి మిషన్ మోడ్‌లో పని చేయాలని, కేవలం కార్యాలయాలకు పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించాలని సీఎం ఆదేశించారు.ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి పత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తలను జిల్లా కలెక్టర్లు వెంటనే స్పందించి పరిష్కరించాలని సీఎం ఆదేశించారు. రిజాయిండర్లు క్రమం తప్పకుండా మీడియాకు పంపించాలని సూచించారు. తప్పుడు వార్తలను ఎదుర్కోవడంలో కొంతమంది అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రతికూల వార్తలపై వెంటనే స్పందించాలని, ప్రతి రోజు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి కొనుగోళ్ల పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. కొనుగోళ్ల అంశాన్ని తేలికగా తీసుకునే అధికారులపై వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతిరోజూ వివిధ సమస్యలపై రైతులు రోడ్డెక్కుతున్న పరిస్థితి రావద్దని, రవాణా కోసం నిబంధనల ప్రకారం వాహనాలు ఇవ్వని ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీఎం ఆదేశించారు.పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ యాసంగి సీజన్‌లో తెలంగాణ ప్రభుత్వం రికార్డు స్థాయిలో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని మాత్రమే నిర్దేశించిందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 25 లక్షల 78 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు.ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద 11 లక్షల 52 వేల టన్నుల ధాన్యం పెండింగ్‌లో ఉందన్నారు. రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపుల కోసం ఇప్పటివరకు రూ. 3,873 కోట్లను బ్యాంకుల ద్వారా విడుదల చేసినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 18 కోట్ల 68 లక్షల గన్నీ సంచులను అందుబాటులో ఉంచామని, ఎటువంటి కొరత లేదని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్లు హమాలీలు, రవాణా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే ఫీడ్‌బ్యాక్ అందేలా వ్యవస్థ ఉండాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లు పూర్తి బాధ్యత తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్నీ సంచులు, హమాలీలు, రవాణా వాహనాల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు చెల్లింపులు వేగంగా జరిగేలా ట్యాబ్ ఎంట్రీలు వెంటనే పూర్తి చేయాలని సూచించారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, యాసంగి సీజన్‌లో భారీగా మొక్కజొన్న దిగుబడి వచ్చిందని, రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం, మొక్కజొన్న తెలంగాణలోకి రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. అవసరమైన బందోబస్తు, విజిలెన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాల సూచనలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ కొనుగోళ్ల వేగాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో పెద్ద ఎత్తున మొక్కజొన్న కొనుగోళ్లు జరుగుతున్నాయని తెలిపారు. రాబోయే ఒక నెల అత్యంత కీలకమని, రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. యాసంగి సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరిగి, ఎకరానికి సగటున 25 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందన్నారు. మొక్కజొన్న కొనుగోళ్ల కోసం రాష్ట్ర మంత్రివర్గం రూ. 4,178 కోట్లను ఆమోదించిందని తెలిపారు.ఇప్పటివరకు ప్రభుత్వం ద్వారా 8 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు జరగగా, ప్రభుత్వం కొనుగోళ్లు ప్రారంభించిన తర్వాత ప్రైవేట్ వ్యాపారులు కూడా అధిక ధరలకు మరో 6 లక్షల టన్నులు కొనుగోలు చేసినట్లు తెలిపారు. మొత్తం 14 లక్షల 90 వేల మెట్రిక్ టన్నుల నిల్వ అవసరం ఉండగా ఇప్పటికే 10 లక్షల టన్నుల నిల్వ సామర్థ్యాన్ని సిద్ధం చేసినట్లు చెప్పారు.అవసరమైన గన్నీ సంచులు అందుబాటులో ఉంచామని, అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా సరఫరాలో కొంత అంతరాయం ఉన్నప్పటికీ ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులు స్వయంగా గన్నీ సంచులు తీసుకువస్తే డీబీటీ ద్వారా చెల్లింపులు చేస్తున్నామని పేర్కొన్నారు.హమాలీలు, గన్నీ సంచులు, నిల్వ సామర్థ్యం అంశాలపై కలెక్టర్లతో నిరంతర సమన్వయం కొనసాగుతోందని తెలిపారు. హమాలీ చార్జీలను ఒక్కో సంచికి రూ. 8.50కు పెంచినట్లు చెప్పారు. అవసరమైన రవాణా వాహనాలను కూడా సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్,డి ఆర్ ఓ అంబాదాస్ రాజేశ్వర్,ఆర్డీఓ రమాదేవి జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, సివిల్ సప్లై అధికారి నిత్యానంద, ట్రాన్స్ పోర్ట్ అధికారి వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ విలేజ్‌గా రఘునాథపాలెంను అభివృద్ధి చేయాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ - కమ్యూనిటీ భవనాలపై కూడా సోలార్ రూఫ్‌టాప్‌లు ఏర్పాటు చేయాలి.**

**-సెన్సస్--2027 సిబ్బందికి ప్రజలు పూర్తి సహకారం అందించాలి.**

**-తప్పుడు సమాచారం ఇవ్వకుండా సరైన వివరాలు నమోదు చేయాలి.**

**-రఘునాథపాలెం గ్రామంలో సోలార్ మోడల్ ప్రాజెక్టును పరిశీలించిన జిల్లా కలెక్టర్.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

జిల్లాలో పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించే దిశగా రఘునాథపాలెం గ్రామాన్ని సోలార్ రూఫ్ టాప్ వ్యవస్థ కలిగిన పైలట్ గ్రామంగా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు.రఘునాథపాలెం గ్రామంలో అమలవుతున్న సోలార్ మోడల్ ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. గ్రామంలో ఏర్పాటు చేస్తున్న సోలార్ రూఫ్‌టాప్‌ల పురోగతిపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు .గ్రామంలో మొత్తం 1081 మంది గృహజ్యోతి లబ్ధిదారులు ఉన్నారని, వారిలో 821 ఇళ్లలో సోలార్ రూఫ్‌టాప్‌లు ఏర్పాటు చేయడానికి అనుకూల పరిస్థితులు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 110 ఇళ్లలో సోలార్ రూఫ్‌టాప్‌ల ఏర్పాటు పూర్తయిందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ రఘునాథపాలెంను భవిష్యత్తులో “సోలార్ విలేజ్”గా తీర్చిదిద్దుతామని తెలిపారు. ప్రతి ఇంటికి కనీసం 2 కిలోవాట్ల సామర్థ్యంతో సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. గ్రామంలోని కమ్యూనిటీ హాళ్లు, ప్రభుత్వ భవనాలు, ఇతర సామూహిక ప్రదేశాలపై కూడా సోలార్ రూఫ్‌టాప్‌లు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన అదనపు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. సోలార్ రూఫ్‌టాప్‌ల ద్వారా ఉత్పత్తి అయ్యే అదనపు విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.గ్రామంలో జరుగుతున్న సెన్సస్--2027 కార్యక్రమంపై కూడా కలెక్టర్ ఆరా తీశారు. జనగణన సిబ్బందికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రజలు సరైన సమాచారాన్ని అందించాలని, ఎటువంటి అపోహలకు లోనుకాకుండా తప్పుడు సమాచారం ఇవ్వవద్దని సూచించారు. జనగణన కారణంగా ఎలాంటి ప్రభుత్వ పథకాలు ప్రభావితం కావని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం తహసీల్దార్ శ్వేత, ఆర్ఐ వహీద్, సంబంధిత శాఖల అధికారులు, విద్యుత్ శాఖ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ సార్ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయండి

**- అద్దె ఇల్లు తీసుకుని బ్రతుకుతున్నాము.**



**తానూర్ మే 12 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**

తానూర్ మండలం ఏల్వాత్ గ్రామానికి చెందిన వాగ్మారే అంబుబాయి చాందు మట్టి ఇంట్లో వందల సంవత్సరాల నుంచి నివాసంఉంటున్నారు.వర్షం పడినప్పుడు ఎప్పుడూ ఇల్లు కూలిపోతుందో తెలియని పరిస్థితి ఉండే ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేసినప్పుడు స్థానిక పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయండి పాత ఇంట్లో ఉండలేక పోతున్నామని వారికి చెప్పగా వారు ఇంటికి వచ్చి వివరాలు అన్ని రాసుకున్నారు వాగ్మారే అంబుబాయి చాందు పంచాయతీ కార్యదర్శి వివరాలు రాసుకున్నరు మనకు ఇల్లు వస్తుంది అని నమ్మకంతో మార్క్ వేయడానికి ఖాళీ స్థలం కావాలి కాబట్టి నివాసం ఉంటున్న ఇల్లును కూల్చివేశాము అని వారు అన్నారు,అద్దె ఇల్లు తీసుకొని బతుకుతున్నామని అధికారులు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తే ఇల్లు కట్టుకొంటానాని అధికారులకు చేతులు జోడించి వేడుకుంటున్నారు

# హనుమాన్ జయంతి సందర్భంగా అన్నప్రసాదాల పంపిణీ

**కొత్తగూడెం ,మే 12 ( మీడియా టుడే):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం నియోజకవర్గంలోని సూపర్ బజార్ సెంటర్‌లో శ్రీ లలిత్ కంగన్ హాల్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.కార్యక్రమంలో నిర్వాహకులు దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ, హనుమంతుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేయడం దేవుడు ఇచ్చిన గొప్ప అవకాశమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పవన్, రాహుల్, వర్ధన్, మోహన్ రావు, మహిళలు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ పట్టణంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 12**



గో సముద్రం దగ్గర వెలిసిన శ్రీ పంచముఖి హనుమాన్ దేవాలయం నందు మంగళవారం నాడు హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయ అర్చకులు మధుసూదన చారి ఆధ్వర్యంలో ఉదయం నుండి స్వామివారికి పాలతో అభిషేకం నిర్వహించి, మహా అలంకరణ, హారతి ఇచ్చి ఆలయ ప్రాంగణంలో హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మెదక్ చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు ఉదయం నుండే వారు చేరి స్వామి వారి దర్శనం చేసుకున్నారు అనంతరం భక్తులకు మహా అన్నదాన వితరణ జరిగింది.

# కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులకు తీరని కష్టాలు
# నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి

**మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం (మీడియా టుడే) మే: 12**



నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత రెడ్డి మంగళ వారం నాడు మండల కేంద్ర మైన కౌడిపల్లి గ్రామంలోని 765 జాతీయ రహదారిపై రైతుల తో కలిసి ధర్నా, రాస్తారోకో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ రైతులు ఆరుకాలం కష్టించి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తరలిస్తే 30 నుండి 40 రోజుల వరకు తూకం వేయకుండా రైతుల ను అస్తవ్యస్తంగా బాధపెడుతుందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.తాను నియోజకవర్గంలోని 50 గ్రామాలు తిరిగి రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు కొనుగోలు కేంద్రాలలో నిర్వాహకులు రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆమె అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో త్వరితగతిన తూకం వేసి ధాన్యం కొనుగోలు చేసి సకాలంలో రైతులకు డబ్బులు వారి బ్యాంకు ఖాతాలో వేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ రైతు బాన్సువాడ మహిపాల్ రెడ్డి, మాజీ జెడ్పి రామా గౌడ్ ,పార్టీ నాయకులు ,ఆయా గ్రామాలకు చెందిన రైతులు, సర్పంచులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మైనారిటీ విద్యార్థుల ప్రవేశాల కోసం లక్కీ డిప్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు




సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ బాలుర విభాగం-1 లో ఈరోజు 5వ తరగతి నాన్ మైనారిటీ విద్యార్థుల ప్రవేశాల కోసం లక్కీ డిప్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రిన్సిపాల్ జి. రాములు సార్ ఆధ్వర్యంలో విజయవంతంగా సాగింది.ఈ కార్యక్రమానికి హెడ్ ఆఫీస్ నుండి ముఖ్య అతిథులుగా ఎంఎల్టీ కళాశాలల ఇన్‌చార్జ్ సుభాన్ సార్, డిస్ట్రిక్ట్ రీజినల్ లెవల్ కోఆర్డినేటర్ దివం బహుమతి మేడమ్ హాజరయ్యారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని లక్కీ డిప్ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ మరియు 10వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలంటే నాణ్యమైన విద్య ఎంతో అవసరమని అతిథులు పేర్కొన్నారు. చదువుతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం కూడా విద్యార్థుల విజయానికి కీలకమని తెలిపారు.అలాగే 5వ తరగతి మైనారిటీ విద్యార్థులతో పాటు ఇంటర్మీడియట్‌లో మైనారిటీ మరియు నాన్ మైనారిటీ సీఈసీ గ్రూప్ అడ్మిషన్ల కోసం తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో చదవడం ద్వారా ఉత్తమ విద్య, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, మంచి హాస్టల్ సౌకర్యాలు, డిజిటల్ లెర్నింగ్, క్రీడలు, పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ వంటి అనేక ప్రయోజనాలు విద్యార్థులకు లభిస్తాయని వివరించారు. తమ పిల్లల భవిష్యత్తు కోసం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులను కోరారు.నేటి పోటీ ప్రపంచంలో గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా ఉన్నత లక్ష్యాలు పెట్టుకుని కష్టపడి చదివితే డాక్టర్లు, ఇంజినీర్లు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు కావచ్చని ప్రోత్సహించారు.ప్రత్యేక అతిథులుగా విజిలెన్స్ అధికారులు ఎం.డి గౌస్ పాషా గారు, జగదీశ్వర్ రెడ్డి సార్ హాజరయ్యారు. అలాగే 5వ వార్డు కౌన్సిలర్ మహేష్ సార్, బాలికల విభాగం ప్రిన్సిపాల్ మంజుల మేడమ్, కాలేజ్ కోఆర్డినేటర్ సంజీవ్ నాయక్, విఠల్ రెడ్డి, పీడీ సంతోష్, పీఈటీ అజీజ్, అనంత్ రాజ్ పాల్గొన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపించి వారికి ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందించాలని అతిథులు సూచించారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# చెరువులో పడి ఇద్దరు చిన్నారులు మృతి

**- విట్టోలి గ్రామంలో విషాదచాయలు**

**- సెలవులు ఉన్నాయని బంధువులు ఇంటికి అతిథులుగా వచ్చి తిరిగి మృతి దేహాలుగా మారిన నిఖిల్ స్వరాజ్.**



**భైంసా మే 12 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:** చెరువులో పడి మృతి చెందిన ఘటన ముధోల్ మండలం విట్టోలి గ్రామంలో చోటుచేసుకుంది, కుటుంబం సభ్యులు గ్రామ ప్రజలు వివరాలు ప్రకారం విట్టోలి గ్రామానికి చెందిన గోండేకర్ బాలాజీ బంధువులు అయిన తానూర్ మండలం కోలూరు గ్రామానికి చెందిన గోవింద్,కొడుకు నిఖిల్ మహారాష్ట్ర నాదెండ్ కు చెందిన అనిత కొడుకు స్వరాజ్ ఇద్దరు కలసి వేసవి సెలవులలో గోండేకర్ బాలాజీ ఇంటికి వచ్చారు.నిఖిల్ స్వరాజ్ ఇద్దరు కలసి సోమవారం ఉదయం బయటికి ఆడుకుందాం అని సైకిల్ తీసుకొని ఊరిబయట ఉన్న చెరువు దగ్గర వెళ్ళారు.స్నానం చేద్దాం అని అనుకున్నారో లేదా కాలకృత్యాలు తీర్చుకోవ డానికి వెళ్ళినప్పుడు ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందవచ్చు అని అన్నారు. మధ్యాహ్నం అయి ఇంటికి రాకపోవడంతో కుటుంబం సభ్యులు చెరువు వద్ద చూసేసరికి చెరువు కట్ట వద్ద సైకిళ్లు చెరువు నీటిపై ఒక్కరి మృత దేహం తేలాడు ఉండడంతో గోండేకర్ బాలాజీ కుటుంబ సభ్యులకు కనిపించదని వెంటనే గ్రామ ప్రజలకు సమాచారం అందించారు.వెంటనే గ్రామ ప్రజలు కలిసి ముధోల్ ఎస్సై కు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం ఎలా జరిగింది అని దానిపై పరిశీలించారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృత దేహాలు శవ పరీక్షలు కోసం భైంసా ప్రభుత్వం ఆసుపత్రికి పంపించారు.శవ పరీక్షలు చేసి కుటుంబం సభ్యులకు అప్పగించారు. ఇద్దరు పిల్లలు ఒకేసారే చనిపోవడంతో విట్టోలి గ్రామంలో విషాదచాయలు అమలు కొన్నాయి, మృతి దేహాలు తల్లిదండ్రులు మీకు ఎప్పుడే నూరేళ్ళు నిండియా అని రోదనలు చూసినా గ్రామ ప్రజలకు కన్నీళ్లు ఆగలేదు.


# సరిహద్దు ప్రాంతాల్లో అక్రమ రవాణాపై ఉక్కుపాదం

**పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్**

**వికారాబాద్ మీడియా టుడే మే 12:-**

వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ పనితీరును మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దే దిశగా జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ ఈ రోజు పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి సమగ్ర తనిఖీలు నిర్వహించారు. స్టేషన్‌లోని పరిపాలనా వ్యవస్థ, రికార్డుల నిర్వహణ, సిబ్బంది విధుల నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు ముందుగా పోలీస్ స్టేషన్ ఆవరణ, పరిసర ప్రాంతాల పరిశుభ్రతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఎస్‌హెచ్‌ఓ గది, రిసెప్షన్ సెంటర్, రైటర్స్ రూమ్, లాకప్ గదులు, మహిళా మరియు పురుషుల బ్యారక్‌లు, వాష్‌రూమ్‌లను క్షుణ్ణంగా తనిఖీ చేసి నిర్వహణపై ఆరా తీశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు అధికారులు మర్యాదపూర్వకంగా స్పందించి, వారి సమస్యలను వేగంగా పరిష్కరించే విధంగా పనిచేయాలని సూచించారు.స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసుల రికార్డులు, ఫైళ్లు, ఖీ×= రిజిస్టర్లు, ఇతర పరిపాలనా పత్రాలను స్వయంగా పరిశీలించిన ఎస్పీ గారు, రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ పారదర్శకతతో నిర్వహించాలని ఆదేశించారు. ముఖ్యంగా 'డైల్ 100' ద్వారా వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి బాధితులకు భరోసా కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రిసెప్షన్ అధికారులు, బ్లూ కోల్ట్స్ సిబ్బంది, సెక్షన్ హెడ్ కానిస్టేబుళ్లు, మహిళా పోలీస్ సిబ్బందితో ఎస్పీ గారు ప్రత్యేకంగా సమావేశమై వారి విధుల నిర్వహణ, ప్రజలతో వ్యవహరించే తీరు, స్పందన సమయాలపై దిశానిర్దేశం చేశారు. విధుల్లో సమన్వయం, క్రమశిక్షణ పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అలాగే పని ఒత్తిడి లేకుండా సిబ్బందికి అనుకూల వాతావరణం కల్పించే బాధ్యత ఎస్‌హెచ్ ఓలపై ఉంటుందని తెలిపారు.





పెద్దేముల్ ప్రాంతం కర్ణాటక రాష్ట్ర సరిహద్దుకు సమీపంలో ఉండటంతో అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ హెచ్చరించారు. ముఖ్యంగా వరి అక్రమ రవాణా, బక్రీద్ పర్వదినం సందర్భంగా కర్ణాటక సరిహద్దుల నుండి జరిగే అక్రమ పశువుల రవాణా, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టేం దుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రాంతంలో నమోద వుతున్న నేరాల సరళిని విశ్లేషించి ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నేర నియంత్రణ సాధ్యమవుతుందని ఎస్పీ పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న దొంగతనం కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, సీసీ కెమెరాలు, సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ ఆధారాల సహాయంతో నిందితులను త్వరగా గుర్తించి అరెస్టు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని ఎస్పీ గారు సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్దేముల్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్ తో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యానికి యోగా ఎంతో అవసరం

**ప్రొఫెసర్ జాన్ మిల్టన్ - ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచనలు**



**భద్రాచలం ,మే 12( మీడియా టుడే):** విద్యార్థులు ప్రతిరోజూ క్రమం తప్పకు ండా యోగా, మెడిటేషన్ చేయడం ద్వారా మానసిక ఒత్తిడిని అధిగమించి ఆరోగ్యవం తమైన జీవితాన్ని గడపవచ్చని భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్ సూచించారు. మంగళవారం కళాశాల సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రెండో రోజు యోగా, మెడిటేషన్‌పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు మానసికంగా ఉల్లాసంగా ఉండటానికి, శారీరక--మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఆరోగ్య సూత్రాలను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు.కళాశాల యోగా అండ్ మెడిటేషన్ ఇన్‌స్ట్రక్టర్ డాక్టర్ నాగ సమీర మాట్లాడుతూ "ఆరోగ్యమే మహాభాగ్యం" అని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. మంచి ఆరోగ్యం ఉంటేనే మంచి ఆలోచనలు పెంపొందుతాయని, విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులతో మెడిటేషన్, పలు యోగాసనాలు చేయించి వాటి ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితుడికి అండగా నిలిచిన యువ నాయకుడు డాక్టర్ టీ. రితిక్ రెడ్డి

**మానవత్వం చాటుకుంటూ ఆసుపత్రికి తరలింపు - స్థానికుల ప్రశంసలు**

**పరిగి మీడియా టుడే మే 12:-**

ప్రమాదంలో గాయపడిన ఓ వ్యక్తికి సకాలంలో సహాయం అందిస్తూ మానవత్వాన్ని చాటుకున్నారు యువ నాయకులు, పీసీసీ మెంబర్ డాక్టర్ టీ. రితిక్ రెడ్డి గారు. పరిగి -- షాద్‌నగర్ ప్రధాన రహదారిలోని సుగుణ స్టీల్ ఫ్యాక్టరీ సమీపంలో జరిగిన ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది.వివరాల్లోకి వెళితే, బైక్‌పై ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి అనుకోకుండా అదుపుతప్పి రోడ్డుపై పడిపోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అదే సమయంలో ఆ మార్గంలో వెళ్తున్న యువ నాయకులు డాక్టర్ టీ. రితిక్ రెడ్డి గారు ప్రమాదాన్ని గమనించి వెంటనే స్పందించారు. కారు ఆపి స్వయంగా కిందికి దిగిన ఆయన బాధితుడి పరిస్థితిని పరిశీలించి ధైర్యం చెప్పారు.అక్కడే ఉన్న స్థానికులతో కలిసి గాయపడిన వ్యక్తికి ప్రథమ చికిత్స అందించేలా చర్యలు తీసుకున్నారు. అనంతరం ఆలస్యం చేయకుండా తన వాహనంలోనే బాధితుడిని పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య సేవలు అందేలా చూడటం విశేషం. ప్రమాద సమయంలో చాలా మంది చూస్తూ వెళ్లిపోయినా, డాక్టర్ రితిక్ రెడ్డి గారు చూపిన స్పందన అందరినీ ఆకట్టుకుంది.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ, రాజకీయ నాయకులు ప్రజల సమస్యలపై స్పందించడమే కాకుండా ఇలాంటి అత్యవసర పరిస్థితుల్లో మానవత్వంతో ముందుకు రావడం అభినందనీయమన్నారు. యువ నాయకుడు డాక్టర్ టీ. రితిక్ రెడ్డి గారు చేసిన సేవ నిజమైన సామాజిక బాధ్యతకు నిదర్శనమని కొనియాడారు .ప్రజల ప్రాణాలు అత్యంత విలువైనవని, ప్రమాద సమయంలో వెంటనే స్పందిస్తే ప్రాణాలు కాపాడవచ్చని డాక్టర్ రితిక్ రెడ్డి గారు తెలిపారు.



ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని, ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు సహాయం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ ఘటనతో డాక్టర్ టీ. రితిక్ రెడ్డి గారి సేవాభావం, మానవత్వం మరోసారి ప్రజల ప్రశంసలు అందుకుంది.

# రంగుల చిలకకు శస్త్ర చికిత్సతో గుడ్డు తొలగింపు

**ప్రేమ పక్షుల్లో గుడ్డు చిక్కుకోవడం అత్యవసర పరిస్థితే - డా పి పెంటయ్య అసిస్టెంట్ డైరెక్టర్**

**కోదాడ, మే 12 (మీడియా టుడే)-:**

కోదాడ పట్టణం ప్రాంతీయ పశువైద్యశాలలో గుడ్డు పెట్టలేక సతమవుతున్న ప్రేమ పక్షికి శస్త్రచికిత్స నిర్వహించి గుడ్డు బైటకు తీసిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య. అనంతరం మాట్లాడుతూ రంగుల చిలకలు, ప్రేమ పక్షులు, లవ్ బర్డ్స్ అని రకరకాలుగా ముద్దుగా పిల్చుకునే ఈ అతి చిన్న అందమైన పక్షులు మనుష్యులతో త్వరగా మమేకమై ఉండే లక్షణం ఉండడంతో అనాది నుండి ఆసక్తి గలవారు ప్రేమతో ఇళ్లలో పెంచుతున్నారు. వీటికి మేతగా కేవలం గింజలను మాత్రమే వేయడం తో కాల్షియం, విటమిన్ డి 3 మరియు ఇతర మూలకాల లోపం వలన గుడ్డు తయారయ్యాక బైటకు రాకుండా లోపలే ఉండి, ఆయాసం నొప్పులతో బాధపడుతూ మేత తినకుండా నీరసిస్తుంది.



సకాలంలో స్పందించకపోతే మరణం కూడా సంభవిస్తుంది అన్నారు. రంగుల చిలకలు పెంచే వారు విదిగా కాల్సియం, బహుళ విటమిన్స్, ఖనిజలవన మిశ్రమాలు ఇవ్వాలని , తక్షణ శక్తికి ఎలక్ట్రోలైట్స్ ఇచ్చి సకాలంలో గుడ్డు పెట్టకపోతే పశు వైద్యులను సంప్రదించి చిలకలను రక్షించుకోవాలని సూచించారు. శస్త్ర చికిత్సలో సిబ్బంది రాజు, చంద్రకళ, రమేష్ పాల్గొన్నారు.

## 13 మందితో పాస్టర్ నూతన ఫెలోషిప్ ఏర్పాటు

**నేలకొండపల్లి మండలం మీడియా టుడే ఖమ్మం ఆర్సి**



ఖమ్మం : జిల్లా లోని నేలకొం దపల్లి మండలం లో పాస్టర్స్ న్యూ లైఫ్ పాస్టర్స్ ఫెలోషిప్ గా నూతన ఫెలోషిప్ ఏర్పాటు చేశారు. కొన్ని అనివార్య కారణముల వలన రెండో ఫెలోషిప్ గా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ఫెలోషిప్ నూతన నూతన కమిటీకి అధ్యక్షులుగా పాస్టర్ ఎలియాజర్, సెక్రటరీ గా పాస్టర్ సుదర్శన్, ట్రెజరర్‌గా ఎ జి.రత్నం, వైస్ ప్రెసిడెంట్ గా పాస్టర్ ప్రశాంత్, జాయింట్ సెక్రటరీ గా పాస్టర్ ఆదామ్, గౌరవ సలహాదారులుగా పాస్టర్ పాల్ వెంకన్న, పాస్టర్ సతీష్, ప్రచార కార్యదర్శి గా పాస్టర్ అంద్రూస్, ఈసీ మెంబెర్స్ గా పాస్టర్ ఎస్ కె.మోషే, పాస్టర్ జేమ్స్, తదితర వారితో నూతన ఫెలోషిప్ ఏర్పాటు చేయడం జరిగినది. కమిటీ అధ్యక్షులు పాస్టర్ ఎలియాజర్, కమిటీ సెక్రటరీ పాస్టర్ సుదర్శన్ మాట్లాడుతూ... మన నూతన కమిటీలో ఎలాంటి ఇబ్బందులు, ఎలాంటి లోపాలు తలెత్తకుండా ప్రేమతో , సమన్వయంతో దేవుని పరిచర్యను కొనసాగిస్తూ, కమిటీని ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. కమిటీలోకి చేరాలి అనుకునే వారిని ప్రేమతో ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ కమిటీ అంచెలంచెలుగా దేవుని ప్రేమలో ఎదగాలని కోరుకుంటున్నామన్నారు.

## మనసు నిండుగా ఆరోగ్యానికి అండగా

**సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే "వీర్ల పల్లి శంకర్"**

**ఆరోగ్య బాధితులకు సర్కారు అండగా ఉంటుందన్న ఎమ్మెల్యే**

**షాద్ నగర్ అసెంబ్లీ వ్యాప్తంగా 83 చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే**

**షాద్‌నగర్ మీడియా టుడే ప్రతినిధి మే11**



మనసు నిండుగా.. ఆరోగ్యానికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిరుపేద అనారోగ్య బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులను ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడి పెద్ద పెద్ద ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకోవడానికి ఇబ్బంది పడే నిరుపేదల కోసం ప్రభుత్వం సీఎం సహాయ నిధిని పెద్ద ఎత్తున అందజేస్తుందని వెల్లడించారు. ఇందులో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా 83 చెక్కులు ఈ సందర్భంగా ఆయన అందజేశారు. ఫరూక్ నగర్ మండల లబ్ధిదారులకు 24, కొత్తూరు మండలానికి 14, కొందరుకు మండలానికి 10, కేశంపేట మండలానికి 14, నందిగామ మండలానికి నాలుగు, జిల్లేడు కూడా మండలానికి నాలుగు చెక్కులతో పాటు, షాద్నగర్ మున్సిపాలిటీ కి సంబంధించి 13 చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు..

## ఆంజనేయ స్వామి దయతో ప్రజలందరూ చల్లగా ఉండాలి

**గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా**

**ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన సర్పంచ్ దయానంద్ గుప్తా**

**కొత్తూర్ మే 12 (మీడియా టుడే ప్రతినిధి మే12)**



ఆంజనేయ స్వామి దయతో ప్రజలందరూ చల్లగా ఉండాలని గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా అన్నారు. హనుమాన్ జయంతిని పురస్కరిం చుకొని కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామంలో హనుమాన్ దేవాలయంలో సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పిఎస్సీఎస్ చైర్మన్ పద్మారావు,మాజీ సర్పంచ్ బ్యాగరి సత్తయ్య,మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సిద్దు గౌడ్,వార్డ్ సభ్యులు గట్టు లక్ష్మి చంద్రయ్య,అరవింద్ గౌడ్,దేవేందర్,గ్రామస్తులు మల్లేష్,గుండు కుమార్,గుండు బాలయ్య,ఉప్పాల రాజు, బాగారి పోచయ్య, మధుసూదన్ రెడ్డి, కుమార్ గౌడ్,ఉప్పల రాజు,కాంత రెడ్డి,బిజెపి నాయకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలుమెదక్ పట్టణంలో

**పలు హనుమాన్ దేవాలయాల్లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు.**



**మెదక్ జిల్లా (మీడియాటుడే) మే 12**

మెదక్ పట్టణంలో పలు హనుమాన్ దేవాలయాల్లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించ బడ్డాయి. ఉదయం నుండే పట్టణంలోని జమ్మికుంటలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలలో అభిషేకం,అర్చన, అలంకరణ, మహా హారతి,హోమం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని హనుమాన్ చాలీసా పారాయణ చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గురువారం బాసర జ్ఞాన సరస్వతి హుండీ లెక్కింపు

**బాసర మే 12 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**

బాసర గ్రామంలో ఉన్న జ్ఞాన సరస్వతి ఆలయం సంబధించిన హుండీ లెక్కింపు గురువారం ఉదయం 9 గంటలకు ఉంటుందని ఆలయ అధికారులు ప్రెస్ నోట్ మంగళవారం విడుదల చేశారు.

# హోంగార్డు వెంకటయ్య మృతికి సంతాపం తెలిపిన డాక్టర్ టి. రితిక్ రెడ్డి

**కుటుంబ సభ్యులకు పరామర్శ**

**- అండగా ఉంటామని భరోసా**



**పరిగి మీడియా టుడే మే 12:-** దోమ మండలంలోని బాస్‌పల్లి గ్రామానికి చెందిన హోంగార్డు తలారి వెంకటయ్య ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. ఈ విషయం తెలుసుకున్న యువ నాయకులు, టీపీసీసీ మెంబర్ డాక్టర్ టి. రితిక్ రెడ్డి వెంటనే వెంకటయ్య గారి నివాసానికి చేరుకుని ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటయ్య కుటుంబ సభ్యులను కలిసి వారి ఆవేదనను తెలుసుకుని పరామర్శించారు. కుటుంబ సభ్యులు తీవ్ర మనోవేదనలో ఉండటంతో వారికి ధైర్యం చెబుతూ ఓదార్చారు. ఇలాంటి విషాదకర సంఘటన జరగడం చాలా బాధాకరమని, కుటుంబ సభ్యులు మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని సూచించారు. వెంకటయ్య హోంగార్డుగా విధులు నిర్వహిస్తూ ఎంతో కష్టపడి కుటుంబాన్ని పోషించారని, ఆయన మృతి తీరని లోటని డాక్టర్ రితిక్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం విధులు నిర్వహించే సిబ్బంది ఎదుర్కొనే మానసిక ఒత్తిడి, కుటుంబ పరిస్థితులు వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని డాక్టర్ టి. రితిక్ రెడ్డి భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ముందుకు సాగాలని, వెంకటయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. స్థానిక ప్రజలు మాట్లాడుతూ, విషాద సమయంలో కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజల కష్టసుఖాల్లో ముందుండే నాయకుడిగా డాక్టర్ రితిక్ రెడ్డి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారని కొనియాడారు.

# హనుమాన్ జయంతి ప్రత్యేక పూజలు

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా: కీసర మే 12**



మంగళవారం హనుమాన్ జయంతి పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ ఆంజనేయ స్వామి వారికి ఉదయం పంచామృత నవ కలిశాభిషేకం, మన్యసూక్త పారాయణం వివిధ రకాల పుష్పాలు తమలపాకులతో అర్చన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ఢ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ గౌడ్, ధర్మకర్త శ్రీహరి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై చీత ఫోర్స్ మెరుపు దాడులు

**-రెండు భారీ లారీలు పట్టివేత, పోలీస్ కమీషనర్ వెల్లడి**



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 12**

మంగళవారం నాడు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు జిల్లాలో అక్రమ ఇసుక రవాణా, మైనింగ్ కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా సి.సి.ఎస్ ఏసీపీ ఇన్‌చార్జ్ మస్తాన్ అలీ ఆధ్వర్యంలో చీత ఫోర్స్ సిబ్బంది నిత్యం ప్రత్యేక నిఘా నిర్వహిస్తూ ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నారు. మోర్తాడ్ పోలీస్ స్టేషన్ పరిధి ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చీత ఫోర్స్ బృందం విస్తృత తనిఖీలు నిర్వహించింది. రహస్య సమాచారం మేరకు అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇసుక లారీలను గుర్తించిన పోలీసులు వెంటనే వాటిని అడ్డుకుని తనిఖీ చేశారు. తనిఖీల్లో రెండు 14 టైర్ల భారీ వాహనాల్లో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు, రవాణా పత్రాలు లేదా మైనింగ్ కు సంబంధిత పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు గుర్తించారు. దీంతో వెంటనే వాహనాలను స్వాధీనం చేసుకుని, డ్రైవర్లు సంబంధిత వ్యక్తుల వివరాలను నమోదు చేశారు. పట్టుబడిన లారీలను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం సంబంధిత మోర్తాడ్, ఆర్మూర్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లకు అప్పగించారు. కేసు నమోదు చేసి , ఇసుక ఎక్కడి నుండి తరలిస్తున్నారు. దీనికి సంబంధించిన వ్యక్తులు ఎవరు ఉన్నారు. అనే కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. అక్రమ ఇసుక రవాణా వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం వాటిల్లడమే కాకుండా నదీ పరివాహక ప్రాంతాలు దెబ్బతిని పర్యావరణ సమతుల్యతకు ముప్పు ఏర్పడుతోందని అధికారులు తెలిపారు. అనధికారికంగా ఇసుక తవ్వకాలు జరగడం వల్ల భూగర్భ జలాల స్థాయి తగ్గిపోవడం, వ్యవసాయ భూములపై ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ జిల్లాలో అక్రమ మైనింగ్, ఇసుక రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టామని, ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాత్రి వేళల్లో కూడా ప్రత్యేక బృందాలతో చెక్‌పోస్టులు , ప్రధాన రహదారులు గ్రామీణ మార్గాల్లో తనిఖీలు మరింత ముమ్మరం చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నట్లు గమనించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పోలీస్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు.

# అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న రౌతు సంకేపల్లి

**సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ -ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు**



**ఆసిఫాబాద్ (మీడియా టుడే) మే 12**

ఆసిఫాబాద్ జిల్లా పరిధిలోని రౌతు సంకేపల్లి గ్రామం గత 8 నెలలుగా రాష్ట్ర గవర్నర్ మార్గదర్శకత్వంలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని సమగ్ర గిరిజనా భివృద్ధి సంస్థ - ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు అన్నారు. మంగళవారం ప్రాజెక్టు అధికారి రౌతు సంకేపల్లి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి కట్టుబడి పని చేస్తుందని, ఈ క్రమంలో గ్రామస్తుల వినతి మేరకు రాష్ట్ర గవర్నర్ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలపై మార్గదర్శకం చేశారని తెలిపారు. భూమి, పట్టాలు, త్రాగునీరు, రహదారులు, వ్యవసాయానికి సంబంధించిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంలో గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలోని అటవీ భూములపై హక్కులు కలిగి ఉన్న రైతులు మరణించిన సందర్భాలలో వారి కుటుంబ సభ్యుల పేర్లకు ఆ పట్టాలను మ్యూటేషన్ చేసి వారసత్వ హక్కులు కల్పించాలని, సంవత్సరాలుగా ప్రభుత్వ భూములలో సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న పేద, గిరిజన కుటుంబాలకు నిబంధనల ప్రకారం భూ పట్టాలు మంజూరు చేసి శాశ్వత హక్కులు కల్పించాలని, అటవీ భూములపై పట్టాలు ఉన్నప్పటికీ, అటవీ శాఖ అధికారుల ఆంక్షల వల్ల రైతులు వ్యవసాయ పనులు చేసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతులు తమ భూములలో స్వేచ్ఛగా సాగు చేసుకునేలా సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. గ్రామంలోని మౌలిక సదుపాయాల సమస్యలను అధికారి దృష్టికి తీసుకువస్తూ కొలం గూడ ప్రాంతంలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, పరిష్కరించాలని కోరారు. గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టి రాకపోకలు సులభతరం చేయాలని, వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాలని కోరారు. గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి పూర్తి సహకారం అందిస్తామని గ్రామ పెద్దలు తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలను రాష్ట్ర గవర్నర్ గారు ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకుని తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం రెబ్బెన మండలం గోలేటి గ్రామంలోని కొలం గూడ మల్టీపర్పస్ సెంటర్‌ను సందర్శించి సౌకర్యాలు, నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను స్వయంగా తెలుసుకుని త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జ్ఞయంతి వేడుకలు

**నడిగూడెం, మే 12(మీడియా 3)**



స్థానిక శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం హనుమాన్ జ్ఞయంతి వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పంచామృత ఫలరసాలతో స్వామి వారికి అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. ఆ తర్వాత 11వేల తమలపాకులతో ఆకు పూజ, 1000 అరటి పండ్లతో పూజా కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలయ అర్చకులు రాజశేఖర్ శర్మ, ఎస్ ఎన్ మూర్తి లు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. హనుమాన్ జ్ఞయంతి ప్రాధాన్యతను ఆకు పూజ ప్రాముఖ్యతను భక్తులకు వివరించారు. అంగరంగ వైభవంగా జయంతి వేడుకలు జరిగాయి. ఉదయాన్నే భక్తులు ఆలయానికి వచ్చారు. ఆకు పూజ, అభిషేకాలు, అరటి పండ్లతో నిర్వహించిన పూజా కార్యక్రమాన్ని కనుల విందుగా తిలకించి భగవంతుని కృపకు పాత్రులయ్యారు. తీర్థ ప్రసాదాల వినియోగం అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు ఆలయ కమిటీ సభ్యులు చేశారు. మంగళవారం రోజు హనుమాన్ జయంతి రావడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పందిరి వెంకటరెడ్డి, కార్యదర్శి మేకల వీరబాబు, సర్పంచ్ దున్నా శ్రీనివాస్, ఉపసర్పంచ్ ఎలుగూరి నాగరాజు, ఆలయ కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గుండు పాపయ్య వినీత దంపతులు, యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామ వీధుల గుండా స్వామి వారి ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలు

**నేటి నుండి అడ్వాన్స్ ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలకు సర్వం సిద్ధం**

**నడిగూడెం, మే 12(మీడియా టుడే ):-**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు మండల కేంద్రంలోని కొల్లు లక్ష్మీ నరసమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు మంగళవారం నిర్వహించారు. విద్యా వారత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగామండల అభివృద్ధి అధికారి మల్సూర్ నాయక్ తో కలిసి కళాశాల ప్రిన్సిపల్ విజయ నాయక్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, రాష్ట్ర గేయం జయ జయహే తెలంగాణ ఆలపించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రమశిక్షణ నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ విజయ నాయక్ మాట్లాడుతూ బుధవారం నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. మంగళవారం విద్యార్థు లకు హాల్ టికెట్లు పంపిణీ చేశారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనవ్వకుండా ప్రశాంతమైన వాతావ రణంలో పరీక్షలు రాయాలని సూచిం చారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తప్పక హాల్ టికెట్, పెన్ను, ప్యాడ్లు, తెచ్చుకో వాలని సూచిం చారు. ఈ కార్యక్ర మంలో కళాశాల లెక్చరర్స్ ఈశ్వరస్, శ్రీనివాస్, రజిత, కళాశాల సిబ్బంది రాములు ,ఉపేందర్ , తదితరులు పాల్గొన్నారు



# సోలార్ విలేజ్ గా రఘునాథపాలెంను అభివృద్ధి చేయాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ -కమ్యూనిటీ భవనాలపై కూడా సోలార్ రూఫ్‌టాప్‌లు ఏర్పాటు చేయాలి**

**-సెన్సస్--2027 సిబ్బందికి ప్రజలు పూర్తి సహకారం అందించాలి**

**-తప్పుడు సమాచారం ఇవ్వకుండా సరైన వివరాలు నమోదు చేయాలి**

**-రఘునాథపాలెం గ్రామంలో సోలార్ మోడల్ ప్రాజెక్టును పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

జిల్లాలో పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించే దిశగా రఘునాథపాలెం గ్రామాన్ని సోలార్ రూఫ్ టాప్ వ్యవస్థ కలిగిన పైలట్ గ్రామంగా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. రఘునాథపాలెం గ్రామంలో అమలవుతున్న సోలార్ మోడల్ ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. గ్రామంలో ఏర్పాటు చేస్తున్న సోలార్ రూఫ్‌టాప్‌ల పురోగతిపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మొత్తం 1081 మంది గృహజ్యోతి లబ్ధిదారులు ఉన్నారని, వారిలో 821 ఇళ్లలో సోలార్ రూఫ్‌టాప్‌లు ఏర్పాటు చేయడానికి అనుకూల పరిస్థితులు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 110 ఇళ్లలో సోలార్ రూఫ్‌టాప్‌ల ఏర్పాటు పూర్తయిందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రఘునాథపాలెంను భవిష్యత్తులో “సోలార్ విలేజ్”గా తీర్చిదిద్దుతామని తెలిపారు. ప్రతి ఇంటికి కనీసం 2 కిలోవాట్ల సామర్థ్యంతో సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. గ్రామంలోని కమ్యూనిటీ హాళ్లు, ప్రభుత్వ భవనాలు, ఇతర సామూహిక ప్రదేశాలపై కూడా సోలార్ రూఫ్‌టాప్‌లు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన అదనపు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. సోలార్ రూఫ్‌టాప్‌ల ద్వారా ఉత్పత్తి అయ్యే అదనపు విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గ్రామంలో జరుగుతున్న సెన్సస్--2027 కార్యక్రమంపై కూడా కలెక్టర్ ఆరా తీశారు. జనగణన సిబ్బందికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రజలు సరైన సమాచారాన్ని అందించాలని, ఎటువంటి అపోహలకు లోనుకాకుండా తప్పుడు సమాచారం ఇవ్వవద్దని సూచించారు. జనగణన కారణంగా ఎలాంటి ప్రభుత్వ పథకాలు ప్రభావితం కావని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం తహసీల్దార్ శ్వేత, ఆర్ఐ వహీద్, సంబంధిత శాఖల అధికారులు, విద్యుత్ శాఖ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మొగుళ్ళపల్లి మార్కెట్ గోదాంను సందర్శించిన ఎమ్మెల్యే జి ఎస్ ఆర్

**భూపాలపల్లి/మొగుళ్ళపల్లి మీడియా టుడే మే 12**



మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని మంగళవారం మార్కెట్ గోదాంను సందర్శించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఈ సందర్భంగా నియోజకవర్గంలోని రైతులు పండించిన మొక్కజొన్న ధాన్యం రవాణా, నిల్వ, హమాలీ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే ఫోన్ లో మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మొక్కజొన్న దిగుబడులను సరైన సమయంలో తరలించి నిల్వ చేసేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు నష్టం వాటిల్లకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. హమాలీ చార్జీలు, రవాణా సమస్యలు, గోదాంల సామర్థ్యం వంటి అంశాలను ప్రత్యేకంగా పరిశీలించి రైతులకు ఎటువంటి ఆలస్యం లేకుండా సేవలు అందించాలని కోరారు. రైతుల కష్టానికి తగిన గిట్టుబాటు ధర లభించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంట చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి , వైస్ చైర్మన్ ఎండి రఫీ ,స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు

# రీ సర్వే ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**-ప్రతి రైతుకు పూర్తి అవగాహన కల్పించి రీ సర్వే చేయాలి**

**-ప్రభుత్వ భూములు, రహదారులు, ప్రజా స్థలాల వివరాలు కోఆర్డినేట్లతో నమోదు చేయాలి.**

**-రోజుకు ప్రతి బృందం 50 నుండి 70 ఎకరాల వరకు రీ సర్వే పూర్తి చేయాలి.**

**-సర్వే వివరాల డేటా ఎంట్రీ, మ్యాప్ తయారీ సమాంతరంగా కొనసాగాలి.**

**-తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో చేస్తున్న రీ సర్వే అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** రీ సర్వే ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో జరుగుతున్న రీ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం పరిశీలించి రీ సర్వే నిర్వహిస్తున్న అధికారులను కలిసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ కాకరవాయి గ్రామంలో ఆర్ఎస్ఆర్ పట్టా విస్తీర్ణ సమస్యలు ఉన్నందున వాటి పరిష్కారం కోసం రీ సర్వే చేపడుతున్నామని, భూ వివాదాల పరిష్కారం, భూ రికార్డుల నవీకరణ లక్ష్యంగా రీ సర్వే చేపట్టి, భూముల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయనున్నట్లు చెప్పారు.రైతు వేదికను కేంద్రంగా చేసుకుని అక్కడే కంప్యూటర్ ఏర్పాటు చేసి భూ వివరాలను నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో రీ సర్వే నిర్వహణ కోసం ఐదు బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి బృందంలో ఒక సర్వేయర్, జీపీవోలు ఉంటారని చెప్పారు.రీ సర్వే ప్రక్రియలో ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు, జీవో ప్రకారం విధి విధానాలు అమలు చేయాలని ఆదేశించారు. మొదట ఫారం-6 ఇవ్వాలని, అనంతరం 15 రోజుల గడువు పాటించిన తరువాతే తదుపరి ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. నిబంధనల ప్రకారం పూర్తి ప్రక్రియను గుర్తించి అమలు చేయాలని సూచించారు. ఇందుకోసం ఎస్ఓపీ సిద్ధం చేసుకుని దశలవారీ విధానాన్ని ఖచ్చితంగా అనుసరించాలని తెలిపారు.గ్రామంలోని అన్ని రహదారులు, ప్రజా స్థలాలు, ప్రభుత్వ భూములు, ప్రభుత్వ సంస్థల భూముల వివరాలను కోఆర్డినేట్లతో సహా ఖచ్చితంగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూముల వివరాలను స్పష్టంగా పంచనామా చేసి నమోదు చేయాలని సూచించారు.ప్రతి బృందం రోజుకు 50 నుంచి 70 ఎకరాల వరకు రీ సర్వే పూర్తి చేయాలని, ఐదు బృందాలు కలిసి రోజుకు సుమారు 250 నుంచి 300 ఎకరాల వరకు సర్వే నిర్వహించాలని కలెక్టర్ లక్ష్యాలను నిర్దేశించారు. ప్రతిరోజూ ఉదయం 7 గంటలకే బృందాలు క్షేత్రస్థాయిలో పని ప్రారంభించాలని ఆదేశించారు. ప్రతి రైతు పేరు, భూ విస్తీర్ణం, పూర్తి వివరాలు సేకరించి నమోదు చేయాలని సూచించారు. ప్రతిరోజూ సర్వే నివేదికలు సమర్పించాలని, సర్వే వివరాల డేటా ఎంట్రీ, మ్యాప్ తయారీ ప్రక్రియ సమాంతరంగా కొనసాగాలని తెలిపారు.ఈ గ్రామంలో ఆర్ఎస్ఆర్ పట్టా విస్తీర్ణ సమస్యలు ఉన్నందున వాటి పరిష్కారం కోసం రీ సర్వే చేపడుతున్నామని తెలిపారు. రీ సర్వే ద్వారా ఎవరూ తమ భూమి విస్తీర్ణాన్ని కోల్పోరని స్పష్టం చేశారు.ప్రస్తుతం గ్రామంలో సర్వే నంబర్ల విషయంలో ఉన్న గందరగోళం పూర్తిగా తొలగిపోతుందని, అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.రీ సర్వే విజయవంతంగా నిర్వహించాలంటే గ్రామ సభలు నిర్వహించడం తప్పనిసరి అని చెప్పారు. రెవెన్యూ గ్రామ పరిధిలో ఉన్న మూడు గ్రామాల ప్రజలందరినీ గ్రామ సభకు ఆహ్వానించాలని సూచించారు. రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలని అధికారులకు సూచించారు.క్షేత్రస్థాయిలో రీ సర్వే సమయంలో వివిధ సమస్యలు వచ్చే అవకాశముందని, అందుకే ఆర్డీఓ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే కమిటీకి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని, కమిటీ ఆమోదించిన తరువాత మాత్రమే సర్వే ప్రక్రియ కొనసాగించాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికారులు ఎలాంటి వివాదాలకు దిగకుండా సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ విల్సన్, సర్వేయర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ల పంపిణీ

### సర్పంచ్ కీత వెంకటేశ్వర్లు



**మీడియా టుడే గరిడేపల్లి మే 12:** ఈరోజు కట్టవారిగూడెం గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించి వారికి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ కీత వెంకటేశ్వర్లు, ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గందే ఉపేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కీత వెంకటేశ్వర్లువార్డు సభ్యులు మీసాల రాధిక,బాలూరి విజయకుమారి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు శీలం శ్రీనివాస్, బాల్దురి వెంకటేశ్వర్లు, ఊటుకూరి రాజు, ఆశా వర్కర్ మీసాల అరుణ, సీనియర్ మేట్ గందే స్వాతి ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు. పట్టణానికి వివిధ పనులపై వచ్చే ప్రజలు తాగునీటి కోసం అల్లాడుతుంటారని, అలాం టి వారికి చల్లని తాగునీరు అందించేందుకు చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు

## జనాలు ఎక్కువగా కలిసే ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయండి

**నిర్మల్ మే 12 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**



ఎండలు తీవ్రంగా ఉన్నందున జిల్లాలోని మునిసిపాలిటీ లోని ప్రధాన కూడళ్లు, జనాలు ఎక్కువగా కలిసే ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల్లా రంజిత్ కుమార్ అన్నారు.జిల్లాకు వివిధ పనులపై వచ్చే ప్రజలు తాగునీటి కోసం అల్లాడుతుంటారని, అలాం టి వారికి చల్లని తాగునీరు అందించేందుకు చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు

# విద్యుత్ అంతరాయాలకు అడ్డుకట్ట

**ఏబీ స్విచ్‌ల ఏర్పాటుతో వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా**

**ఉత్తమ్ జాడే ఎస్ఈ స్పష్టీకరణ**



**ఆసిఫాబాద్ మీడియా టుడే మే12** విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించాలనే లక్ష్యంతో తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ పరిధిలోని ఆసిఫాబాద్ సర్కిల్‌లో విద్యుత్ వ్యవస్థ బలోపేత పనులు వేగవంతంగా కొనసాగుతు న్నాయని ఉత్తమ్ జాడే సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆసిఫాబాద్ తెలిపారు.ఇప్పటివరకు సర్కిల్ పరిధిలో క్షేత్రస్థాయిలో గ్రామాలలో సింగిల్ ఫేజ్ ఏబీ స్విచ్‌లు పెట్టినామని, దీని ద్వారా గ్రామాలలో ఎక్కడైన అంతరాయం ఏర్పడితే లైన్ మొత్తం విద్యుత్ సరాఫరా నిలపకుండా కేవలం సింగిల్ ఫేజ్ ట్రాన్స్ఫార్మర్ వద్ద నిలిపి మిగతా ప్రాంతం అంత విద్యుత్ సరఫరా ఉంటుందని ఏబీ స్విచ్‌లు పెట్టడం వలన అంతరాయం ఒకే పరిధికి మాత్రమే పరిమితం అవుతుందని తెలిపారు . అలాగే త్రిఫేజ్ లైన్లలో కూడా ఏబీ స్విచ్‌లు ఏర్పాటు చేశామని వివరించారు. ఈ అధునాతన సాంకేతికత అమలుతో గ్రామాలతో పాటు పట్టణ ప్రాంతాలలో విద్యుత్ అంతరాయాలు గణనీయంగా తగ్గినాయని , వినియోగదా రులకు మరింత మెరుగైన విద్యుత్ సరఫరా అందిస్తున్నామని పేర్కొన్నారు.

**ఏబీ స్విచ్‌ల ఉపయోగం:**

విద్యుత్ లైన్లలో సాంకేతిక లోపాలు, చెట్ల కొమ్మలు తగలడం, భారీ వర్షాలు, ఈదురు గాలులు వంటి కారణాలతో ఏర్పడే అంతరాయాలను తక్షణమే గుర్తించి, సమస్య ఉన్న ప్రాంతానికి మాత్రమే విద్యుత్ సరఫరాను నిలిపివేసి, మిగతా ప్రాంతాలకు నిరాటంకంగా విద్యుత్ అందించడానికి ఏబీ స్విచ్‌లు ఎంతో కీలకంగా ఉపయోగపడుతున్నాయని తెలిపారు.

**వినియోగదారులకు చేకూరే ప్రధాన ప్రయోజనాలు:**

నిరంతరాయ విద్యుత్ సేవలు: గతంలో చిన్న లైన్ ఫాల్ట్ వచ్చినా మొత్తం గ్రామం లేదా ఫీడర్ పరిధిలోని కాలనీలన్నింటికీ విద్యుత్ సరఫరా నిలిచిపోయేది. ప్రస్తుతం ఏబీ స్విచ్‌ల వల్ల సమస్య ఉన్న ప్రాంతంలో మాత్రమే సరఫరా నిలిపివేసి, మిగతా ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా కొనసాగుతుంది.

**త్వరితగతిన లోపాల గుర్తింపు..**

ఫాల్ట్ ఎక్కడ ఏర్పడిందో సులభంగా గుర్తించి మరమ్మతు పనులు వేగంగా చేపట్టే అవకాశం ఏర్పడింది.

**ట్రిప్పింగ్ సమస్యలకు తగ్గింపు**

తరచూ ఎదురయ్యే ట్రిప్పింగ్ సమస్యలు గణనీయంగా తగ్గి విద్యుత్ నాణ్యత మెరుగుపడుతోంది.

**సిబ్బంది భద్రతకు ప్రాధాన్యం**

మరమ్మతు పనుల సమయంలో విద్యుత్ నియంత్రణ సులభమై సిబ్బంది భద్రత మరింత పెరుగుతోంది.వ్యవస్థ సామర్థ్యం పెంపు:ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విద్యుత్ పంపిణీ వ్యవస్థ మరింత పటిష్టంగా ,మెరుగ్గా మారుతోంది. వినియోగదా రులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ఆధునిక సాంకేతికతతో విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని ఎస్ఈ తెలిపారు. వినియోగదారుల సంతృప్తి, వారి సౌకర్యార్థం ఎన్నో మౌలిక వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.అత్యవసర విద్యుత్ సమస్యల ఫిర్యాదుల కోసం వినియోగదారులు టోల్ ఫ్రీ నంబర్ 1912 లో సంప్రదించాలని కోరారు

# సంస్థ పట్ల అంకితభావంతో విధులు నిర్వహించాలి

**- పర్సనల్, సంక్షేమ విభాగాల అధికారులకు ఏజీఎం రమేష్ సూచన**

**మణుగూరు,మే 12( మీడియా టుడే):** పర్సనల్,సంక్షేమ విభాగాలు ఉద్యోగుల ప్రయోజనాలకు కీలకమని, ప్రతి అధికారి సంస్థ పట్ల అంకితభావంతో, బాధ్యతాయుతంగా, పారదర్శకంగా విధులు నిర్వహించాలని అడిషనల్ జనరల్ మేనేజర్ (పర్సనల్)ఎస్. రమేష్ అన్నారు. అడిషనల్ జనరల్ మేనేజర్ (పర్సనల్) రమేష్ అధ్యక్షతన ఏరియా పర్సనల్, సంక్షేమ విభాగాల సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏజీఎం ఎస్. రమేష్ మాట్లాడుతూ,ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా సేవలు అందించడమే విభాగాల ప్రధాన బాధ్యత అని అన్నారు.2024, 2025 సంవత్సరాలకు సంబంధించిన గైర్హాజరు కార్మికుల చార్జ్‌షీట్ ఎంక్వైరీలు, ఇతర శాఖాపరమైన విచారణల పురోగతిని సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న విచారణలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కారుణ్య నియామకాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, మాజీ ఉద్యోగుల కుటుంబాలకు అవగాహన కల్పించి క్లెయిమ్స్ సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.ఆర్టిఐ దరఖాస్తులకు సంబంధించిన సమాచారం సమయానికి అందించాలని, కోర్టు కేసుల వివరాలను వెబ్‌సైట్‌లో నిరంతరం అప్డేట్ చేయాలని ఆదేశించారు.సింగరేణి ఉద్యోగులు కార్పొరేట్ సాలరీ అకౌంట్లు తప్పనిసరిగా కలిగి ఉండాలని, కొత్త ఉద్యోగులకు సిఎంపిఎఫ్ నంబర్ల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్, గ్రాట్యూటీ, సిపిఆర్ఎంఎస్ క్లెయిమ్స్‌కు సంబంధించిన పత్రాలను ఆలస్యం లేకుండా క్లియర్ చేయాలని అధికారులకు సూచనలు చేశారు .క్వార్టర్ల కేటాయింపు,హెచ్ అర్ ఏ , పీనల్ రెంట్ వివరాలను డిజిటలైజ్ చేయడంతో పాటు అర్హులైన ఉద్యోగులకు షెడ్యూల్ ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలని పేర్కొన్నారు.మెడికల్ డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి ఉద్యోగులు, కుటుంబ సభ్యుల ఆధార్, ఫోటో వివరాలను శాప్ లో అప్లోడ్ చేసి పెండింగ్ పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో సీనియర్ పర్సనల్ అధికారులు, సంక్షేమ అధికారులు, డిప్యూటీ సూపరింటెండెంట్లు, మినిస్ట్రియల్ సిబ్బంది పాల్గొన్నారు.



# నల్లవల్లి రైతులకు అన్యాయం చేయద్దు

**భూములను ఇండస్ట్రియల్ పార్క్ నుండి తొలగించాలి**

**జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి**



**సంగారెడ్డి జిల్లా మీడియా టుడే, ప్రతినిధి,మే12** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం, నల్లవల్లి గ్రామంలో రైతుల వ్యవసాయ భూములను ఇండస్ట్రియల్ పార్క్ భూసేకరణ గెజిట్ నుండి తక్షణమే తొలగించాలని వారిని అన్యాయం చేయద్దని ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధి పేరుతో రైతుల పొట్ట కొట్టడం సరికాదన్నారు. మూడు పంటలు పండే భూములను పరిశ్రమలకు కేటాయించడం వల్ల రైతు కుటుంబాలు రోడ్డున పడతారని తెలిపారు. నల్లవల్లి రైతుల విన్నపాన్ని మన్నించి, తక్షణమే సదరు సర్వే నంబర్లను భూసేకరణ గెజిట్ నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. నల్లవల్లి గ్రామంలో సర్వే నంబర్ 142లో గల 126.9 ఎకరాలు, సర్వే నంబర్ 160లో గల 211.28 ఎకరాలు (మొత్తం 337.37 ఎకరాలు) భూమిని ఇండస్ట్రియల్ పార్క్ కోసం సేకరించాలని ప్రభుత్వం ఇటీవల గెజిట్ జారీ చేయడం సరికాదన్నారు. ‘ నల్లవల్లి గ్రామ రైతులకు వ్యవసాయమే ఏకైక జీవనాధారం. ఏడాదంతా కూరగాయలు పండిస్తూ, ఆ ఆదాయంతోనే కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు వల్ల వాయు, జల కాలుష్యం పెరిగి మిగిలిన సాగు భూములు కూడా దెబ్బతినే ప్రమాదం ఉంది. భూములను కాపాడుకోవడానికి రైతులందరితో కలిసి పోరాటాన్ని ఉధృతం చేస్తాం.’ అని అంజిరెడ్డి హెచ్చరించారు.

## రామంతాపూర్‌లో అభయ ఆంజనేయ స్వామి విగ్రహ వార్షికోత్సవం

**- హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు**

**కార్యక్రమంలో పాల్గొన్న వంగాల సంతోష్ గుప్తా**



**ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):** రామంతాపూర్ శ్రీనగర్ కాలనీలోని భక్త ఆంజనేయ స్వామి దేవాలయంలో అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రథమ వార్షికోత్సవాన్ని హనుమాన్ జయంతి సందర్భంగా ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గణపతి పూజ, రక్షాబంధనం, పూర్ణకుంభం, పూర్ణాహుతి, మహాదాశీర్వచనం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివిజన్ అధ్యక్షుడు వంగాల సంతోష్ గుప్తా హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించారు. భక్తులు జై శ్రీరామ్ నినాదాలతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు పెంటం శైలేందర్, ఆలయ కమిటీ సభ్యుడు రామబ్రహ్మం, శ్రీనగర్ కాలనీ అధ్యక్షుడు సందీప్, ఎంఎస్ యాదవ్, యాదగిరి, రాజమౌళి, జగ్గారెడ్డి, ఉదయ్ కుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ జిల్లా ఈసీ సమావేశంలో సంస్థాగత బలోపేతంపై దృష్టి

**- సంగారెడ్డి జోన్ సమావేశానికి నాయకులు హాజరుకావాలని పిలుపు**



**ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):** బహుజన్ సమాజ్ పార్టీ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఈసీ సమావేశం జిల్లా అధ్యక్షుడు బానోత్ రవీందర్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. పార్టీ సెంట్రల్ చీఫ్ కోఆర్డినేటర్ అతార్ సింగ్, కోఆర్డినేటర్ సురేష్ ఆర్య, రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రహీం శేఖర్ ఆదేశాల మేరకు సమావేశం జరిగినట్లు నాయకులు తెలిపారు.సమావేశంలో ఈ నెల 15న సంగారెడ్డిలో జరిగే మూడో జోన్ సమావేశానికి జిల్లా నాయకులు తప్పనిసరిగా హాజరుకావాలని నిర్ణయించారు. అలాగే జిల్లా, అసెంబ్లీ కమిటీలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి ప్రాంతంలో బూత్ కమిటీలను పూర్తి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా బానోత్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ పార్టీ అధినేత్రి కుమారి మాయావతి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చేస్తున్న కృషికి ప్రతి నాయకుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. నాలుగు పార్లమెంట్ నియోజకవర్గాలను కలిపి జోన్ వ్యవస్థ ద్వారా పార్టీని బలోపేతం చేసే దిశగా పనిచేయాలని సూచించారు. సంగారెడ్డి సమావేశంలో పార్టీ కోఆర్డినేటర్లు ఇచ్చే మార్గదర్శకాలు నాయకులకు ఉపయోగపడతాయని అన్నారు.సమావేశంలో సుక్క దయానంద్, కస్తుర్తి శ్రీహరి, ఎర్రవల్లి మల్లేష్, కొప్పు రాజయ్య, గౌడ సుదర్శన్, కొండా అప్పారావు, మింద్రాల నర్సింగరావు, విజయ్, గౌతమ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
బుధవారం మే 13, 2026

# ప్రయాణికులకు మౌలిక వసతులు కల్పించాలి

**వేసవి కాలం దృష్ట్యా జిల్లా కేంద్రం లో చలివేంద్రాల సంఖ్య పెంచాలి**

**జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు**



**ములుగు జిల్లా మే12(మీడియా టుడే)** బస్ స్టాండ్ ఆవరణలో ప్రయాణికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, వేసవి కాలం దృష్ట్యా మున్సిపాలిటీ పరిధిలో మరిన్ని చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు ములుగు జిల్లా తాత్కాలిగ బస్టాండ్ ఆవరణ పరిసరాలను,ములుగు మున్సిపాలిటీ పరిధిలో పట్టణ ప్రకృతి వనాన్ని, చలి వేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా తాత్కాలిక బస్ స్టాండ్ ఆవరణ పరిసరాలను పరిశీలించి బస్సులు సమయపాలన,వసతుల కల్పన పలు అంశాలను అడిగి తెలుసుకొని తప్పనిసరిగా ప్రయాణికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.పట్టణ ప్రకృతి వనాన్ని పరిశీలించి మొక్కలు ఎండి పోకుండా సమృద్ధిగా నీరు అందించాలన్నారు.వేసవి కాలంలో దృష్టిలో ఉంచుకొని ప్రజలు రద్దీ ఉండే ప్రదేశాలలో మరిన్ని చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ కమిషనర్ జనగాం సంపత్ రెడ్డి,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లకు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం

**జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు**



**ములుగు బ్యూరో మే12(మీడియా టుడే)** నేడు బుధవారం సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లకు 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక ప్రత్యేక విద్య వారోత్సవాలలో భాగంగా పాఠశాల విద్యా కార్యక్రమాల పై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు మంగళవారం ఒక ప్రకటన తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మే11 నుండి మే 17 తేదీ వరకు ప్రత్యేక విద్యా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వారోత్సవాలలో భాగంగా, పాఠశాల విద్యా కార్యక్రమాలపై జిల్లాలోని సర్పంచులు,మున్సిపల్ కౌన్సిలర్లకు బుధవారం ఉదయం 9 గంటలకు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఒక్క రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు.శిక్షణా కార్యక్రమంలో పాఠశాలల అభివృద్ధి, విద్యా ప్రమాణాలు, ప్రభుత్వ విద్యా పథకాల అమలులో వంటి పలు అంశాలపై ప్రజాప్రతినిధుల పాత్రపై అవగాహన కల్పించడం జరుగుతుందని జిల్లాలోని ప్రజాప్రతినిధులు అందరు సకాలంలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

# మల్లాపూర్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**- లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందజేసిన పన్నాల దేవేందర్ రెడ్డి**



**ఉప్పల్, మే 12 (మీడియా టుడే ప్రతినిధి):** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మల్లాపూర్ డివిజన్‌కు చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి మంగళవారం అందజేశారు.కరణం లక్ష్మి కి రూ.43,500, జగదీష్ మిత్రాకు రూ.42,000, సుంకర లక్ష్మి కి రూ.25,500, నామిని వైష్ణవికి రూ.17,000 చొప్పున మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కష్టకాలంలో ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం కుటుంబాలకు ఉపశమనాన్ని కలిగిస్తోందన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి సహాయం అందిస్తున్న ప్రభుత్వానికి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరస్వామి, రఘు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు సాంస్కృతిక వైభవం ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**మే 20,21,22వ తేదీలలో మూడు రోజులపాటు క్రీడలు, సంస్కృతిక కార్యక్రమాలు,**

**జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు.**



**ములుగు బ్యూరో మే12(మీడియా టుడే)** ములుగు సాంస్కృతిక వైభవం ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, మూడు రోజుల పాటు ఉత్సవ కార్యక్రమాలు జరగనున్నాయని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు ములుగు సాంస్కృతిక వైభవం ఉత్సవాల నిర్వహణపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఉత్సవాల షెడ్యూల్, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా విశిష్ట సంస్కృతి, సంప్రదాయాలను, ప్రతిబింబించేలా ములుగు సాంస్కృతిక వైభవం ఉత్సవాలను అత్యంత వైభవోపేతంగా ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో, జడ్.పి.హెచ్.ఎస్ బాలుర పాఠశాల, జడ్.పి.హెచ్.ఎస్. బాలికల పాఠశాలలో మే 20,21,22వ తేదీలలో మూడు రోజులపాటు క్రీడలు, సంస్కృతిక కార్యక్రమాలు, ఫుడ్ స్టాల్స్, గిరిజన నృత్యాలు, కవి సమ్మేళనం పలు అంశాలలో ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఉత్సవాలు నిర్వహించే వేదికలను ఎప్పటికప్పుడు శుభ్రపరిచే విధంగా చూడాలని, తాగునీరు, విద్యుత్ సౌకర్యం, వంటి అంశాలలో ఎలాంటి లోటుపాట్లు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీవో వెంకటేష్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ.వి.యం. గోదాం నెలవారి తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు



**ములుగు బ్యూరో మే12(మీడియా టుడే)** ఈ వి యం గోదాం ను జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు నెలవారి తనిఖీ నిర్వహించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం గోదామును వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నెలవారి తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాం సీల్ ను తనిఖీ చేశారు. గోదాంలో అమర్చిన సీసీ కెమెరాల పనితీరును,అగ్నిప్రమాదాలు జరగకుండా ముందస్తుగా ఏర్పాటు చేసిన ఫైర్ ఎక్స్‌స్టింగిషర్లను ఇతర అగ్నిమాపక పరికరాలను తనిఖీ చేశారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి తగిన సూచనలు జారీ చేశారు. గోదాం వద్ద ఉన్న పోలీస్ బందోబస్తును మరియు రిజిస్టర్లను కలెక్టర్ తనిఖీ చేశారు. భద్రత విషయంలో ఎటువంటి అలసత్వం వహించకూడదని సెక్యూరిటీ సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైన ఈవీఎంల భద్రత విషయంలో అత్యంత పారదర్శకతను పాటిస్తున్నామని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనే గోదాం తనిఖీ చేయడం జరిగిందని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ సూపరిండెంట్ ఎండి సలీం, సీనియర్ అసిస్టెంట్ మనోహర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎంఏ మిడ్ వేవ్ క్యాన్సర్ హాస్పిటల్ సహకారంతో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం విజయవంతం



**జగిత్యాల మీడియా టుడే- మే 12** ప్రజల్లో క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించడం మరియు వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించాలనే లక్ష్యంతో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ, మిడ్ వేవ్ క్యాన్సర్ హాస్పిటల్ సహకారంతో 12 మే 2026న ఉదయం 8 గంటల నుండి ఐఎంఏ భవన్, జగిత్యాలలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించింది.ఈ శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించగా, మొత్తం 128 మంది సభ్యులు/ప్రజలు పాల్గొని క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలను పొందారు. క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించడం ద్వారా సమర్థవంతమైన చికిత్స అందించవచ్చనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ శిబిరాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డా. ఎం. సంజయ్ కుమార్ గారు, ప్రముఖ సీనియర్ సర్జన్ డా. ఎం. మోహన్ రెడ్డి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. ఎం. సంజయ్ కుమార్ గారు గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాలను మరింతగా నిర్వహించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని, ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఐఎంఏ జగిత్యాల మరియు మిడ్ వేవ్ క్యాన్సర్ హాస్పిటల్ బృందాన్ని అభినందించారు.ఈ శిబిరంలో ఓరల్ క్యావిటీ ఎగ్జామినేషన్, పాప్ స్మియర్ పరీక్ష, మామోగ్రామ్ పరీక్ష, బ్రెస్ట్ ఎగ్జామినేషన్, బయాప్సీ ఎఫ్ ఎన్ ఎ సి, సిఎ-125, యు ఎస్ జి, పి ఎస్ ఎ వంటి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు అవసరాన్ని బట్టి నిర్వహించబడ్డాయి . ఈ శిబిరంలో క్యాన్సర్ హాస్పిటల్‌కు చెందిన నిపుణుల బృందం పాల్గొని తమ సేవలను అందించారు. వారిలో: డా. కౌశిక్ సర్జికల్ ఆంకాలజిస్ట్ ఛ రోబోటిక్ సర్జన్‌డా. హారిక పులిగోల్ల క్లినికల్ ఛ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డా. కృష్ణ చైతన్య రేడియో డయాగ్నోసిస్ నిపుణులు ఈ కార్యక్రమంలో ఐఎంఏజగిత్యాల అధ్యక్షులు డా. జి. హేమంత్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ నీలారావు శ్రీనివాస, కార్యదర్శి డా.ఆకుతోట శ్రీనివాస రెడ్డి, కోశాధికారి డా. కోటగిరి సుధీర్ కుమార్ మరియు ఇతర సభ్యులు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు వ్యాధుల నివారణపై అవగాహన కల్పించేందుకు భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని అన్నారు

# ములుగు జిల్లాలో విద్యుత్ పనులను పరిశీలించిన ఎన్పీడీసీఎల్ సీఎండీ

**కర్నాటి వరుణ్ రెడ్డి. ఐ.ఏ.ఎస్**



**ములుగు జిల్లా మే12(మీడియా టుడే)** తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి ఐ.ఏ.ఎస్ ములుగు జిల్లాలో పలు విద్యుత్ అభివృద్ధి పనులను మంగళవారం పరిశీలించారు. ములుగులో కొత్తగా నిర్మిస్తున్న డిపార్ట్‌మెంటల్ ఎస్‌పీఎం షెడ్ పనులను పరిశీలించిన సీఎండీ జూన్ నెలాఖరు నాటికి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రైవేట్ ఎస్‌పీఎం షెడ్ ను సందర్శించి, ఫెయిల్యూర్ ట్రాన్స్‌ఫార్మర్ రికార్డులు, నిర్వహణ విధానం, పనితీరును పరిశీలించారు. ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల ప్రక్రియను మరింత వేగవంతం చేసి రోలింగ్ స్టాక్ పెంచుకోవాలని సూచించారు. ట్రాన్స్‌ఫార్మర్ల ను రిపేర్లు చేసి తక్షణమే అందేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం 33 కెవి కొత్త లైన్ పనులను సీఎండీ పరిశీలించారు. ఈ లైన్ సుమారు 27 కిలోమీటర్ల అటవీ ప్రాంతం గుండా కర్లపల్లి సబ్ స్టేషన్ నుండి వస్తూ లింగాల కొత్త సబ్ స్టేషన్ కు కలుస్తుందని అధికారులు వివరించారు. అదేవిధంగా ప్రజా సెక్షన్ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న సెక్షన్ ఆఫీస్ పనులను పరిశీలించి, ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ 33/11 కెవి లింగాలనూతన సబ్ స్టేషన్ ఏర్పాటుతో గుండాల, కొడిశెల లింగాల పరిసర గ్రామాలకు విద్యుత్ సరఫరా మరింత మెరుగ్గా అందుతుందని సీఎండీ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ నాణ్యత మెరుగుపడటంతో పాటు అంతరాయాలు తగ్గుతాయని పేర్కొన్నారు. లో వోల్టేజ్ సమస్య ఉండదని వివరించారు . వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు అభివృద్ధి పనులను సమయానికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సీఎండీ గారి వెంట సి.ఈ రాజు చౌహాన్ , ఎస్ ఈ ములుగు బేతి విక్రమతి , ములుగు డీఈ ఆపరేషన్ నాగేశ్వర్ రావు, డీఈ ఏటూరునాగారం పురుషోత్తం డీఈ (ఎంఆర్టీ ఛ సి) సదానందం, ఈఈ సివిల్ వెంకట్రాం , ఏ.డి.ఈ సివిల్ ప్రణయ్ , సందీప్ పాటిల్ తాడ్వాయి ఏ.డి.ఈ రాజేష్ , ములుగు ఏ.డి.ఈ వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు .

# మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

**సీఎం రేవంత్ రెడ్డి - కొనుగోలు కేంద్రాల్లోనే నాణ్యత పరిశీలన పూర్తి చేసి వెంటనే రశీదులు ఇవ్వాలి**

**స్థానిక హమాలీలను వంద శాతం వినియోగించి ఎక్కడా కొరత రాకుండా చూడాలి**

**ఖాళీగా ఉన్న ట్రాక్టర్లు, డీసీఎంలు సహా అన్ని వాహనాలను రవాణాకు వినియోగించాలి**

**మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి హాజరయ్యారు**



**ములుగు బ్యూరో మే12(మీడియా టుడే)** మొక్కజొన్న,ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు.మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు లతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ములుగు కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి పాల్గొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న ప్రతి ప్రైవేట్ గోదామును అవసరమైతే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని నిల్వ సదుపాయాలను పెంచాలని సూచించారు. కమ్యూనిటీ హాళ్లు, రైతు బజార్లను తాత్కాలిక షెడ్లుగా వినియోగించాలని ఆదేశించారు. అవసరమైన వాహనాల ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని సూచించారు.జిల్లాలో స్థానిక హమాలీలను వంద శాతం వినియోగించుకునేలా కార్యాచరణ రూపొందించాలని, ఎక్కడా హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హమాలీలు అధిక మొత్తంలో డబ్బు డిమాండ్ చేస్తే వారి లైసెన్సులను రద్దు చేయాలని, కొనుగోలు కేంద్రాల్లోనే నాణ్యత పరిశీలన అనంతరం రైతులకు వెంటనే రశీదులు ఇవ్వాలని, రైస్ మిల్లుల వద్ద ఎలాంటి కోతలు ఉండకూడదని ఆదేశించారు. పంట రవాణా కోసం ఖాళీగా ఉన్న అన్ని వాహనాలు, ట్రాక్టర్లు, డీసీఎం లను పూర్తి స్థాయిలో వినియోగించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. తడిసిన ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రతి రోజూ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి కొనుగోళ్ల పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 25 లక్షల 78 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపుల కోసం ఇప్పటివరకు 3 వేల 873 కోట్లను విడుదల చేసినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 18 కోట్ల 68 లక్షల గన్నీ సంచులను అందుబాటులో ఉంచామని, ఎటువంటి కొరత లేదని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు హమాలీలు, రవాణా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే ఫీడ్‌బ్యాక్ అందేలా వ్యవస్థ ఉండాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్నీ సంచులు, హమాలీలు, రవాణా వాహనాల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు చెల్లింపులు వేగంగా జరిగేలా ట్యాబ్ ఎంట్రీలు వెంటనే పూర్తి చేయాలని సూచించారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈసారి భారీగా మొక్కజొన్న దిగుబడి వచ్చిందని, రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం, మొక్కజొన్న తెలంగాణలోకి రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. అవసరమైన బందోబస్తు, విజిలెన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాల సూచనలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ కొనుగోళ్ల వేగాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు మాట్లాడుతూ రాష్ట్రంలో పెద్ద ఎత్తున ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లు జరుగుతున్నాయని, రాబోయే ఒక నెల అత్యంత కీలకమని, రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిసిఎస్ఓ షా ఫైజల్ హుస్సేన్, డిఆర్డిఓ చంద్ర శేఖర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, డిసిఓ రామ్ మోహన్, డిఎం సివిల్ సప్లై కృష్ణ వేణి, ఆర్టీఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా మజ్జిగ పంపిణీ చేసిన పోతగాని గోపాల్ గౌడ్

**నాచారం హెచ్ఎంటీ నగర్‌లో పాదచారులు, వాహనదారులకు సేవా కార్యక్రమం**



**ఉప్పల్, మే 12 (మీడియా టుడే ప్రతినిధి):** హనుమాన్ జన్మోత్సవాన్ని పురస్కరించుకొని నాచారం హెచ్ఎంటీ నగర్ డివిజన్‌లో రిలయన్స్ సమీపంలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పాదచారులు, వాహనదారులకు మజ్జిగ అందజేసి దాహార్తిని తీర్చారు.ప్రస్తుత ఎండల పరిస్థితుల్లో భక్తులు, ప్రజలకు ఉపశమనం కలిగించే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పోతగాని గోపాల్ గౌడ్ మాట్లాడుతూ ఆంజనేయ స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు చంద్రమౌళి, గడ్డం రాజిరెడ్డి, వేణుగోపాల్, పోతగాని సాయికిరణ్ గౌడ్, క్రాంతి కుమార్, భరత్ గౌడ్, సన్నీ, సాత్విక్, కిరణ్, పోతగాని విజయలక్ష్మి, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజులవాణి, ఇతర నాయకులు, హనుమాన్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బన్నాల గీత

**బీరప్పగడ్డ, ఎన్‌జీఆర్ఐ ఆలయాల్లో ప్రత్యేక పూజలు.. భక్తులకు శుభాకాంక్షలు**



**ఉప్పల్, మే 12 (మీడియా టుడే ప్రతినిధి):** హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ బీరప్పగడ్డ మండే మార్కెట్‌లోని హనుమాన్ దేవాలయం, ఎన్‌జీఆర్ఐ అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బన్నాల గీత మాట్లాడుతూ హనుమాన్ మాలలు ధరించిన భక్తులు భక్తిశ్రద్ధలతో దీక్షను పూర్తి చేసుకుని జయంతి రోజున విరమిస్తారని తెలిపారు. ప్రతి భక్తుడి కోరికలను హనుమంతుడు తీర్చాలని, ఆయన ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం ఉప్పల్ మండే మార్కెట్‌లో మహంకాళి నరసింహ ముదిరాజ్, బజారు రామరాజు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎదుల్ల కొండల్ రెడ్డి, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణ గౌడ్, శ్యామ్, బంటి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మత్తు పదార్థాల పై డ్రగ్స్ అవగాహన




**భైంసా మే 12 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:** విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం, మత్తు పదార్థాల వనం వల్ల కలిగే అనర్థాలపై ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 99 రోజుల పాటు ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక మంగళవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.డాక్టర్ కోసారి సంతోష్ మాట్లాడుతూ గంజాయిని విద్యార్థులకు అలవాటు చేసే తీరు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ప్రజలను విద్యార్థులే ముందుండి చైతన్యపర్చాలన్నారు. డ్రగ్స్‌కు అలవాటు పడితే మనస్సు మన ఆధీనంలో ఉండదన్నారు,యోగా గురువు డాక్టర్ కె. రఘునాథ్ రసాయన శాస్త్ర సహాయ ఆచార్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు యోగా చేసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని మానసిక సమస్యలు, అనారోగ్యం దూరమ వుతాయని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ కరోల్ల బుచ్చయ్య మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, క్రమశిక్షణగా ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. యోగా మన జీవితంలో భాగమైతే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ భీమరావు, యు. రవికుమార్, డాక్టర్ శంకర్, ఏ. రాజు, డాక్టర్ ఓం ప్రకాష్, డాక్టర్ నివేద, డాక్టర్ కల్పన, శ్రావణి, దివ్య, రామ్మోహన్, రాజయ్య, ఏ. శ్రీనివాస్ అబ్దుల్లా, మజార్, వసి, ఇమ్రాన్, ఉజ్మా పాల్గొన్నారు.

# నర్సుల సేవలు వెలకట్టలేనివి

**డాక్టర్ అన్నపూర్ణ .జిల్లా కేంద్ర ఆసుపత్రి సూపరింటెండెంట్**




**మీడియా టు డే గజ్వేల్ మే 12** సిద్దిపేట జిల్లా గజ్వేల్ కేంద్ర జిల్లా ఆసుపత్రి నందు మంగళవారం రోజు అంతర్జాతీయ నర్సుల దినోత్సవం వరల్డ్ నర్సెస్ -డే సందర్భంగా నర్సులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కేంద్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నర్సుల సేవలు వెలకట్టలేనివని ఒక అమ్మల, అక్కగా,చెల్లిగా రేయ్‌శీ బగల్లు,వారి ప్రాణాలను సైతం ప్రాణంగా పెట్టి నిస్వార్థ, ఆత్మస్థైర్యంతో అంకితభావంతో వైద్య సేవలు అందించడం చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓస్ డాక్టర్ శ్రీధర్.డాక్టర్ ప్రణీత,హెడ్ నర్స్ ఉమా,రోజులిన్,నర్సింగ్ ఆఫీసర్స్ షబానా,సప్న, షాహిని, నజీర్ ,కవిత, ఉజ్మ, రేఖ,ఎక్స్రే టెక్నీషియన్ అయేషా మమత,హెడ్ నర్స్ రమేషు రచన జీవన సానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మి ,హెడ్ నర్సెస్ ఉమామహేశ్వరి వకుళాదేవి, నిర్మల పుష్ప ,ఈసీజీ టెక్నీషియన్ రాజు,ఆరోగ్యశ్రీ సురేందర్,సంతోష్ పారామెడికల్ సిబ్బంది, శానిటరీ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రత్యేక శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నిజామాబాదు, మే 12 (మీడియా టుడే ప్రతినిధి):** విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. పదవ తరగతిలో వివిధ సబ్జెక్టులలో ఫెయిల్ అయిన వారికి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించేందుకు వీలుగా జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో రెమిడియల్ క్యాంప్ పేరిట ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని శంకర్ భవన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థిని విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులతోనూ భేటీ అయ్యారు. ఒకటి, రెండు సబ్జెక్టులలో తప్పిపోయినంత మాత్రాన అనవసర ఆందోళనకు గురి కావద్దని సూచించారు. అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు మరో మూడు వారాల వరకు సమయం మిగిలి ఉన్నందున ఏకాగ్రతతో శ్రద్ధగా చదువుకోవాలని, శిక్షణ తరగతులకు క్రమం తప్పకుండా హాజరు కావాలని కలెక్టర్ సూచించారు. మీరు మీ కోసం కష్టపడి చదివి మంచి మార్కులు సాధిస్తే, మీ తల్లిదండ్రులు కూడా ఎంతో సంతోషిస్తారని అన్నారు. జీవితంలో ఓటములు ఎదురవడం సహజమేనని, వాటిని భవిష్యత్తు విజయాలకు సోపానాలుగా మార్చుకోవాలని హితవు పలికారు. ఉన్నత స్థానాలకు చేరాలంటే షార్ట్ కట్స్ అంటూ ఏవీ ఉండవని, విద్యార్థి దశలో కష్టపడితే జీవితం అంతా సుఖ సంతోషాలతో గడపవచ్చని మార్గనిర్దేశం చేశారు. స్పష్టమైన గమ్యాన్ని నిర్దేశించుకుని, ప్రణాళికాబద్ధంగా అంకిత భావంతో కృషి చేయాలని సూచించారు. అడ్వాన్స్ సప్లిమెంటరీలో మంచి మార్కులు సాధించడమే లక్ష్యంగా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని,సెల్ ఫోన్లను కొన్నాళ్ళ పాటు పక్కన పెట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ విషయంలో తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను కట్టడి చేయాలని, వారి ఉజ్వల భవిష్యత్తు కోసం స్మార్ట్ ఫోన్ల విషయంలో కొంత కటువుగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.సమ్మర్ క్యాంప్ ను సందర్శించిన కలెక్టర్ వేసవి సెలవులను దృష్టిలో పెట్టుకుని విద్యార్థుల కోసం శంకర్ భవన్ పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి సందర్శించారు. ఈ శిబిరంలో విద్యార్థులకు వివిధ అంశాలలో అందిస్తున్న తర్ఫీదు గురించి ఆరా తీశారు. చిన్నారులతో కలెక్టర్ ముచ్చటిస్తూ వారి అభిరుచుల గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవి సెలవులను చక్కగా సద్వినియోగం చేసుకోవాలని, డాన్స్, సింగింగ్, ఇండోర్ గేమ్స్ వంటి వాటిలో మెళుకువలను నేర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పలు అంశాలపై ప్రశ్నలు వేస్తూ, చక్కగా సమాధానాలు ఇచ్చిన చిన్నారులకు కలెక్టర్ ప్రత్యేకంగా బహుమతులు, చాక్లెట్లు అందజేశారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యా శాఖ అధికారి పి. అశోక్, ఎంఈఓ లు సాయిరెడ్డి, అరవింద్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయన్న తదితరులు ఉన్నారు.

# రైతు సంక్షేమాభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి**

**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే12( మీడియా టుడే)** రైతు సంక్షేమాభివృద్ధి, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర మంత్రులు, ఉన్నత స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాలలో నగదు జమ చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని, కొనుగోలు ప్రక్రియ వేగంగా చేపట్టాలని, అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను అధికారులు సమన్వయంతో పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు.జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కె.హరిత, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, సంబంధిత అధికారులతో కలిసి హాజరయ్యారు. అనంతరం జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మార్క్ ఫెడ్ ద్వారా జిల్లాలోని జైనూర్, కాగజ్ నగర్, కౌటాల మండలాలలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటివరకు 900 కుంటల మొక్కజొన్నలు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. యాసంగి మరి ధాన్యం కొనుగోలు కొరకు 40 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, 9 కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ప్రధానంగా దహెగాం, లగ్గాం, ఒడ్డుగూడ, గిరవెల్లి, చంద్రపెల్లి, సాండ్ గాం, దుబ్బగూడ, వీరవెల్లి, గుడ్లబోరి, సిర్పూర్- టి, సీతానగర్, రవీంద్ర నగర్ కొనుగోలు కేంద్రాలకు ఎక్కువ వరి ధాన్యం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. హమాలీల సంఖ్య, తూకం యంత్రాలను అదనంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లాలో గోనె సంచుల కొరత లేదని, స్థానికంగా రైతుల వద్ద ఉంటే డబ్బులు చెల్లించి కొనుగోలు చేసుకోవాలని తెలిపారు.




ఇతర రాష్ట్రాల హమాలీల కొరకు ఆధారప డకుండా స్థానికంగా ఉన్న హమాలీలను వినియోగిం చుకోవాలని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి మండల వ్యవసాయ శాఖ అధికారి, మండల వ్యవసాయ విస్తరణ అధికారులను బాధ్యులుగా నియమించాలని, జిల్లాస్థాయి అధికారులు తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాలను ప్రతిరోజు సందర్శించి కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించి ఉదయం, సాయంత్రం నివేదికలు అందించాలని తెలిపారు. జిల్లాలో గోదాముల కొరత లేదని, తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించి రైస్ మిల్లర్లు ధాన్యాన్ని దించుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం తరలించేందుకు వాహనాల కొరత లేదని, అవసరమైతే స్థానికంగా ఉన్న వాహనాలను వినియోగించుకోవాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియలు రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, సహకార శాఖ అధికారి మోహన్, జిల్లా రవాణా అధికారి రామ్ చందర్, మార్కెటింగ్ అధికారి అశ్వక్ అహ్మద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లవల్లి రైతులకు అన్యాయం చేయద్దు

**భూములను ఇండస్ట్రియల్ పార్క్ నుండి తొలగించాలి**

**జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 12 :** పటాన్ చెరు నియోజకవర్గం లోని గుమ్మడిదల మండలం, నల్లవల్లి గ్రామంలో రైతుల వ్యవసాయ భూములను ఇండస్ట్రియల్ పార్క్ భూసేకరణ గెజిట్ నుండి తక్షణమే తొలగించాలని వారిని అన్యాయం చేయద్దని ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధి పేరుతో రైతుల పొట్ట కొట్టడం సరికాదన్నారు. మూడు పంటలు పండే భూములను పరిశ్రమలకు కేటాయించడం వల్ల రైతు కుటుంబాలు రోడ్డున పడతారని తెలిపారు. నల్లవల్లి రైతుల విన్నపాన్ని మన్నించి, తక్షణమే సదరు సర్వే నంబర్లను భూసేకరణ గెజిట్ నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. నల్లవల్లి గ్రామంలో సర్వే నంబర్ 142లో గల 126.9 ఎకరాలు, సర్వే నంబర్ 160లో గల 211.28 ఎకరాలు (మొత్తం 337.37 ఎకరాలు) భూమిని ఇండస్ట్రియల్ పార్క్ కోసం సేకరించాలని ప్రభుత్వం ఇటీవల గెజిట్ జారీ చేయడం సరికాదన్నారు. ' నల్లవల్లి గ్రామ రైతులకు వ్యవసాయమే ఏకైక జీవనాధారం. ఏడాదంతా కూరగాయలు పండిస్తూ, ఆ ఆదాయంతోనే కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు వల్ల వాయు, జల కాలుష్యం పెరిగి మిగిలిన సాగు భూములు కూడా దెబ్బతినే ప్రమాదం ఉంది. భూములను కాపాడుకోవడానికి రైతులందరితో కలిసి పోరాటాన్ని ఉధృతం చేస్తాం.' అని అంజిరెడ్డి హెచ్చరించారు.

# హబ్సీగూడ రామాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు

**కాంగ్రెస్ నేతల పాల్గొనడం.. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమం**

**ఉప్పల్, మే 12 (మీడియా టుడే ప్రతినిధి):** హనుమాన్ జయంతి సందర్భంగా హబ్సీగూడ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, హబ్సీగూడ సీనియర్ నాయకుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఆయనను శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా రామాలయ కమిటీ చైర్మన్ చింతల బాబురావు, ధర్మకర్తలు డాక్టర్ మాల్యాద్రి రమాకాంత్ రెడ్డి, సింగమనేని రఘు, పెద్దోళ్ల విజయలక్ష్మి, విపిన్ కుమార్ అగర్వాల్, రామేశ్వరం ధర్మరాజు, మేక అమ్రావాణి, హబ్సీగూడ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గన్నారం విజయ్ కుమార్, గుండు రాజన్న, మాలు నాయక్, సాయి కుమార్, సుమన్ నాయక్, శివ, రంజిత్, జనతా రాజు, మేకల శివ, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



## బండారుపల్లిలో ఘనంగా హనుమాన్ జన్మదిన వేడుకలు



**ములుగు మున్సిపాలిటీ (బండారుపల్లి)మే12 (మీడియా టుడే) ములుగు**

మున్సిపాలిటీ బండారుపల్లి పరిధిలోని శ్రీ సీతా రామాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జన్మదిన వేడుకలు మంగళవారం భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ముఖ్య కార్యక్రమాలు:హోమం మరియు అభిషేకం: బసుకొండ రవీంద్ర చార్యులు గురుస్వామి గారి పర్యవేక్షణలో, ప్రధాన అర్చకులు సందీప్ చార్యులు గారు శాస్త్రోక్తంగా హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వామివారికి పంచామృతాలతో విశేష అభిషేకం నిర్వహించారు.మహా అన్నదానం ఈ వేడుకల సందర్భంగా విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులు భారీగా తరలివచ్చి ప్రసాదాన్ని స్వీకరించారు.భక్తిగీతాలు, జై హనుమాన్ నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## కల్వకుర్తి నూతన ఎస్సై కురుమూర్తికి శాలువాతో సన్మానం

**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి మే 12**



కల్వకుర్తి పట్టణంలో బదిలీపై వచ్చిన నూతనఎస్సై కురుమూర్తి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కల్వకుర్తి జాతీయ మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు రావుల శ్రీనివాసులు దళిత రత్న ఆధ్వర్యంలో మాల మహానాడు సంఘం నాయకులతో కల్వకుర్తికి కొత్తగా వచ్చిన ఎస్సై కురుమూర్తి ని పోలీస్ స్టేషన్లో మర్యాదపూర్వకంగా శాలువాతో కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా ప్రచార కార్యదర్శి దొడ్డి మనెమ్మ జిల్లా మహిళా కార్యదర్శి కనక భారతి గోరేటి యాదయ్య ఆర్టీసీ కండక్టర్ సామ శేఖర్ పంజుగుల గ్రామ అధ్యక్షులు ఉబ్బని సుదీప్ తదితరులు పాల్గొన్నారు

## జంగంరెడ్డిపల్లి లో ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్

**మీడియా టు డే గజ్వేల్ :మే 12**



జగదేవపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జంగంరెడ్డిపల్లి గ్రామంలో కులం పేరుతో దూషించి, చెప్పులతో దాడి చేసిన ఘటనకు సంబంధించి నమోదైన ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.

ఈ కేసును గజ్వేల్ ఏసీపీ కె. నర్సింహులు పర్యవేక్షణలో దర్యాప్తు చేపట్టి నిందితులైన బోయిని పోచయ్య బోయిని భాస్కర్ రుద్రారం గణేష్లను మంగళవారం రోజు12వ తేదీన అరెస్ట్ చేశారు.అనంతరం వారిని న్యాయస్థానం ముందు హాజరుపరచగా న్యాయస్థానం వారిని జ్యూడిషియల్ రిమాండ్‌కు పంపింది.ఈ సందర్భంగా ఏసీపీ కె. నర్సింహులు మాట్లాడుతూ కులం లేదా మతం పేరుతో దూషించడం, దాడులకు పాల్పడడం వంటి చర్యలను పోలీసులు ఏమాత్రం సహించరని నేరస్థులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలందరూ కుల మత భేదాలను విడనాడి సోదరభావంతో మెలగాలని ఎటువంటి వివాదాలైనా చట్టబద్ధంగాపరిష్కరించుకోవాలని నేరాలు జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## కొండగట్టు కు బయలుదేరుతున్న హనుమాన్ మాలధారణ స్వాములు

**భక్తి మార్గంలో ప్రజలు ధర్మం వైపు నిలబడాలి**

**సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్**


**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే మే12:**



ప్రజలు అందరూ భక్తి మార్గంలో నడుస్తూ ధర్మ పరిరక్షణకు కృషి చేయాలని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. మంగళవారం హనుమాన్ జయంతి పురస్కరించుకుని సీతారామచంద్ర స్వామి దేవాలయం లో హనుమాన్ మాలధారణ స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హనుమాన్ దీక్ష చాలా కఠినం గా ఉండే దీక్ష ఇట్టి దీక్షణ ను విజయవంతంగా పూర్తి చేసుకున్న స్వాములు ఎంతో పుణ్యం ను పొందుతారని అన్నారు. అనంతరం స్వాములకు వేద మంత్రోచనల మధ్య ఇరుముడి కార్యక్రమం లు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు పిండిప్రోలు నాగదక్షణ మూర్తి, మౌర్య కోట మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఝాన్సీరెడ్డి

**జనగామ జిల్లా మీడియా టుడే మే 12:**



హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ దేవాలయంలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి పాలకుర్తి మండలకేంద్రంలో ఉన్న హనుమాన్ దేవాలయాన్ని సందర్శించి ఆంజనేయ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని,తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ప్రార్థించారు.ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

# విద్యుత్ అంతరాయాలకు అడ్డుకట్ట

**ఏబీ స్విచ్‌ల ఏర్పాటుతో వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా**

**ఎస్ఈ బిక్షపతి సూపరింటెండింగ్ ఇంజనీర్**

**ములుగు జిల్లా మే12(మీడియా టుడే)**

విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించాలనే లక్ష్యంతో తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ పరిధిలోని ములుగు సర్కిల్‌లో విద్యుత్ వ్యవస్థ బలోపేత పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని శ్రీ. బి. బిక్షపతి సూపరింటెండింగ్ ఇంజనీర్ తెలిపారు.

ఇప్పటివరకు సర్కిల్ పరిధిలో క్షేత్రస్థాయిలో గ్రామాలలో సింగిల్ ఫేజ్ ఏబీ స్విచ్‌లు 124 పెట్టినామని, దీని ద్వారా గ్రామాలలో ఎక్కడైన అంతరాయం ఏర్పడితే లైన్ మొత్తం విద్యుత్ సరాఫరా నిలపకుండా కేవలం సింగిల్ ఫేజ్ ట్రాన్స్ఫార్మర్ వద్ద నిలిపి మిగతా ప్రాంతం అంత విద్యుత్ సరఫరా ఉంటుందని ఏబీ స్విచ్‌లు పెట్టడం వలన అంతరాయం ఒకే పరిధికి మాత్రమే పరిమితం అవుతుందని తెలిపారు . అలాగే త్రిఫేజ్ లైన్లలో ఇప్పటి వరకు 160 ఏబీ స్విచ్‌లు ఏర్పాటు చేశామని వివరించారు. ఈ అధునాతన సాంకేతికత అమలుతో గ్రామాలతో పాటు పట్టణ ప్రాంతాలలో విద్యుత్ అంతరాయాలు గణనీయంగా తగ్గినాయని , వినియోగదారులకు మరింత మెరుగైన విద్యుత్ సరఫరా అందిస్తున్నామని పేర్కొన్నారు.

**ఏబీ స్విచ్‌ల ఉపయోగం-:**

విద్యుత్ లైన్లలో సాంకేతిక లోపాలు, చెట్ల కొమ్మలు తగలడం, భారీ వర్షాలు, ఈదురు గాలులు వంటి కారణాలతో ఏర్పడే అంతరాయాలను తక్షణమే గుర్తించి, సమస్య ఉన్న ప్రాంతానికి మాత్రమే విద్యుత్ సరఫరాను నిలిపివేసి, మిగతా ప్రాంతాలకు నిరాటంకంగా విద్యుత్ అందించడానికి ఏబీ స్విచ్‌లు ఎంతో కీలకంగా ఉపయోగపడుతున్నాయని తెలిపారు.

**వినియోగదారులకు చేకూరే ప్రధాన ప్రయోజనాలు:**

నిరంతరాయ విద్యుత్ సేవలు: గతంలో చిన్న లైన్ ఫాల్ట్ వచ్చినా మొత్తం గ్రామం లేదా ఫీడర్ పరిధిలోని కాలనీలన్నింటికీ విద్యుత్ సరఫరా నిలిచిపోయేది. ప్రస్తుతం ఏబీ స్విచ్‌ల వల్ల సమస్య ఉన్న ప్రాంతంలో మాత్రమే సరఫరా నిలిపివేసి, మిగతా ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా కొనసాగుతుంది.

**త్వరితగతిన లోపాల గుర్తింపు:**

ఫాల్ట్ ఎక్కడ ఏర్పడిందో సులభంగా గుర్తించి మరమ్మతు పనులు వేగంగా చేపట్టే అవకాశం ఏర్పడింది.

**ట్రిప్పింగ్ సమస్యలకు తగ్గింపు:**

తరచూ ఎదురయ్యే ట్రిప్పింగ్ సమస్యలు గణనీయంగా తగ్గి విద్యుత్ నాణ్యత మెరుగుపడుతోంది.

**సిబ్బంది భద్రతకు ప్రాధాన్యం:**

మరమ్మతు పనుల సమయంలో విద్యుత్ నియంత్రణ సులభమై సిబ్బంది భద్రత మరింత పెరుగుతోంది.

**వ్యవస్థ సామర్థ్యం పెంపు:**

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విద్యుత్ పంపిణీ వ్యవస్థ మరింత పటిష్టంగా ,మెరుగ్గా మారుతోంది.వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ఆధునిక సాంకేతికతతో విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని ఎస్ఈ తెలిపారు. వినియోగదారుల సంతృప్తి, వారి సౌకర్యార్థం ఎన్నో మౌలిక వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.అత్యవసర విద్యుత్ సమస్యల ఫిర్యాదుల కోసం వినియోగదారులు టోల్ ఫ్రీ నంబర్ 1912 లో సంప్రదించాలని కోరారు .

# తాండూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ

**భద్రత, కేసులపై ఎస్పీ సమీక్ష**

**ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలి - పోలీసులకు ఎస్పీ మార్గదర్శనం**

**తాండూర్ మీడియా టుడే మే 12:-**


వికారాబాద్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ నేడు తాండూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ ప్రాంగణాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ , పోలీస్ స్టేషన్‌లోని ముఖ్యమైన రికార్డులు, క్రైమ్ రిజిస్టర్లు మరియు పెండింగ్ కేసుల స్థితిగతులను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల భద్రత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ముఖ్యంగా పట్టణంలో జరుగుతున్న దొంగతనాల కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, నిందితులను త్వరితగతిన పట్టుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రానున్న బక్రీద్ పండుగను పురస్కరించుకుని తాండూర్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ గారు సూచించారు. స్థానిక మత పెద్దలు, ప్రముఖులతో తక్షణమే పీస్ కమిటీ సమావేశాలు నిర్వహించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కమ్యూనల్ అంశాలకు సంబంధించి పాత నేరస్తులు, రౌడీ షీటర్లు మరియు అనుమానితులపై నిరంతరం నిఘా ఉంచాలని, అవసరమైతే కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపారు. కేసుల దర్యాప్తులో జాప్యం లేకుండా పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని, రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తిస్తూ వారి సమస్యలను వేగంగా పరిష్కరించడం ద్వారా ప్రజల్లో పోలీస్ వ్యవస్థపై నమ్మకం పెంపొందించ చాలని ఎస్పీ స్నేహ మెహ్రా పేర్కొన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో తాండూర్ ఇన్స్పెక్టర్ పరమేశ్వర్ , స్థానిక పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.





# అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న రౌతు సంకేపల్లి

**సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ -ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు**



**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే12 ( మీడియా టుడే)**

ఆసిఫాబాద్ జిల్లా పరిధిలోని రౌతు సంకేపల్లి గ్రామం గత 8 నెలలుగా రాష్ట్ర గవర్నర్ మార్గదర్శకత్వంలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ –ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు అన్నారు. మంగళవారం ప్రాజెక్టు అధికారి రౌతు సంకేపల్లి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి కట్టుబడి పని చేస్తుందని, ఈ క్రమంలో గ్రామస్తుల వినతి మేరకు రాష్ట్ర గవర్నర్ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలపై మార్గదర్శకం చేశారని తెలిపారు. భూమి, పట్టాలు, త్రాగునీరు, రహదారులు, వ్యవసాయానికి సంబంధించిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంలో గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలోని అటవీ భూములపై హక్కులు కలిగి ఉన్న రైతులు మరణించిన సందర్భాలలో వారి కుటుంబ సభ్యుల పేర్లకు ఆ పట్టాలను మ్యూటేషన్ చేసి వారసత్వ హక్కులు కల్పించాలని, సంవత్సరాలుగా ప్రభుత్వ భూములలో సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న పేద, గిరిజన కుటుంబాలకు నిబంధనల ప్రకారం భూ పట్టాలు మంజూరు చేసి శాశ్వత హక్కులు కల్పించాలని, అటవీ భూములపై పట్టాలు ఉన్నప్పటికీ, అటవీ శాఖ అధికారుల ఆంక్షల వల్ల రైతులు వ్యవసాయ పనులు చేసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతులు తమ భూములలో స్వేచ్ఛగా సాగు చేసుకునేలా సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. గ్రామంలోని మౌలిక సదుపాయాల సమస్యలను అధికారి దృష్టికి తీసుకువస్తూ కొలం గూడ ప్రాంతంలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, పరిష్కరించాలని కోరారు. గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టి రాకపోకలు సులభతరం చేయాలని, వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాలని కోరారు. గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి పూర్తి సహకారం అందిస్తామని గ్రామ పెద్దలు తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలను రాష్ట్ర గవర్నర్ గారు ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకుని తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం రెబ్బెన మండలం గోలేటి గ్రామంలోని కొలం గూడ మల్టీపర్పస్ సెంటర్‌ను సందర్శించి సౌకర్యాలు, నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను స్వయంగా తెలుసుకుని త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యానికి పెద్దపీట

**అన్నారంలో ఉచిత రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ శిబిరం**

**67 మంది మహిళలకు స్క్రీనింగ్ పరీక్షలు - ప్రాథమిక దశలో గుర్తిస్తే ప్రాణాంతక వ్యాధులకు చెక్: చైర్మన్ కుమార్ గౌడ్**

**సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి, మే 12.**

గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం గ్రామంలో మంగళవారం ఉచిత రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ పరీక్షా శిబిరం నిర్వహించారు. ాూ×+ హాస్పిటల్స్ , తెలంగాణ ప్రభుత్వం, గ్రాన్యూల్స్ కంపెనీల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరాన్ని చిన్నపాపని కుమార్ గౌడ్ , మండల వైద్యాధికారి ఐతీ. ా. మీూనస్త్రబసుఖీ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. మహిళలు ఆరోగ్య విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రాణాంతక వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే సంపూర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలకు అత్యాధునిక వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.డాక్టర్ ఎస్. మధుకర్ పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరంలో మొత్తం 67 మంది మహిళలకు పూర్తిస్థాయి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. పరీక్షల నివేదికలను మూడు రోజుల్లో అందజేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సంజీవరెడ్డి, శ్రీనివాసరెడ్డి,




జయశంకర్, మురళి, రమేష్, మహేష్, వెంకట్రామిరెడ్డి, ఆర్ల కిషన్, బీఆర్ఎస్ నాయకులు హుస్సేన్, వైద్య సిబ్బంది సభా ఆఫ్రీన్, వసంత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.తదుపరి ఉచిత వైద్య శిబిరాన్ని మే 15న బొంతపల్లి వార్డు కార్యాలయంలో నిర్వహించనున్నట్లు చైర్మన్ తెలిపారు.

# రామకోటి ఉగాది పురస్కార గ్రహీత గుడ్డోజు లక్ష్మీ ఇకలేరు

**50లక్షల రామ నామాలు లిఖించిన గొప్ప భక్తురాలు**

**శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు నివాళి**



**మీడియా టు డే గజ్వేల్ :మే 12**
రామ నామమే ప్రాణమని గత 20 సంవత్సరాలనుండి 50లక్షల పై చిలుకు రామ నామాలు లిఖించి అందించిన గొప్ప రామ భక్తురాలును కోల్పోవడం చాలా బాధాకరం అని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 50లక్షల రామ నామాలు లిఖించి సందర్భంగా ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి తో రామకోటి ఉగాది పురస్కారం అందుకున్నారన్నారు. అను క్షణం రామ నామాన్ని స్మరించిన భక్తురాలిని కోల్పోవడం రామకోటి సంస్థకు తీరని లోటు అన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ సందర్భంగా రామకోటి సంస్థ ఘన నివాళి అర్పించింది.

# హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులకు మజ్జిగ పంపిణీ చేసిన రాచకొండ శివకుమార్

**- బీరప్పగడ్డలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద సేవా కార్యక్రమం**



**ఉప్పల్, మే 12 (మీడియా టుడే ప్రతినిధి):**
హనుమాన్ జయంతి సందర్భంగా బీరప్పగడ్డ డివిజన్ మండే మార్కెట్ ప్రాంతంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ యువ నాయకుడు, బీరప్పగడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాచకొండ శివకుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులకు మహా ప్రసాదంగా మజ్జిగ అందజేశారు.ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలకు ఉపశమనం కలిగించే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తి, సేవా భావంతో నిర్వహించిన ఈ కార్యక్రమం స్థానికులను ఆకట్టుకుంది.ఈ సందర్భంగా రాచకొండ శివకుమార్ మాట్లాడుతూ ప్రజాసేవే పరమోన్నత ధర్మమనే లక్ష్యంతో ప్రతి పండుగను ప్రజల మధ్య జరుపుకుంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. శ్రీ వీరాంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పిట్ల శ్రీనివాస్, ప్రదీప్, సత్యరాజ్ గౌడ్, బూత్కూరి నవీన్, సాయిబాబా, పవన్, వంశీ, కార్తీక్ రెడ్డి, గుణాకర్, నితీష్ రెడ్డి, ప్రణవ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలుగా చిట్యాల శ్వేత

**హర్షం వ్యక్తం చేసిన మార్క్యూక్ రజక సంఘం**

**మండల నాయకులు పాపోల్ల రాజు**



**గజ్వేల్ మే 12 (మీడియా టుడే)**
వీరనారి చాకలి ఐలమ్మ మనవరాలు చిట్యాల శ్వేత తెలంగాణ రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలుగా ప్రభుత్వం నియమించడం పట్ల మార్కుక్ రజక సంఘం మండల నాయకులు పాపోల్ల రాజు హర్షం వ్యక్తం చేశారు. మార్కుక్ మండల రజక సంఘం నాయకులు పాపోల్ల రాజు మాట్లాడుతూ సామాజిక స్పృహ కలిగిన చిట్యాల శ్వేతకు పదవి దక్కడం రజక సామాజిక వర్గానికి దక్కిన గౌరవంగా భావిస్తున్నామని, మహిళా హక్కుల పరిరక్షణలోనూ వారి సమస్యల పరిష్కారంలోను వారు చురుకైన పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. భూమికోసం భుక్తి కోసం పోరాడిన ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగిస్తూ ఆమె మనమరాలికి ఈ అవకాశం కల్పించడం సంతోషదాయకమని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ రుణాల ధ్రువపత్రాల పరిశీలన

## -చిన్నంబావి మండల ఎంపీఓ రామస్వామి



**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి, మే 12**
చిన్నంబావి మండలంలో ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వం అమలు చేస్తున్న ఎస్సీ కార్యాచరణ ప్రణాళిక 2025-26 సబ్సిడీ రుణాల దరఖాస్తుదారుల ఒరిజినల్ ధ్రువపత్రాల పరిశీలన ఈ నెల 13, తేదీలలో నిర్వహించనున్నట్లు మండల ఎంపివో రామస్వామి తెలిపారు.మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తప్పనిసరిగా తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో మండల ప్రజాపరిషత్ కార్యాలయానికి హాజరు కావాలని సూచించారు. ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ పాస్‌బుక్, రేషన్ కార్డు తదితర పత్రాలను వెంట తీసుకురావాలని పేర్కొన్నారు. ధ్రువపత్రాల పరిశీలన అనంతరం అర్హుల ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు.

# వెల్టూర్ గ్రామంలో జనగణన -2027 కార్యక్రమం ప్రారంభం

**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి మే 12**



చిన్నంబావి మండల పరిధిలో వెల్టూర్ గ్రామంలో జనగణన (జనాభా లెక్కలు)-2027 కార్యక్ర మం సోమవారం ప్రారంభమైంది. తొలి మూడు రోజుల పాటు (మే 11, 12, 13 తేదీలలో) గ్రామంలోని ప్రతి ఇంటికి ప్రత్యేక నంబర్లు కేటాయించే ప్రక్రియ చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం ఇంటి వివరాలు, కుటుంబ సభ్యుల సమాచారం తదితర అంశాలపై సమగ్ర సర్వే నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి సూపర్వైజర్‌గా ప్రదీప్ వ్యవహరిస్తుండగా, ఎన్యూమరేటర్లుగా రాఘవేంద్ర, ఆనంద్, గోపాల్‌లను ప్రభుత్వం నియమించింది. గ్రామ ప్రజలు సహకరించి సరైన వివరాలు అందించాలని అధికారులు కోరారు. జనాభా లెక్కలు-2027 విజయవంతానికి ప్రజల సహకారం అవసరం అని అధికారులు పేర్కొన్నారు.

# మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆత్మీయ సభను విజయవంతం చేయండి

**-జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంత్రి పదవి చేపట్టి 40 ఏళ్ళు పూర్తవుతున్న సందర్భంగా నేడు ది 13-05-2026 న సాయంత్రం 05.00 గంటలకు ఖమ్మం నగరం లోని ఎస్ ఆర్ అండ్ బీ జీ ఎన్ ఆర్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆత్మీయ సభను విజయవంతం చేయాలని జిల్లా శ్రేణులనుకోరారు.అదే విధంగా వారు అభివృద్ధికి మారు పేరు అని కొనియాడారు.అనంతరం నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు రాజకీయ జీవితంలో ప్రజాసేవ,అభివృద్ధి , రైతు సంక్షేమం కోసం కృషి చేశారని వారి ఆత్మీయ సభను విజయవంతం చేయాలని నగర కాంగ్రెస్ శ్రేణులను కోరారు.అనంతరం సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తుమ్మల నాగేశ్వరరావు రాజకీయ దురంధరుడని,40 ఏళ్ళ రాజకీయ ప్రస్థానంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని అభివృద్దే ధ్యేయంగా పనిచేసిన అలుపెరుగని యోధుడని కావున ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.అనంతరం జిల్లా రైతు కన్వీనర్ నల్లమల వేంకటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఖాదర్ బాబా లు మాట్లాడుతూ రేపటి తుమ్మల నాగేశ్వరరావు ఆత్మీయ సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఏ ఐ సి సి సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటా బాబా, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భానోత్ బాలాజీ నాయక్,జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి మూడుముంతల గంగరాజు యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, మాజీ కౌన్సిలర్ నగర కాంగ్రెస్ కమిటి సభ్యులు పాలకుర్తి నాగేశ్వరరావు, నగర ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నగర కాంగ్రెస్ కమిటి సభ్యులు కోసూరి ప్రసాద్,సంపటం నరసింహారావు,నాగటి చంద్రశేఖర్ , కోనేటి నారాయణ, నగర కాంగ్రెస్ నాయకులు ప్రతిభారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# నీట్-2026 పేపర్ లీకేజీపై ఏఐవైఎఫ్ తీవ్ర ఆగ్రహం

**ఎన్టీఏ ప్రక్షాళన చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**ఉప్పల్, మే 12 (మీడియా టుడే ప్రతినిధి):**
నీట్-2026 పరీక్షలో జరిగిన పేపర్ లీకేజీ ఘటనపై అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఘటన విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపేలా ఉందని రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర ఆరోపించారు.రాజస్థాన్‌లోని సికర్ ప్రాంతం నుంచి లీక్ నెట్‌వర్క్ బయటపడినట్లు సమాచారం ఉందని, వాట్సాప్, టెలిగ్రామ్ ద్వారా ప్రశ్నపత్రాలు ప్రచారం అయినట్లు వారు పేర్కొన్నారు. పరీక్ష నిర్వహణలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) విఫలమైందని విమర్శించారు.పరీక్షకు ముందు ప్రశ్నపత్రం బయటకు రావడం, అసలు ప్రశ్నలతో అనేక అంశాలు సరిపోవడం దేశ పరీక్షా వ్యవస్థ వైఫల్యాన్ని స్పష్టం చేస్తోందని వారు అన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులు కష్టపడి చదువుతుండగా, కోచింగ్ మాఫియా, అవినీతి కారణంగా వ్యవస్థ దెబ్బతింటోందని విమర్శించారు.నీట్-2026 పేపర్ లీకేజీపై సుప్రీంకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తి పర్యవేక్షణలో సమగ్ర విచారణ జరపాలని, బాధ్యులపై కఠిన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ డిమాండ్ చేసింది. ఎన్టీఏలో ప్రక్షాళన చేపట్టి పరీక్షా వ్యవస్థను పారదర్శకంగా మార్చాలని, విద్యార్థుల నష్టానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని వారు కోరారు.విద్యను వ్యాపా రంగా మార్చే విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలను మరింత ఉద్ధృతం చేస్తామని ఏఐవైఎఫ్ హెచ్చరించింది.



# ప్రశాంత్ రెడ్డి బూటకపు మాటలొద్దు

**అంటూ మోహన్ రెడ్డి కౌంటర్ - రాజకీయ లబ్ధి కోసమే రోడ్ ఎక్కిన ప్రశాంత్ రెడ్డి**

**బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల మాయమాటల్లో పడదు**

**రేవంత్ రెడ్డి యొక్క లక్ష్యం రైతంగం క్షేమంగా ఉండడం**

**రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి**



**నిజామాబాదు, మే 12 (మీడియా టుడే ప్రతినిధి):**
ప్రశాంత్ రెడ్డి బూటకపు మాటలొద్దు అంటూ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు.ప్రశాంత్ రెడ్డి మాటలను ఆయన తీవ్రంగా ఖండించారు. నిన్న జరిగినటువంటి వేముల ప్రశాంత్ రెడ్డి సారాధ్యంలో మోర్తాడ్ లో జరిగినటువంటి బిఆర్ఎస్ కార్యకర్తల ధర్నాలో ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మిల్లర్ల దోపిడీ పెరిగిందని మాట్లాడుతున్నారు ప్రశాంత్ రెడ్డికి ఈ సందర్భంగా తెలియజేసేది ఏంటంటే ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలి గతంలో పది సంవత్సరాలు మీరు అధికారం అధికారంలో ఉన్నప్పుడు ఈ రెండున్నర సంవత్సర కాలంలో మేము అధికారంలోకి వచ్చిన తర్వాత మిల్లర్ల దోపిడీ ఆ రోజు ఏముందో ఈ రోజేముందో చర్చకు మీరు సిద్ధామా ఇంకోటి ఇక్కడ ఉన్న రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి లాంటివారు కూడా రైతుల పక్షాన మాట్లాడడం లేదు అన్నారు అది మీ పరి పక్వత లేని మాటలు.గత 15 రోజులుగా మా నాయకులు పెద్దలు సుదర్శన్ రెడ్డి , మహేష్ కుమార్ గౌడ్ తో మాట్లాడుతూ ఈ జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తున్నాం ఒక స్థాయిలో రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో వ్యవసాయ శాఖ సెక్రెటరీ తో ఎప్పటికప్పుడు సివిల్ సప్లై వాళ్ళతో సమన్వయపరుస్తూ గత 15 రోజులుగా కేవలం ఈ పాడి ప్రొపోర్మెంట్ పైన ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా రైతన్నకి ఇబ్బంది కడగకుండా మేము చేసిన ప్రయత్నాలు మీకు తెలియకపోవడం మీ దురదృష్టం ఎందుకంటే అదే బాల్కొండ నియోజకవర్గం లోని ఐకెపి సెంటర్ వాళ్ళని అడిగి తెలుసుకో కేవలం రాజకీయ లబ్ధి కోసం రోడ్ ఎక్కడం వల్ల ప్రజలను వచ్చేది ఏమీ లేదు మోహన్ రెడ్డి కావచ్చు సుదర్శన్ రెడ్డి కావచ్చు భూపతి రెడ్డి కి కావచ్చు ఈ జిల్లాకు సంబంధించిన నాయకులు ప్రతిరోజు రైతాంగం పక్షాన రైతుల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలను పాటిస్తూ వందకు వందశాతం రైతుల ప్రయోజనాల కోసం పాటుపడుతున్నటువంటి నాయకులమని మీరు గుర్తుంచుకోవాలి రైస్ మిల్లర్ల దోపిడిని ఎవరి అరికట్టారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైస్ మిల్లర్ దోపిడీని అరికట్టినం కానీ మీరు గతంలో కరోనా టైం లో రైస్ మిల్లర్లను దోచుకున్నటువంటి వ్యక్తులు మీరు మీ పేర్ల కోసం వాళ్ల దగ్గర బియ్యాన్ని తీసుకొని మోసం చేసినటువంటి వ్యక్తులు బి ఆర్ ఎస్ సంబంధించిన నాయకులు అందుకే ఒక విషయం ప్రత్యక్షంగా చెప్తున్న కాంగ్రెస్ పార్టీ రైతు సోదరులారా ఇలాంటి మోసపూరితమైన బిఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు నమ్మకండి చివరి గింజ వరకు కొనడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉంది రాష్ట్ర ముఖ్యమంత్రి ఆ వైపే ప్రయత్నం చేస్తున్నారు పూర్తిగా ధాన్యం కొనుగోలు కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలియజేస్తూ ప్రశాంత్ రెడ్డి లాంటి వాళ్ల మాటలు నమ్మొద్దని రైతు సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నాను.మీ క్షేమమే మా లక్ష్యం రేవంత్ రెడ్డి లక్ష్యం రైతాంగం క్షేమంగా ఉండటం అన్నారు.

# ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్య వారోత్సవాల రెండవ రోజు కార్యక్రమాలు

**పీజీ కోచింగ్, యోగా, డ్రగ్స్ నిరోధక అవగాహనపై విద్యార్థులకు శిక్షణ**




**ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):**
తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్య వారోత్సవాల రెండవ రోజు కార్యక్రమాలు ఉత్సాహభరితంగా నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్ అభివృద్ధి, ఆరోగ్యం, సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించే విధంగా పీజీ కోచింగ్, యోగా మరియు వెల్నెస్, డ్రగ్స్ నిరోధక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు .కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ ఉన్నత విద్యామండలి మరియు సీసీఈ కమిషనర్ దేవసేన ఆధ్వర్యంలో ఐసెట్, పీజీ సెట్ వంటి పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ అందిస్తున్నట్లు తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో నిపుణులైన అధ్యాపకుల ద్వారా శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు.యోగా విభాగాధిపతి డాక్టర్ జి. తిరుపతయ్య యోగా, వెల్నెస్‌పై అవగాహన కల్పిస్తూ యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు. విద్యార్థులకు యోగాసనాలు ప్రదర్శించారు.డ్రగ్స్ నిరోధక కమిటీ కన్వీనర్ డాక్టర్ చంద్రసాగర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు, పొగాకు వంటి అలవాట్లకు యువత దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి యాంటీ డ్రగ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ సి హెచ్ సత్యనారాయణ, డాక్టర్ తిరుపతయ్య, విశ్వనాథ్ కుమార్, గీత, డాక్టర్ యమనారాణి, డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ చంద్రసాగర్, అనూష, సూర్య, అరుణ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గజ్వేల్ లో ఘనంగా D C C అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి బర్త్ డే వేడుకలు

**గజ్వేల్ మే 12 (మీడియా టుడే)**
సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు తూముకుంట ఆంక్ష రెడ్డి జన్మదినం సందర్భంగా 14 వ వార్డు కౌన్సిలర్ గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్ ముదిరాజ్,టిపిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి ,ఫాఎఎ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ,టౌన్ ప్రెసిడెంట్ మొనగారి రాజు ,ప్రదాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ ,7వ వార్డు కౌన్సిలర్ విష్ణు వర్ధన్ రెడ్డి,8 వ వార్డు కౌన్సిలర్ రమేష్ నాయక్ ,9 వ వార్డు కౌన్సిలర్ ఉపెందర్ రెడ్డి , మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు ఆశోక్ రెడ్డి ,బెజగామ సర్పంచ్ నక్కిర్త గోపాల్ ,కోమటిబండ సర్పంచ్ తూమ్ అమరెందర్ ,గజ్వేల్ మండల పార్టీ అధ్యక్షుడు సుఖేందర్ రెడ్డి , లు కలిసి కేక్ కట్ చేయడం జరిగింది ,ఫాఎఎ డైరెక్టర్ కరుణా కర్ రెడ్డి ,కొండపోశమ్మ డైరెక్టర్ గుండు లక్మణ్ ,సీనియర్ నాయకులు వూడెం శ్రీనివాస్ రెడ్డి ,మాజీ కౌన్సిలర్లు సమీర్ ,షరీఫ్ ,జిల్లా యూత్ అధ్యక్షుడు అజర్ ,కొండల్ రెడ్డి ,రాయగిరి సత్తయ్య,జహంగీర్ ,పెర్క నాగరాజు,మాజి కోప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, మాజి వార్డు మెంబర్ రమేష్ గౌడ్,కదుళ్ళ రామరాజు,ఎర్రవల్లి అంజద్ ,సింగీతం ఆశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన చిన్ననాటి స్నేహితులు

**మృత మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు**

**వడ్డేమాన్ నరసింహ కుమారుడి పేరుపై రూ.50 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్**



**మీడియా టుడే న్యూస్ మే 12 చిన్నంబావి**

చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామంలో చిన్ననాటి స్నేహం ఎంత గొప్పదో నిరూపించే హృదయాన్ని హత్తుకునే ఘటన కొప్పునూరు గ్రామంలో చోటుచేసుకుంది. రెండు నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన వడ్డేమాన్ నరసింహ కుటుంబానికి అతని పాఠశాల స్నేహితులు అండగా నిలిచి నిజమైన మానవత్వాన్ని చాటిచెప్పారు. 2005-06 సంవత్సరంలో పదో తరగతి చదివిన మిత్రబృందం తమ సహాధ్యాయి నరసింహ మరణ వార్తను జీర్ణించుకోలేకపోయింది. అతని కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటోందని తెలుసుకున్న వెంటనే అందరూ ఒక్కటై సహాయం చేయాలని నిర్ణయించారు. తమవంతు విరాళాలు సేకరించి మొత్తం రూ.50 వేల రూపాయలను సమీకరించి, ఆ మొత్తాన్ని నరసింహ కుమారుడి పేరుపై ఎస్‌బీఐ బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా జమ చేశారు. అంతేకాకుండా, భవిష్యత్తులో నరసింహ పిల్లలకు ఎలాంటి ఆపద వచ్చినా తాము అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చల్లా మధు, సీకే ప్రవీణ్, హనుమంతు, బీచుపల్లి, ఉదయరాజు, ప్రతాప్‌రెడ్డి, అనూష, సునీత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చల్లా మధు మాట్లాడుతూ... "నరసింహ మా చిన్ననాటి మిత్రుడు. అతనితో గడిపిన జ్ఞాపకాలు మాకు ఎంతో విలువైనవి. అతను ఇప్పుడు మన మధ్య లేకపోవడం బాధాకరం. కానీ అతని కుటుంబం ఒంటరిగా అనిపించకుండా చూడటం మా బాధ్యత" అని భావోద్వేగంగా తెలిపారు. స్థానికులు ఈ మిత్రబృందం చేసిన సహాయాన్ని ప్రశంసిస్తూ, "ఇప్పటి కాలంలో ఇలాంటి స్నేహబంధాలు చాలా అరుదు. ఈ యువకులు చూపించిన మానవత్వం సమాజానికి ఆదర్శం" అని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి పూర్వపు విద్యార్థులు చల్లా మధు. ప్రవీణ్ ,హనుమంతు, బీచుపల్లి, ఉదయరాజు, ప్రతాప్ రెడ్డి, అనూష, సునీత తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

**నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి**

**డ్యూటీలో చనిపోయిన కార్మికులకు 20 లక్షలు చెల్లించాలి - సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి**



**కోదాడ, మే 12 (మీడియా టుడే)-:**

కోదాడ మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులకు పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకట నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు స్థానిక కోదాడ పట్టణంలో మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలు , బట్టల కుట్టు కూలి కొబ్బరినూనె ఇవ్వాలని స్థానిక మున్సిపల్ కమిషనర్ రమాదేవి గారికి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ పట్టణంతోపాటు జిల్లాలో అనేక మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులకు కొన్ని నెలల పాటు పెండింగ్ వేతనాలను విడుదల చేయకుండా ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఇచ్చే తక్కువ వేతనంతో కుటుంబం గడిచే పరిస్థితి లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కాబట్టి క్యాటగిరి వారిగా జీతాలు చెల్లించాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు యునిర్వహిస్తున్నామని వారన్నారు. చనిపోయిన మున్సిపల్ కార్మికులకు 20 లక్షల ఎక్సిలేసియా ఇచ్చి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, వారన్నారు దేశంలో బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ప్రతినెల 5వ తేదీన జీతాలు చెల్లించాలని వారు ఉన్నారు ఈ యొక్క కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు, యూనియన్ అధ్యక్షులు కొమ్ము నాగేశ్వరరావు కుడుముల గోపి ఎం నాగమణి దేవిక, సునీత, శ్రీను, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

# లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ

**శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**




**భూపాలపల్లి /శాయంపేట మీడియా టుడే మే12**

శాయంపేట మండల రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో శాయంపేట మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 38 మంది లబ్ధిదారులకు 11,26,000/- రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఆపద్బాంధవంగా నిలుస్తోందన్నారు. అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచి సహాయం అందించడం జరుగుతోందని తెలిపారు. పార్టీలకతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం జరుగుతుందన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం కేవలం బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలకే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ప్రజల కష్టసుఖాల్లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**మర్కుక్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కనకయ్య గౌడ్**

**మర్కుక్ మే 12 (మీడియా టుడే)**

మార్కుక్ మండలం పాతూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న లికాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిర్మల్ రెడ్డిమాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో 3.వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. గుర్రాల రవి శెట్టి కర్ణాకర్ శెట్టి చంద్రం మనేబోయిన చంద్రయ్య గారి గృహప్రవేశం లో పాల్గొన్న సీనియర్ నాయకులు పాములపర్తి తిర్మల్ రెడ్డి మరియు మాజీ సర్పంచ్ అరుణ నర్సింలు మండల్ అధ్యక్షుడు కనకయ్య గౌడ్ ముఖ్యంగా మహిళా సాధికారత లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించగా మహిళా మహిళల చేతుల్లోనే కుటుంబ ఆర్థిక స్థితిలో బాగుంటాయనే లక్ష్యంతో ప్రభుత్వ పథకాలను మహిళల పేరిటనే కేటాయిస్తున్నట్లు చెప్పారు అలాగే కొత్త రేషన్ కార్డుల మంజూరుతో పాటు పాత కార్డులలో సభ్యులను చేర్చి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. అంతే కాకుండా పంట రుణమాఫీ రైతు భరోసా. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు. 500 కే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు నాయకులు శిథమొల్ల నర్సింలు,గ్రామ అధ్యక్షుడు అధ్యక్షుడు బోయిని నర్సింలు ,మండల మాజీ ఉపాధ్యక్షుడు గుర్రాల నర్సింలు,ేణు,నర్సింలు, బాబు,కృష్ణ,శ్రీను తదితరులు పాల్గొన్నారు



# ఆస్తిడబ్బుకోసంవృద్ధమహిళనుమనవడుఅతని భార్య హత్య.





**భూపాలపల్లి/గణపురం మీడియాటుడే మే12**

జిల్లాలోని గణపురం మండలం గొల్లపల్లి గ్రామంలో జరిగిన హత్య కేసును గణపురం పోలీసులు ఛేదించారు. మే09-2026 న గోల్లుపల్లి గ్రామంలో ఆస్తిడబ్బు వివాదాలకారణంగా పెండ్యాల ఐలమ్మ ( దాదాపు 60 సం) అనే వృద్ధ మహిళను ఆమె మనవడు పెండ్యాల జకిందర్అతని భార్య అనుకృతికలిసిదారుణంగా హత్య చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ మేరకు గణపురం పోలీస్ స్టేషన్‌లో క్రైం నం. 99/2026,సెక్షన్103 తీ/ష3(5) బిఎంఎస్ కింద కేసునమోదు చేశారు. ఫిర్యాదుమేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించి సంఘటనస్థలాన్నిప రిశీలించారు. సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేసి,శవపరీక్ష నిర్వహించారు. దర్యాప్తులోనిందితులు ఆస్తి రూ.40,000/- నగదు విషయంలో వివాదం కారణంగా ముందస్తు ప్రణాళికతో కర్రతో దాడిచేసిహత్య చేసినట్లు తేలింది అని గణపురం ఎస్సై బి అశోక్ విశ్వసనీయ సమాచారంతో పోలీసులు నిందితులను పెండ్యాల జాకేందర్ తండ్రిసంపత్ వయస్సు36సం,కులం ముదిరాజ్ ఓసీసీఆటో డ్రైవర్ పెండ్యాల సైనీ అనుకృతి, భర్త జాకేందర్, వయస్సు 32 సం. కులంవెలమ,వృత్తిగృహిణి, ఇద్దరినీ పోలీసులు అదుపులోకి తీసుకునివిచారించారు. విచారణలోనిందితులునేరాన్ని అంగీకరించారని వారుచూపిన ప్రదేశంనుండి రక్తపుమరకలతో ఉన్నకర్ర(నేరానికి ఉపయోగించిన ఆయుధం)బట్టలను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసి, జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. నిందితులను కోర్టులో హాజరు పరచగా,14రోజుల న్యాయపర మైన రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కేసుమరింత దర్యాప్తు కొనసాగుతుంది అని వివరించారు.

# దాసాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా చీర్యాల మే12**

హనుమాన్ జయంతి పురస్కరించుకొని మంగళ వారం శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయంలో దేవస్థాన ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ప్రాతఃకాల సమయంలో హోమము,అభిషేకం హారతి,భజన కార్యక్రమం నిర్వహించి,భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. సాయత్రం స్వామి వారిని గ్రామంలో ఊరేగింపు కన్నుల పండుగ గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శివలింగాల శ్రీనివాస్ గౌడ్, సెక్రటరీ చిందం శివశంకర్,కమిటీ సభ్యులు శ్రీనివాస్, ధర్మేంద్ర,మల్లారెడ్డి,గౌరీ ప్రసాద్ గౌడ్,సురేందర్ యాదవ్,రాజు ముదిరాజ్,రాము ముదిరాజ్,గ్రామ పెద్దలు, మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ ప్రజలు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన పూర్వ విద్యార్థులు

**నడిగూడెం, మే 12 (మీడియా టుడే):-**



తామంతా కలసి 20 సంవత్సరాల క్రితం మండల కేంద్రంలోని కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు చదువుకున్న స్నేహితులు ఇటీవల అనారోగ్యంతో తోటి మిత్రులు మరణించగా వారి కుటుంబానికి తామంతా ఉన్నామనే భరోసా కల్పించిన 2005 సంవత్సర పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు. మండల పరిధిలోని కాగిత రామచంద్రపురం గ్రామానికి చెందిన నీలకంఠం సతీష్, మాతంగి కనకయ్య ఇటీవల మరణించగా వారి తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని తమ వంతు సహాయంగా ఒక్కొక్క కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు తమకు ఆసరాగా ఉంటా అనుకున్న కొడుకులు తమ కళ్ళముందే మరణించటం, తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతమణి అన్నారు. భవిష్యత్తులో తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

## మతసామరస్యాలకు ప్రతీక ఎర్రవల్లి

**- హనుమాన్ మాల ధారణ స్వాములకు బిక్ష పెట్టిన ముస్లిం యువకుడు**



**మర్కక్ మే 12 (మీడియా టుడే)**

ఎర్రవల్లి గ్రామంలో హనుమాన్ మాల ధారణ స్వాములు నిత్యం మధ్యాహ్నం బిక్ష చేయాల్సి ఉంటుంది. గత వారం రోజులుగా గ్రామంలో స్వాములకు బిక్ష పెడుతున్నారు. విషయం తెలుసుకున్న ముస్లిం యువకుడు అజీజ్ పాషా మాల ధారణ చేసిన స్వాములకు తనవంతుగా బిక్ష పెట్టాలనుకున్నాడు. సోమవారం చివరి రోజు కావడంతో గ్రామంలోని హనుమాన్ దేవాలయం వద్ద స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ముస్లిం యువకుడు ఏర్పాటు చేసిన భిక్షను భుజించారు. అనంతరం ఆ యువకుడు ఇచ్చిన తాంబూలాన్ని స్వీకరించారు. ఎర్రవల్లి గ్రామంలో హిందూ, ముస్లిం, క్రిస్టియన్ అనే తేడా లేకుండా గ్రామం అంతా ఐక్యతగా ఉంటూ ప్రతి పండుగలకు ప్రతి ఒక్కరు కలుస్తున్నారు. అజీజ్ పాషా తన మతాన్ని పక్కన పెట్టి అన్ని మతాలు సమానమే అని స్వాములకు బిక్ష పెట్టడం నిజంగా అభినందనీయమని గ్రామస్తులు కొనియాడారు. గ్రామస్తులంతా ఇదే ఐక్యతతో కుల మతాలకతీతంగా కలిసి పండగలు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా అవసరం ఉందని సర్పంచ్ కవిత రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ చౌరస్తాలో ఎస్ఎఫ్ఐ నిరసన

**కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం**

**- బండి భగీరత్‌పై కేసులో తక్షణ అరెస్ట్ డిమాండ్.. ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు**




**ఉప్పల్, మే 12 (మీడియా టుడే ప్రతినిధి):**

ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉప్పల్ చౌరస్తాలో కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. బండి సంజయ్ కుమారుడు బండి భగీరత్‌పై నమోదైన లైంగిక వేధింపుల కేసులో తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్తిక్ మాట్లాడుతూ, మే 8న 17 ఏళ్ల బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదైనప్పటికీ ఇప్పటివరకు కఠిన చర్యలు తీసుకోకపోవడం తీవ్రంగా ఖండనీయమని అన్నారు. బాధిత బాలికకు న్యాయం చేయడంలో ప్రభుత్వం, పోలీసులు నిర్లక్ష్యం చూపుతున్నారని విమర్శించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన పదవికి రాజీనామా చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ప్రధాన మీడియా ఈ ఘటనను ప్రజల ముందు తేలికగా తీసుకురావడం దురదృష్టకరమని పేర్కొన్నారు. బండి భగీరత్‌ను వెంటనే అరెస్ట్ చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, మహిళల భద్రత విషయంలో ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి వీడాలని ఎస్ఎఫ్ఐ కోరింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్యామ్, జిల్లా కమిటీ సభ్యులు సాయి యశ్వంత్, ఉప్పల్ మండల కమిటీ అధ్యక్షుడు సాయి, కమిటీ సభ్యులు మనీష్, అనిరుధ్, పవన్, అజయ్, అలాగే డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103

# అంతర్జాతీయ నర్స్ డే సందర్భంగా నర్స్‌లకు ఘన సన్మానం



**మణుగూరు,మే 12( మీడియా టుడే):**
ప్రాణాలను కాపాడుతూ సేవాభావంతో సమాజానికి అండగా నిలిచే నర్స్‌ల సేవలు వెలకట్టలేనివని మణుగూరు ఏరియా టిబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు.అంతర్జాతీయ నర్స్ డే సందర్భంగా మణుగూరు సింగరేణి ఆసుపత్రిలో పనిచేస్తున్న సుమారు 20 మంది నర్స్‌లను టిబీజీకేఎస్ నాయకులు శాలువాలతో సత్కరించి, పూల మొక్కలు, మిఠాయిలు అందజేసి వారి సేవలను అభినందించారు.ఈ సందర్భంగా నాగెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఫ్లోరెన్స్ నైటింగేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రపంచవ్యాప్తంగా నర్స్ డే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రోగుల సేవలో అంకితభావంతో పనిచేస్తున్న నర్స్‌లను సన్మానించడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మార్గదర్శకత్వంలో, హాస్పిటల్ డీవైసీఎంఓ జ్యోతిర్మయి పర్యవేక్షణలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. గనుల్లో పనిచేసే కార్మికులు అనారోగ్యానికి గురైనప్పుడు, ప్రమాదాల సమయంలో నర్స్‌లు అందించే సేవలు మరువలేనివని కొనియాడారు.పగలు, రాత్రి తేడా లేకుండా విధులు నిర్వర్తిస్తూ రోగులకు ధైర్యం చెప్పడం, వైద్యులకు సహకరించడం వంటి బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తున్న నర్స్‌ల సేవలు సమాజానికి ఆదర్శమని అభినందించారు.ఈ కార్యక్రమంలో బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వరరావు, సుద్దాల సంపత్ కుమార్, మస్తాన్, ప్రవీణ్ కుమార్, ఇమ్రాన్ ఖాన్, కళ్యాణ్ కుమార్, మొగిలి రాజయ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీ భవనమును ప్రారంభించిన శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



భూపాలపల్లి / రేగొండ మీడియా టుడే మే 12 రేగొండ మండలంలోని పెద్దంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభోత్సవం చేసినారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని అన్నారు. ప్రజలకు అన్ని ప్రభుత్వ సేవలు గ్రామస్థాయిలోనే అందుబాటులో ఉండేలా గ్రామపంచాయతీ కార్యాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.గ్రామ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ఈ నూతన భవనం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వ హయాంలో గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేస్తూ మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని శాసనసభ్యులు తెలిపారు.గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు,అధికారులు,గ్రామ ప్రజలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లాలో నేటి నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు


### 86 కేంద్రాల్లో 47 వేల మందికి పైగా విద్యార్థులు హాజరు

**మీడియా టుడే, ?మేడ్చల్ జిల్లా ప్రతినిధి (మే 12):**



మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నేటి నుంచి 21 వరకు నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఎం. కిషన్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 86 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రథమ సంవత్సరం 35,031 మంది, ద్వితీయ సంవత్సరం 12,229 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానుండగా.. మొత్తం 47,260 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ప్రథమ సంవత్సరం పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు మే 22 నుంచి 25 వరకు మల్కాజిగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పరీక్షల నిర్వహణకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇప్పటికే అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి, కేంద్రాల వారీగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఎం. కిషన్ తెలిపారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**మర్కుక్ మే 12 (మీడియా టుడే)**
మర్కుక్ మండలం వరదరాజపూర్ గ్రామం హనుమాన్ దేవాలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. హనుమాన్ భక్తులు మాల విరమణ చేశారు ఈ కార్యక్రమంలో చాలా మంది భక్తులు పాల్గొన్నారు అదే విధంగా యజ్ఞ యాగాలు నిర్వహించారు అనంతరం స్వామివారికి సింధూరం సమర్పించారు . వచ్చిన భక్తులకు అన్నప్రసాదాలు పెట్టడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాడమైన కిష్టయ్య మరియు అతని ప్రభాకర్ అంతని నర్సింలు అభిలాష గుప్తా గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కార్మికులకు పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

**నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి - డ్యూటీలో చనిపోయిన కార్మికులకు 20 లక్షలు చెల్లించాలి**

**సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి**



**కోదాడ మే 12 (మీడియా టుడే)-:**
కోదాడ మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులకు పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకట నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు స్థానిక కోదాడ పట్టణంలో మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలు , బట్టల కుట్టు కూలి కొబ్బరినూనె ఇవ్వాలని స్థానిక మున్సిపల్ కమిషనర్ రమాదేవి గారికి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ పట్టణంతోపాటు జిల్లాలో అనేక మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులకు కొన్ని నెలల పాటు పెండింగ్ వేతనాలను విడుదల చేయకుండా ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఇచ్చే తక్కువ వేతనంతో కుటుంబం గడిచే పరిస్థితి లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కాబట్టి క్యాటగిరి వారిగా జీతాలు చెల్లించాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు యునిర్వహిస్తున్నామని వారన్నారు. చనిపోయిన మున్సిపల్ కార్మికులకు 20 లక్షల ఎక్సిలేసియా ఇచ్చి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, వారన్నారు దేశంలో బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ప్రతినెల 5వ తేదీన జీతాలు చెల్లించాలని వారు ఉన్నారు ఈ యొక్క కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు, యూనియన్ అధ్యక్షులు కొమ్ము నాగేశ్వరరావు కుడుముల గోపి ఎం నాగమణి దేవిక, సునీత, శ్రీను, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

**భద్రాచలం ,మే 12( మీడియా టుడే):**
భద్రాచలం వెంకటేశ్వర కాలనీలోని శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.హనుమాన్ జయంతిని పురస్కరించుకుని స్వామివారికి విశేష ఆకు పూజ నిర్వహించారు. అనంతరం లోకక్షేమార్థం శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా, కనులపండువగా నిర్వహించారు. కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.కల్యాణం అనంతరం భక్తులకు భారీ స్థాయిలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నప్రసాద వితరణకు బోగాల శ్రీనివాస రెడ్డి దంపతులు దాతలుగా వ్యవహరించారు.ఈ వేడుకల్లో భద్రాచలం పరిసర ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో భోగాల శ్రీనివాస రెడ్డి, విష్ణుమొలకల రామ్ ప్రసాద్, రేపాక రాంబాబు, రేపాక రవికిరణ్, రేపాక సతీష్, పునెం కృష్ణ (సర్పంచ్), వెంకటేశ్వర్లు (తహసీల్దార్), పుల్లయ్య (ఆర్టీవో), తాండ్ర నరసింహారావు, అన్నెం రామిరెడ్డి, రాసమల్ల రాము, పద్మ, వసంతల రాజేశ్వరి, తుమ్మల రాణి తదితరులతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఐటీఐ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**మే 14 నుంచి జూన్ 8 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు**

**ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐలలో ప్రవేశాలకు అవకాశం**



**భద్రాచలం ,మే 12( మీడియా టుడే):**
తెలంగాణ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ మరియు ఉపాధి శాఖ ఆధ్వర్యంలో 2026--27 విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐలు, ఆర్ఐటీఐలు, మైనార్టీ ఐటీఐలు మరియు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ ఐటీఐ మణుగూరు ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్‌సీవీటీ విధానంలో వివిధ ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ ట్రేడ్లలో శిక్షణ పొందేందుకు అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు ఐటీఐ తెలంగాణ అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.మే 14, 2026 నుంచి జూన్ 8, 2026 వరకు దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. మెరిట్ ఆధారంగా సీట్ల కేటాయింపు జరుగుతుందని, ఎంపికైన అభ్యర్థులకు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందజేయబడుతుందని తెలిపారు.అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో సంబంధిత ఐటీఐలో హాజరు కావాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎస్ ఎస్ సి మెమో, ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్లు, కుల ధ్రువీకరణ పత్రాలు, ఇతర అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.ఒక్క అభ్యర్థి ఒక ఆన్‌లైన్ దరఖాస్తు మాత్రమే చేసుకోవాలని, దరఖాస్తులో తప్పులు లేకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

# ఫీజుల దోపిడి పై ప్రభుత్వం స్పందించాలి

**బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్**



**మిర్యాలగూడ : మే 12 మీడియా టుడే,**
తెలంగాణ రాష్ట్రంలో విచ్చలవిడిగా ఏర్పాటు చేసిన ప్రైవేటు పాఠశాలలు మరియు కార్పొరేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూళ్లు చేయడాని నిరసిస్తూ మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం సమావేశం ఏర్పాటు చేసిన బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్య వ్యాపారంగా మారి సామాన్య ప్రజలు చదువుకునే పరిస్థితి లేకుండా పోయింది తెలంగాణలో ఇంత విచ్చలవిడిగా విద్య వ్యాపారం కొనసాగుతున్నప్పటికీ కూడా ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ఆయన హెచ్చరించారు పాఠశాల విద్యకి లక్షల రూపాయలు చెల్లించాలని యాజమాన్యాలు చెప్తా ఉంటే విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళనలకు గురవుతున్నారు పిల్లని చదివించుకోవాలంటే భూమి లేదా బంగారం అమ్ముకున్న కూడా ఫీజులకు సరిపోని పరిస్థితి ఈ తెలంగాణలో ఏర్పడ్డది అని ఆయన అన్నారు ఎంతో మంది పేద విద్యార్థులకు తోడుగా ఉండాల్సినటువంటి ప్రభుత్వం .ప్రైవేటు మరియు కార్పొరేట్ పాఠశాల ఫీజులను దోపిడి అరికట్టడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన అన్నారు పేద విద్యార్థులు చదువుకోవడం ప్రభుత్వానికి ఇష్టం లేద అని ఆయన అన్నారు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అట్టగోలిగా ఫీజు వసూళ్లు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోకపోతే మాత్రం పాఠశాలలపై దాడులు చేస్తామని ఆయన హెచ్చరించారు .. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్క నాగేశ్వరరావు, బీసీ యువజన సంఘం జిల్లా నాయకులు కొత్రపిడత సురేష్, బీసీ విద్యార్థి సంఘం పట్టణ నాయకులు ఉపేందర్, బీసీ యువజన సంఘం నాయకులు రమేష్, బిసి విద్యార్థి సంఘం పట్టణ నాయకులు ఉదయ్, రమేష్, కిరణ్ ,రామ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు

## కళ్యాణలక్ష్మీ షాది ముబారక్ చెక్కుల పంపిణీ



**రాయికల్- మీడియా టుడే- మే 12:**
రాయికల్ పట్టణంలోని గుడేటి రెడ్డి సంఘంలో రాయికల్ పట్టణానికి... మండలానికి చెందిన 40 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 10లక్షల 70వేల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. అనంతరం 98మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ పథకంలో భాగంగా మంజూరైన 98లక్షల 11వేల రూపాయలు విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం సహాయ నిధి పథకం పేదలకు వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, వైస్ చైర్మన్ తురగ సౌజన్య, మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, తహశీల్దార్ నాగార్జున, ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి, ఎంపీఓ సుష్మ, కౌన్సిలర్ ఎలిగేటి లతిక, పల్లికొండ గంగాధర్, పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, ఆర్ఐ పద్మయ్య, మోర హన్మండ్లు, గండ్ర రమాదేవి, కోల శ్రీనివాస్, మచ్చ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నిందుతున్ని వెంటనే అరెస్టు చేయాలి



**రాయికల్-మీడియా టుడే-మే 13:**
ఫోక్సో కేసులో నిందుతున్ని వెంటనే అరెస్టు చేయాలని బిఆర్ఎస్ మండల మహిళ ప్రజాప్రతినిధులు, మహిళ నాయకులు అన్నారు. రాయికల్ పట్టణంలో మంగళవారం మాట్లాడుతూ ఫోక్సో కేసులో నిందుతున్ని 24 గంటల్లోనే అరెస్టు చేయాలి కానీ మూడు రోజులైనా కూడా ఎందుకు అరెస్టు చేయలేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఒకే దేశం, ఒకే ప్రజా, ఒకే చట్టం అనే బిజెపి ప్రభుత్వం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడి విషయంలో వర్తించదా...ఫోక్సో కేసు నమోదైన బండి భగీరత్ ని వెంటనే అరెస్టు చేసి మైనర్ బాలికకు న్యాయం చేయాలని లేకుంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ తురగ సౌజన్య, కౌన్సిలర్ ఎలిగేటి లతిక, మాజీ జడ్పిటిసి గోపి మాధవి, మాజీ ఎఎంసి ఛైర్మన్లు ఎలుగందుల ఉదయశ్రీ, మారంపెల్లి రాణి, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యురాలు ఇంతియాజ్ పర్వీన్, మాజీ కౌన్సిలర్ శ్రీరాముల సువర్ణ, మహిళ నాయకురాలు భూక్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో హౌస్ లిస్టింగ్ పనులను పరిశీలించిన సెన్సస్ జాయింట్ డైరెక్టర్ సుబ్బారాజు



**ములుగు జిల్లా ములుగు మున్సిపాలిటీ మే 12(మీడియా టుడే)**
ములుగు మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న జనగణన హౌస్ లిస్టింగ్ మొదటి విడత పనులను హైదరాబాద్ సెన్సస్ ఆపరేషన్స్ జాయింట్ డైరెక్టర్ సుబ్బారాజు మంగళవారం పరిశీలించారు. మున్సిపాలిటీలోని సూపర్‌వైజర్ సర్కిల్‌లో సర్వే చేస్తున్న ఎన్యూమరేటర్లు ఇంటి నంబర్లను ఎలా కేటాయిస్తున్నారో, పని సక్రమంగా జరుగుతుందో లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రతి ఇంటి నంబర్ ఎదురుగా 'జచీ' అని తప్పనిసరిగా రాయాలని, అపాయింట్మెంట్ ఆర్డర్లు వచ్చాయో లేదో, మ్యాపింగ్ ఎలా చేస్తున్నారో కూడా ఆయన ఆరా తీశారు. పనుల్లో వేగం పెంచాలని, తప్పులు లేకుండా చూడాలని మున్సిపాలిటీ ఛార్జ్ అధికారికి తగిన సూచనలు ఇచ్చారు.ఎన్యూమరేటర్లకు కేటాయించిన హౌస్ లిస్టింగ్ బ్లాక్ నూదీ పరిధిని స్పష్టంగా తెలియజేసేందుకు మున్సిపాలిటీ నుంచి మూడు రోజుల పాటు సిబ్బందిని వారి వెంట పంపించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు 13.05.2026 సాయంత్రం లోపు తమకు కేటాయించిన ప్రతి ఇంటికి ఇంటి నంబర్లు పూర్తి చేయాలని సూచించారు. జూన్ 9 వరకు ఈ పని కొనసాగుతుందని, అందరూ అదే స్ఫూర్తితో పని చేయాలని ఛార్జ్ అధికారులు, అడిషనల్ ఛార్జ్ అధికారులను కోరారు. రోజువారీ పనితీరుపై మానిటరింగ్ చేయాలని కూడా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెన్సస్ ఇంచార్జ్ వినయ్,ములుగు సీపీవో జిల్లా సెన్సస్ అధికారి ఎం. ప్రకాష్,మున్సిపాలిటీ చార్జ్ ఆఫీసర్ కమిషనర్ సంపత్, స్టాటిస్టికల్ ఆఫీసర్ బి.లాల్ నాయక్,ఫీల్డ్ ట్రైనర్లు, సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

# సరస్వతి అంత్య పుష్కరాల విద్యుత్ ఏర్పాట్ల పరిశీలన

## ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి ఐఏఎస్

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి వీడియో టుడే మే12:**
సరస్వతి అంత్య పుష్కరాల విద్యుత్ ఏర్పాట్లను పరిశీలించిన ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, ఐఏఎస్ ఈ నెల 21వ తేదీ నుండి జూన్ 1వ తేదీ వరకు నిర్వహించనున్న సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విద్యుత్ ఏర్పాట్లను ఈ నెల 15 వరకు పూర్తి చేయాలని తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, ఐఏఎస్ అధికారులను ఆదేశించారు.మంగళవారం కాళేశ్వరం వద్ద జరుగుతున్న పుష్కరాల ఏర్పాట్లను సీఎండీ స్వయంగా పరిశీలించారు. ఇందులో భాగంగా పుష్కర ఘాట్, బస్టాండ్ ప్రాంతం, పార్కింగ్ ఏరియా భక్తులు ఎక్కువగా రాకపోకలు సాగించే ప్రాంతాలలో జరుగుతున్న విద్యుత్ పనులను నేరుగా పర్యవేక్షించారు. తాత్కాలిక విద్యుత్ లైన్లు, స్ట్రీట్ లైటింగ్, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ భద్రతా చర్యలు, నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం తీసుకుంటున్న చర్యలపై అధికారులతో మాట్లాడారు ఈ సందర్భంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ, పుష్కరాలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు నిరంతరాయంగా, సురక్షితంగా విద్యుత్ సరఫరా అందించేందుకు ఎన్పీడీసీఎల్ ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని తెలిపారు. విద్యుత్ సంబంధిత పనులలో అధిక భాగం ఇప్పటికే పూర్తయ్యాయని, మిగిలిన పనులన్నింటిని ఈ నెల 15వ తేదీ లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పుష్కరాల సమయంలో ఎటు వంటి విద్యుత్ అంతరా యాలు తలెత్తకుండా అవసరమైన



అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలు సిద్ధంగా ఉండాలని సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా విద్యుత్ భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ ప్రమాదాలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.సీఎండీ వెంట సీఈ రాజు చౌహన్, ఎస్ఈ ములుగు బేతి బిక్షపతి, కాటారం డీఈ ఆపరేషన్ నాగరాజు,డీఈ టెక్నికల్ జగదీశ్, డీఈ (ఎంఆర్టీ ఽ సి) సదానందం తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం మొక్కజొన్న కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తే సస్పెండ్ చేస్తాం

## రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే12:**
ధాన్యం,మొక్కజొన్నకొనుగోళ్లులో నిర్లక్ష్యం వహిస్తే సస్పెన్షన్ చేస్తామని రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను హెచ్చరించారు.మంగళవారం మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్ల పై సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి, దనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శికె.రామకృష్ణారావులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూమొక్కజొన్న, ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న ప్రతి ప్రైవేట్ గోదామును నిల్వ కొరకు ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని అవసరమైన అన్ని చట్టాలను వినియోగించి నిల్వ సదుపాయాలను పెంచాలని సూచించారు. కమ్యూనిటీ హాళ్లు, రైతు బజార్లను తాత్కాలిక నిల్వ కేంద్రాలుగా వినియోగించాలని ఆదేశించారు. ఎస్పీలు, సిపిలు, రవాణా అధికారులు కొనుగోలు ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని, అవసరమైన వాహనాల ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని సూచించారుహమాలీల కొరత రాకుండాజిల్లాలలో స్థానికంగా ఉన్న హమాలీలను వినియోగించుకు నేలాకార్యాచరణరూపొందించాలని, ఎక్కడా హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హమాలీలు అధిక మొత్తంలో డబ్బు డిమాండ్ చేస్తే పోలీసు సహకారం తీసుకోవాలని స్పష్టం చేశారు. కొన్ని చోట్ల ధాన్యం రైస్ మిల్లులకు చేరిన తర్వాత రైతులకు రశీదులు ఇస్తుండటం వల్ల తాలు, తరుగు పేరుతో కోతలు జరుగు తున్నాయని, ఇది ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకూడదని సీఎం స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లోనే నాణ్యత పరిశీలన అనంతరం రైతులకు వెంటనే రశీదులు ఇవ్వాలని, రైస్ మిల్లుల వద్ద ఎలాంటి కోతలు ఉండకూడదని ఆదేశించారు. పంట రవాణా కోసం స్థానికంగా అందుబాటులో ఉన్న వాహనాలు, ట్రాక్టర్లు, డీసీఎంలను వినియోగించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. తడిసిన ధాన్యం కొనుగోళు చేయాలని తెలిపారు.ప్రతి రైస్ మిల్లులో రద్దీ నియంత్రణ, దిగుమతి పర్యవేక్షణ కోసం ప్రత్యేక అధికారులను నియమించాలని, సంబంధిత అధికారులు ప్రతి రోజూ నివేదికలు పంపించాలని ఆదేశించారు. కొనుగోళ్లు వ్యవహారంపై జిల్లా కలెక్టర్లు పూర్తి బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు మిషన్ మోడ్‌లో పని చేయాలని, కలెక్టర్లు, అధికారులు కార్యాలయాలకు పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి కొనుగోళు ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. కొనుగోళ్లలో కొంతమంది అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రతి రోజు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి కొనుగోళ్ల పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. కొనుగోళ్ల అంశాన్ని తేలికగా తీసుకునే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతిరోజూ వివిధ సమస్యలపై రైతులు రోడ్డెక్కుతున్న పరిస్థితి రావద్దని, రవాణా కోసం నిబంధనల ప్రకారం వాహనాలు ఇవ్వని ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీఎం ఆదేశించారు.ఈ యాసంగి సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం రికార్డు స్థాయిలో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని మాత్రమే నిర్దేశించిందన్నారు. ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 25 లక్షల 78 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు.ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద 11 లక్షల 52 వేల టన్నుల ధాన్యం ఉందన్నారు. రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపుల కోసం ఇప్పటివరకు రూ. 3,873 కోట్లను విడుదల చేసినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 18 కోట్ల 68 లక్షల గన్నీ సంచులను అందుబాటులో ఉంచామని, ఎటువంటి కొరత లేదని స్పష్టం చేశారు.అకాలనష్టాన్ని తగ్గించేందుకు ప్రత్యేక వ్యవస్థ సీఎం"అకాల వర్షాలతో రైతులు నష్టపోకుండా ఉండేందుకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. అకాల వర్షాల సమయంలో కల్లాల వద్ద ధాన్యం తడవకుండా ఉండేందుకు అవసరమైన టార్పాలిన్లను రైతులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వాతావరణ శాఖ సూచనల ఆధారంగా ఎప్పటికప్పుడు రైతులను అప్రమత్తం చేసేందుకు మండల స్థాయిలో అధికారిని నియమించాలని, వాతావరణ సూచనలను రైతులకు చేరవేసేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించారు. ప్రతీ ఐకెపి కేంద్రానికి ప్రత్యేక అధికారిని నియమించి కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలు తలెత్తకుండా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కలెక్టర్లు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయని, ఏ సమస్య వచ్చినా కలెక్టర్లు బాధ్యత తీసుకుని పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.లిమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి" మాట్లాడుతూ జిల్లా కలెక్టర్లు హమాలీలు,రవాణా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లు పూర్తి బాధ్యత తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్నీ సంచులు, హమాలీలు, రవాణా వాహనాల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు చెల్లింపులు వేగంగా జరిగేలా ట్యాబ్ ఎంట్రీలు వెంటనే పూర్తి చేయాలని సూచించారు.యాసంగి సీజన్‌లో భారీగా మొక్కజొన్న దిగుబడి వచ్చిందని, రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం, మొక్కజొన్న తెలంగాణలోకి రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. అవసరమైన బందోబస్తు, విజిలెన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాల సూచనలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ కొనుగోళ్ల వేగాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో పెద్ద ఎత్తున మొక్కజొన్న కొనుగోళ్లు జరుగుతున్నాయని తెలిపారు. రాబోయే ఒక నెల అత్యంత కీలకమని, రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. యాసంగి సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరిగి, ఎకరానికి సగటున 25 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందన్నారు. మొక్కజొన్న కొనుగోళ్ల కోసం రాష్ట్ర మంత్రివర్గం రూ. 4,178 కోట్లను ఆమోదించిందని తెలిపారు.ఇప్పటివరకు ప్రభుత్వం ద్వారా 8 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు జరగగా, ప్రభుత్వం కొనుగోళ్లు ప్రారంభించిన తర్వాత ప్రైవేట్ వ్యాపారులు కూడా అధిక ధరలకు మరో 6 లక్షల టన్నులు కొనుగోలు చేసినట్లు తెలిపారు. మొత్తం 14 లక్షల 90 వేల మెట్రిక్ టన్నుల నిల్వ అవసరం ఉండగా ఇప్పటికే 10 లక్షల టన్నుల నిల్వ సామర్థ్యాన్ని సిద్ధం చేసినట్లు చెప్పారు.అవసరమైన గన్నీ సంచులు అందుబాటులో ఉంచామని, అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా సరఫరాలో కొంత అంతరాయం ఉన్నప్పటికీ ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులు స్వయంగా గన్నీ సంచులు తీసుకువస్తే డీబీటీ ద్వారా చెల్లింపులు చేస్తున్నామని పేర్కొన్నారు.హమాలీలు, గన్నీ సంచులు, నిల్వ సామర్థ్యం అంశాలపై జిల్లా కలెక్టర్లతో నిరంతర సమన్వయం కొనసాగుతోందని తెలిపారు. హమాలీ చార్జీలను ఒక్కో సంచికి రూ. 8.50కు పెంచినట్లు చెప్పారు. అవసరమైన రవాణా వాహనాలను కూడా సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.అంతకుముందు వివిధ జిల్లాల్లో మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న ఇబ్బందులు పత్రికల్లో వచ్చిన కథనాలకు, హమాలీల కొరత, ట్రాన్స్ పోర్ట్ వాహనాలకు సంబంధించిన విషయాల గురించి వివిధ జిల్లాల కలెక్టర్లకు మాట్లాడి ఇకముందు తీసుకోవాల్సిన చర్యలపై దిశ నిర్దేశం చేశారు.రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు: మంత్రి తుమ్మల నాగేశ్వర రావుదేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్పష్టం చేశారు. గతంలో ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయిలో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిందన్నారు. సరిహద్దు రాష్ట్రాల రైతులు కొంత మంది ధాన్యాన్ని తెలంగాణలో కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారని, దీంతో కొన్నిచోట్ల సమస్యలు తలెత్తుతున్నాయని పటిష్ట పర్యవేక్షణ చేస్తూ మన రాష్ట్రంలోకి ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం, మక్కలు రాకుండా చేయాలని ఆదేశించారు. సరిహద్దు రాష్ట్రాల రైతులు ధాన్యం తీసుకురాకుండా సంబంధిత జిల్లా కలెక్టర్లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ నెలాఖరులోగా ధాన్యం సేకరణ ప్రక్రియను పూర్తి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ రెవెన్యూ, పౌర సరఫరాలు సంస్థ, సహకార, వ్యవసాయ, ఆర్ ర్డిఓ అధికారులతో మాట్లాడుతూజిల్లాలో ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం, మక్కలు మన జిల్లాకు రాకుండా చెక్ పోస్ట్ వద్ద పర్యవేక్షించాలని అన్నారు. లారీల కొరత ఉన్నచోట ట్రాక్టర్లు వినియోగించుకోవాలని సూచించారు. హమాలిల కొరత ఉంటే స్థానికంగా అందుబాటులో ఉన్న హమాలీలను వినియోగించుకోవాలని సూచించారు. అధికారులందరూ సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ధాన్యం, మక్కలు కొనుగోలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ అధికారి బాబు రావు, పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, డిఆర్డీఓ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్‌తో మహిళా మృతి

**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, మే 12 :**
అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని నరేగూడెం రాజీవ్ స్వగృహ నివాసం వద్ద ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి మహిళ మృతి చెందిన సంఘటన అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఓర్సు ఎల్లమ్మ (55) అనే మహిళా తన భర్త ఓర్సు సమ్మయ్యలు గత 9 సంవత్సరాలుగా అమీనపూర్ రాజీవ్ గృహకల్ప నర్రెగూడెం లో ఉంటున్నారు. అదే కాలానిలో గణేష్ మండపం షెడ్డు నిర్మాణం దగ్గర కూలిపనూలు చేస్తున్నారు. అక్కడ స్థంభం నుండి కరెంటు సప్లయ్ తీసుకొన్నారు. చెట్టుపై నుండి వేసిన కరెంటు తీగ తెగిపోయి కింద పడి ఉండగా, ఎల్లమ్మ నీరు తీసుకునేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు కింద పడిన కరెంటు తీగపై కాలు పెట్టగా కరెంటు షాక్ తగిలి చనిపోయింది. ఆమె భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఇన్స్పెక్టర్ నరేష్ తెలిపారు. వారి స్వస్థలం తిమ్మాపురం, జాఫరఘడ్ మండలం , జనగాం జిల్లా గా చెప్పారు

# మొక్కజొన్న రైతులను రోడ్డున పడేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## పంట పండించిన రైతన్నకు కనీస గౌరవం కూడా లేదా

**జనగామ జిల్లా మీడియా టుడే మే12:**



కొడకండ్ల మండలం ఏడునుతుల గ్రామానికి చెందిన రైతులు తమ మొక్కజొన్న పంటను అమ్ముకునేందుకు జనగాం జిల్లా నెల్లుట్ల గ్రామంలోని జ్యోతి మణికంఠ రైస్ మిల్ వద్దకు బండ్లు తీసుకెళ్లి రెండు రోజులుగా అక్కడే పడిగాపులు కాస్తున్నప్పటికీ ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రైతులు చెన్నబోయిన సారమ్మ, నూకల మల్లయ్యతమ ఆవేదన వ్యక్తం చేస్తూ మాట్లాడుతూ మంగళ వారం రోజు హమాలీలు అసలు రాలేదు రోజుకు 10 బండ్లు కూడా అన్‌లోడింగ్ చేయడం లేదు. ఇలాగే కొనసాగితే రైతులు 10 రోజుల పాటు రోడ్డుపైనే ఉండాల్సిన దుస్థితి ఏర్పడుతుందిఅని ఆవేదన వ్యక్తం చేశారు. పొలంలో పంట పండించడానికి రైతు రక్తం చెమటోడ్చాలి కొనుగోలు కేంద్రానికి తీసుకొస్తే రోడ్డుపై పడేయాలి రాత్రిళ్లు నిద్ర లేకుండా బండ్ల దగ్గరే కాపలా కాయాలి... ఇదేనా కాంగ్రెస్ చెప్పిన రైతు రాజ్యంఅని మండిపడ్డారు. రైతు బతుకు ఈ ప్రభుత్వానికి ఆటవస్తువుగా మారింది..పంట పండిస్తే కొనేవారు లేరు అమ్ముకోవాలంటే అవమానాలు తప్పడం లేదు.. రైతు చస్తే స్పందించని ప్రభుత్వం... ప్రచారాల కోసం మాత్రం కోట్ల ఖర్చు చేస్తోంది.అని ధ్వజమెత్తారు.కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు లేక.హమాలీలు లేక..అన్‌లోడింగ్ జరగక.రైతులు ఎండలో, రాత్రిళ్లు రోడ్డుపైనే బతుకులు వెళ్లదీస్తున్నారని తెలిపారు.ఆ బాధ చెప్పుకుందాం అంటే ఎమ్మెల్యే అందుబాటులో లేరు... నియోజకవర్గ ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఎమ్మెల్యే మాత్రం అమెరికా పర్యటనల్లో బిజీగా ఉన్నారు రైతు కష్టాలు చూసే సమయం లేదు... కానీ విదేశీ టూర్లకు మాత్రం సమయం ఉంది. ప్రజలు రోడ్డుపై పడితే పట్టించుకునే నాయకత్వం లేదు..అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.కేసీఆర్ హయంలో రైతు పంట కొనుగోలు కోసం ప్రభుత్వం గ్రామాలకు వచ్చేది... ఇప్పుడు రైతు పంట అమ్ముకోవడానికి రోజుల తరబడి రోడ్లపై తిరగాల్సిన దుస్థితి వచ్చింది.అని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు.రైతన్న పంట తడిస్తే బాధ్యత ఎవరిది. బండ్ల దగ్గరే రైతు ప్రాణం పోతే బాధ్యత ఎవరిది.. ప్రజల కష్టాలు చూడలేని ప్రభుత్వం అధికారంలో ఉండటానికి అర్హత ఉందా..అని ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రాల్లో హమాలీలను ఏర్పాటు చేయాలి పెండింగ్‌లో ఉన్న అన్ని బండ్లను వెంటనే అన్‌లోడింగ్ చేయాలి రైతులకు భోజనం, తాగునీరు, కనీస సౌకర్యాలు కల్పించాలి లేకపోతే రైతులతో కలిసి భారీ రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డా ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది

**టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**

**కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నూతన కమిటీ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం లో నిర్మల జగ్గారెడ్డి, అబ్జర్వర్ రాజ బద్రయ్య**




**ఉమ్మడి మెదక్ జిల్లా**
**సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి, మే 12.**
కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు తగిన గుర్తింపు వుంటుందని అన్నారు టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి. మంగళవారం సంగారెడ్డి పట్టణం లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నూతన కార్యవర్గ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఎస్సీ సెల్ కమిటీ ఉమ్మడి మెదక్ జిల్లా అబ్జర్వర్ రాజ బద్రయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్ట పడ్డ వారికి గుర్తింపు ఇవ్వడం లో భాగంగానే పార్టీ కమిటీ లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మంత్రి దామోదర రాజనర్సింహ, జగ్గారెడ్డి, సురేష్ షేట్కార్ మరియు జిల్లా కాంగ్రెస్ ముఖ్య నేతల సలాహాలు, సూచనలతో ఎస్సీ సెల్ నూతన కమిటీ ఏర్పాటు ఉంటుందని, అర్హులైన కార్యకర్తలు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈనెల 15 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమం లో టీ పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, జిల్లా నాయకుడు చిద్రుప్ప రఘు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు హనుమంతు యాదగిరి, ఉపాధ్యక్షుడు గంగేరి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.




Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103